UNIVERSAL LIBRARY
OU_204838
UNIVERSAL LIBRARY

# పద్మవ్యూహము

## [అభిమన్యు]

గ్రంథకర్త


చక్రావధానుల మాణిక్యశర్మగారు.



కొండపల్లి వీరవెంకయ్య

బుక్కు-సెల్లర్ అండ్ పబ్లిషర్, రాజమండ్రి.

ఆరవకూర్పు, 2000.

శ్రీ సత్యానంద ప్రెస్ నందు ముద్రింపఁబడినది.

రాజమహేంద్రవరము.

1930



[కాపీరైటు]


[వెల 1—0—

# ఈనాటకమునందున్న పాత్రలు.

---

**పురుషులు.**

1 అభిమన్యుడు
2 దుశ్శాసనుడు
3 భీష్ముడు
4 కర్ణుడు
5 దుర్యోధనుడు
6 శకుని
7 ద్రోణుడు
8 అశ్వత్థామ
9 కృపుడు
10 ధర్మరాజు
11 భీముడు
12 అర్జునుడు
13 ఘటోత్కచుడు
14 కృష్ణుడు
15 సుమిత్రుడు
16 సైంధవుడు
17 యుయుత్సుడు
18 సంజయుడు
19 వైశంపాయనుడు

**స్త్రీలు.**

1 ద్రౌపది
2 సుభద్ర
3 ఉత్తర

ఓం

శ్రీ సామ్రాజ్య భువనేశ్వర్యైనమః

# పద్మవ్యూహ నాటకము

(అభిమన్యు.)

## నాంది

చం. బలిమి నభేద్యమైన గురు ♦ వర్యులు వారణసేయుచున్న బల్
చలమున దేటి పద్మముకు ♦ ళంబును జించి సుధర్మ గలంపగా
వెలసినపూరుషోత్తమ ప ♦ విత్రపదార్చన పుష్పపంక్తికి స
భ్యులకును మాకు శ్రేయముల ♦ బొల్పెసలారగ నిచ్చి ప్రోచుతన్

[నాంద్యమున సూత్రధారుడు పూలను సభమీదఁజల్లి]

సూత్ర—ఓహోహో! నానావర్ణవిభాసమానమై జీవకళచే నొప్పు నేపథ్యములచే, నలంకరింపబడిన, యీరంగస్థల మెంత రమణీయముగనున్నది! ఓహో నేడు సుదినము. సకలవేదవేదాంగశాస్త్రపారీణ బ్రహ్మకులీన మూలంబును బాహువిక్రమ నిరాకృత భార్గవరామ నరనాథకుల శాఖాసహస్ర భూషితంబును, ధిఃకృత కుబేరకిరీటనిచయపల్లవశోభితంబును, విజ్ఞాన హేల సంపాదిత విభూతి శూద్రగణఫల విరాజితంబును నైన యీపరిషత్కల్పమహీరుహంబును సందర్శింప గలిగినది ఓసదస్యులారా! మాకిలవేల్పైన సామ్రాజ్య భువనేశ్వరీ దేవియొక్క కళ్యాణమహోత్సవ దినంబులు సంప్రాప్తిల్లు

టంజేసి యేదేని నాటకప్రదర్శనంబున మిమ్మందఱ నానంద పఱుపదలంచి యాహ్వానము జేసితిమి. కావున మేము ప్రయోగింపదగిన రూపక మెద్దియో యానతీయుడని సభ్యకోటిఁ వేడికొనుచున్నాడను. (ఆలకించి) ఆ! ఏమనుచున్నారు! భారతవీరుల సుప్రసిద్ధచరిత్రము నేదేని యాడుమనియా అనుజ్ఞనిచ్చుచున్నారు? అటులైన సరియే! పారిపార్శ్వకా! ఒకసారిఇటురమ్మా!

పారి—(ప్రవేశించి) బావా! ఇదే వచ్చితి నాజ్ఞనొసంగుము.

సూత్ర—ఓయీ! మనమిప్పుడు భారతవీరుల చరిత్రమును బ్రదర్శింపవలయును. పాత్రవర్గమును సిద్ధపఱచితివా?

పారి—అందరిని సిద్ధపఱచినాను. మనకుశీలవకుమారు డభిమన్యు భూమికను ధరించి రంగస్థలము నధిష్ఠించుటకు సిద్ధముగ నున్నవాడు.

సూత్ర—ఏమీ! ఆలాగునా! అభిమన్యునాటక మాడవలయునని నీకెట్లు తెలిసినది.

పారి—నీవు తొలుత నాందిలో "చేటి పద్మముకుళంబును జించి సుధఁగా గలంపగా" అని చదువలేదా?

సూత్ర—ఔను చదివితిని. కాని మీరు శ్రీయుత కాళ్లకూరి నారాయణరావుగారు రచించిన పద్మవ్యూహమును చదివియున్నారు కాని బ్రహ్మశ్రీ చక్రావధానుల మాణిక్యశర్మ విరచితమైన అభిమన్యునాటకమును చదివియుండలేదే! ఇపుడు దానిని బ్రయోగింప నెట్లు సమర్థులగుదురు?

పారి—మీరు మీజయంతుని వివాహమునకు వెడలినపుడు నాటకము క్రొత్తగ ముద్రితమై వచ్చుటచే దానిని సమగ్రముగ జదివియుంటిమి.

సూత్ర—పద్మవ్యూహముకంటె నిందేమి ప్రాశస్త్యమును గనిపెట్టితి
మని చదివియుంటిరి ?

పారి—ఆవిషయనిర్ణయభారము సభ్యులతలమీద నున్నది. మన
మద్దాని నిర్ణయింపజాలము. అదియుంగాక,

శా. జాతీపుష్పమరందబిందువులనా ♦ స్వాదించుచు న్నిత్యముం
బ్రీతిన్గాంచెడు షట్పదంబు గహానో ♦ ర్వన్ గ్రొత్తగా బద్మమున్
జేతః ప్రీతిగ జూడ దానిమధువు ♦ న్వేగ్రోల గాంక్షింపదే !
ప్రాతల్ రోతలు క్రొత్తరుచ్యమను వా ♦ క్ప్రౌఢిం దిగన్ద్రోతురే.

సూత్ర—ఔను. సత్యమే. అట్లయిన వేవేగ ఋతువర్ణనము సేయుము.

పారి—మంచిది. (ఆకసమువంక జూచి)

మ. బళిరే ! ధారుణి ధర్మవీరుడన సా ♦ భద్రుండె ధర్మేతరా
ధ్వలసత్కౌరవకుంభజ గ్రథిత ప ♦ ద్మవ్యూహమున్ జించియో
ధులదూలించెగదా ! యటంచు మది సం♦తోషించుచు న్నవ్విన
ట్లులదిక్కుల్ తెలుపెక్కె శారదనృపా ♦ టోపంబుచేనియ్యెడన్.

సూత్ర—మఱిదీ ! ఈశరత్కాలము నీచేత జక్కగ వర్ణింపబడినది
కాని,

చ. చిరుతడు క్రొత్తవాడగు కు ♦ శీలవపుత్రకు డాజిలోన నే
మకర ప్రతాపవీరు నభి ♦ మన్యునివేషమువేసి రౌద్రవి
స్ఫురణముమీఱ నాట్యకళ ♦ శోభిలజేయగ జాలునొక్కొ ! యా
భరతమునీంద్రుశాస్త్రముల ♦ బాడొనరించునొయంచుజంకెదన్.

(తెరలో) ఓరోరి ! అవినయశాలి ! ఏమిరా ప్రేలెదవు.

చ. చిరుతనొ క్రొత్తవాడనొ ! వి ♦ శేషమహారథికార్ణవంపు మం
దరగిరినై చెలంగుదునొ ! ♦ తద్దయు జూడగవచ్చు నాజిలో

బఱుగిడఁబోకనిల్వుము ది ♦ వస్పతి నామనుమండఁ వీరుఁడీ
భరతకులంబునందున శ ♦ బాసనిమెచ్చఁగ సేతునిర్యోర్దఁ.

పారి—అదిగో! దుశ్శాసను పలుకుల కలిగి అభిమన్యుం డప్పుడే ప్రత్యుత్తరమిచ్చుచు దనకీర్తిముక్తామణుల దిశాముఖమునకు దోరణములు గట్టుచున్నాఁడు. రమ్ము. పోవుదము.

సూత్ర—ఇక్కడికి నాసందేహాము తీఱినది. నడువుము.

(ఇద్దరు నిష్క్రమించెదరు.)

ఇది ప్రస్తావన.

ఓం

# పద్మవ్యూహనాటకము

## (అభిమన్యు.)

---

## ప్రథమాంకము.

---

[దుశ్శాసనాభిమన్యులు ప్రవేశించెదరు.]

అభి___ఓరోరి ! అవినయశాలీ ! ఏమిరా ప్రేలెదవు ?

చ. చిఱుతనొ క్రొత్తవాడనొ వి ♦ శేషమహారథికార్ణవంపు మం
దరగిరినై చెలంగుమనొ ♦ తద్దయు జూడగవచ్చు నాజిలో
బరుగిడబోకనిల్వుము ది ♦ వస్పతి నామనుమండె వీరు డీ
భరతకులంబునందున శ ♦ బాసని మెచ్చగనేతు నియ్యెడన్.

దుశ్శా___అభిమన్య ! నేను నిజము జెప్పితిని. యెందుల కీరంతులు ?

మ. పరిగా చాపము నెత్తజాలవు మహా ♦ శౌర్యాబ్ధియా భీష్మభీ
కరసింహం డధినేత సేనలకు దో ♦ ర్గర్వప్రతాపాఢ్యులౌ
గురు శారద్వత కర్ణ మద్ర నృపము ♦ ఖ్యుల్ యోధులైయొప్పగా
గురురాట్పుత్రశతంబు పెల్లడర నీ ♦ కున్జేరగా శక్యమే ?

కావున నీతోడిబాలురతో నాడుకొనబొమ్ము. నీయందు గనికరముం
చి నీభార్యయైన యుత్తరమీది వాత్సల్యమునంజేసి నీకింత
వఱకు జెప్పచుంటిని. నామాట విని సమరముపొంతకు రాక
యాటలతో గాలము గడుపుము.

అభి—ఓరోరి నరపశువా! నీవాక్యములజూడ నీవుజన్మించిన కుల మేదోయని నాకు సందేహము తోచుచున్నది. నీవు నిజము జెప్పితినంటివి కాని సత్యమునకును నీకును మిగుల దూరము. మఱియు సుక్షత్రియుల నోటనుండి రావలసిన వాక్యములు నీ నోటనుండి వెడలలేదు. మఱియు,

ఉ. కౌరవ తూలరాశి ద్రుటి ♦ కాలములో దహియింప నగ్నిభ
ట్టారకు డీకిరీటి సుతు ♦ డంచు మదిన్ దలపోయుమోరి దు
ష్టా! రణమన్న జంకుదునె? ♦ శాంతనవాదులు నాకులెక్కయే?
భూరిసుకీర్తి నీభరత ♦ భూమిని నిల్పుదు జూడు మిత్తఱిన్.

కావున సత్కులధర్మబాహ్యమైన వాగ్వినియోగమును సేయక నిలిచి పోరుము. అభిమన్యుని బాణములయం దెంతచుఱుకుదనము న్నదో తెలిసికొందువు.

1. అనుబంధము.

దుశ్శా—(తనలో) మాటలచేత వీనిముఖమునుండి యవలబడదలంచితిని కాని పోటుల దినక తప్పనట్లు తోచుచున్నది. జిష్ణుని కోలలకైన గొంత ప్రశాంతస్వభావము కలదుగాని వీనియంబకములకు శాంతియనునది లేశమైనను లేదు. అయినను ప్రయత్నించెదను. (ప్రకాశముగ) వత్సా! సుభద్రాకుమారా! నాదొక్కమాట వినుము.

శా. దాయాదిత్వమె మీకు మాకును రణో ♦ త్సాహంబు గల్గించె నీ
వా! యప్రాజ్ఞుడ వెందురాదగవు నీ ♦ పై బాణము ల్వేయగా
జేయెట్లాడును మేము మేమును మృతిన్ ♦ జెందంగ మీవాండ్లు కా
దే! యీరాజ్యము నేలగావలయు బో ♦ మిమ్మ! చావ నీకేటికిన్.

## 2. అనుబంధము.

అభి—(తనలో) ఈవాత్సల్యమంతయు నాతో బోరలేక నన్ను దప్పించుకొని పాఱిపోవుటకై యిట్లు మిథ్యాప్రేమను జూపుచు దెచ్చిపెట్టుకొన్నదని తలంచెదను. సందియములేదు. (ప్రకాశముగ) ఓహో! వైరిపుత్రుపై నీకెంత ప్రేమయున్నదోయి!

గీ. కాలకూటమునను సుధ ♦ గల్గినట్లు
వేము నల్లెల బూచిన ♦ విధముగాను
క్రూరహృదయుడ! నీకు ద ♦ యారసంబు
కలిగెనన వింతయయ్యె ని ♦ క్కముగ నాకు.

దుశ్శా—పోనిమ్మెట్లనుకొనినను సరియే. నీవుమాత్రము సమరమును మాని శిబిరమునకు బొమ్ము.

అభి—నేనట్లు పోవువాడను కాను.

ఉ. అంటగరానిసాధ్విని మ ♦ హాత్ములు కల్గిన కొల్వులోపలన్
దుంటరివై పటంబులను ♦ దూలగజేసిన నీయఘంబు నా
వింట ఫలింపజేయుకెటు ♦ వీడుదు నీరణభూమి ధాత్రిని
ష్కంటకమానటుల్ రణము ♦ ఖంబున భీముడె నిన్నుజీల్చురా.

నీవృథాప్రస్తావనతో బనిలేదు, రా రమ్మిదే శరమును సంధించుచున్నాను.

దుశ్శా—అభిమన్యూ! ఎన్నిసారులు బోధించినను నీవు వినకున్న నేనేమిసేయుదును. నీవంటిచిఱుతవానితో నావంటివాడు సమరమునకు డీకొనెనన చూచినవారలు నవ్వుదురని సందేహించుచున్నాను గాని, నీతో బోరలేక కాదు.

అభి—ఏమీ! నీవంటి దురాత్మునకు సందేహముకూడ గలదా అయినను నిన్ను నేను విడువదలచినను నాబాణాగ్ని మాత్రము నీశరీరమందలి శోణితమును గ్రాచకమానదు. ఏమందువా?

చ. గొనకొని నాశరాలనము ♦ కొంచెము వెచ్చగ గ్రాచకున్న నా
చినపెదతండ్రి నీయురము ♦ జీలిచి రక్తము ద్రావనొల్లడో
చెనటి! మిథప్రియోక్తుల వ ♦ చింపక నిల్వుము పోరిలోన వ
త్సననుచు సాకువెట్టి పెడ ♦ దారిని బట్టిన బోవఁత్తునే.

దుశ్శా—(తనలో) ఈతడు నాకుయుక్తుల లోబడువాడుకాడు. నే నీ యకాలమృత్యువువాతనుండి వెడలు నుపాయము కానరాదు. పోనీ తెగించి పోరుదునన్న నింతకుమున్న శకునిపై బ్రయోగించిన బాణములలో నొక్కటి చెదిరి వచ్చి వృషకేతునితో బోరుచున్న నాప్రక్కలో గ్రుచ్చికొని నాప్రాణముల దీయు నంతటి బాధను బెట్టినది. నలుగురు నవ్వినను సరియే యేవో నాల్గు మంచిమాటల జెప్పి చల్లగ వెనుకకు జాఱెదను. (ప్రకాశముగ) అభిమన్యూ! శూరమ్మన్యా!

మ. ఘను డస్మజ్జనకుండు క్రీడియని నీ ♦ కన్నీవునుంగూడ యో
ధుని రీతిఁ సమరంబుసేతువని యెం ♦ తో పొంగుచున్నావు మే
నున వాతల్ గొనినంత నక్కపులియౌనో! యేల నీ కిట్టి మం
తనముల్ పండితపుత్రుడంచనిన ద ♦ త్సార్థక్యము న్గాంతువే.

అభి—ఛీ! ఛీ! ఓకౌరవపశువా! క్షత్రియకుల సంజాతుండవయ్యును నాతో బోరలేక నీభీరుత్వము నాయెడగూడ నాపాదించుచుంటివిగా! నేనిక నిన్ను సహించువాడనుగాను. నేనిదే బాణము నెక్కుపెట్టుచున్నాను. పోరగల్గినచో బోరుము. లేకున్న ధనుర్బాణంబుల బాఱవైచి యుధిష్ఠిరమహారాజు నుద్దేశించి నమస్కరించి యవలకు బొమ్ము. (బాణము నెక్కువెట్టును.)

దుశ్శా—(తనలో) అట్టుసేయుట కష్టము. వీని నెదుర్కొనిన బ్రాణావశిష్టుని జేయును. (ప్రకాశముగ) సౌభద్ర! పసివాడవని నీతో నింతవఱకు బ్రస్తావించితిని. కాని కసుగాయవు నిన్ను బొలియింప

లేననుకొంటివా! ఇదే కాచికొనుము. (చాపమునకు వారిని గూర్చి క్రేవకు నత్తిచూచి) ఆ! ఏమనుచున్నారు? అయ కృతాస్త్రునితో నీకేల. యీనకులునితో బోరుమనియా చెప్పుచున్నారు! అట్లైన సరియే, యిదిగో వచ్చుచున్నవాడను. (అని వెడలుచుండును.)

అభి—(అడ్డువచ్చి) ఆ, ఆ, తాళుము, తాళుము. నిన్నెవడో అజ్ఞాపించినట్లు నటించి పోవజూచిన నేను పోనిచ్చెద ననుకొంటివా? నేను నిన్నుమాత్రము విడుచువాడను కాను. నిలువుము.

దుశ్శా—ఏమీ! మూర్ఖుడా! ప్రాణములను మాత్రము విడచెదవు కాని నీవు నన్నుమాత్రము విడువవు. అట్లైన వెనుకకుబోయి నీచెంతనున్న దివ్యాస్త్రములలో నమోఘమైనదానిని విడువుము. ఆ యస్త్రముయొక్క పాటును నీపాటునుగూడ నిప్పుడే తెల్లంబగును. నే నిదే శరమును సంధించుచున్నాను.

అభి—మగతన మన నదియె. అట్లే చేయుము. (వెనుకకుతగ్గును)

దుశ్శా—(ఇదే సమయమని వెనుకకు బాఱిపోవును.)

అభి—(చూచి) ఛీ! ఛీ! భరతకుల కళంక! దుశ్శాసన! ఎంతపని చేసితివిరా!

3. అనుబంధము.

చ. నిజముగ రాకొలంబున జ ♦ నించిన వాడవయేని శత్రుభూ
భుజునకు వెన్నొసంగి రణ ♦ భూమిని నిల్వక పాఱిపోదువే!
కుజనుడ! నీకతంబునను ♦ గోత్రపవిత్రముమాసిపోయె నే
యఁ జనదు నిన్ను భీముడు ర ♦ ణావని జీల్చెడుదాక నిల్వుమా.

(తెరలో) ఫల్గునా! ఫల్గునా! విజయసింహము భీష్మశరభదృష్టిపథంబునం బడినది. ఎక్కడికి బోవగలదు. నిలువుము.

అభి—(ఆలకించి) అదిగో మాతాత భీష్ముండు నాతండ్రిని సంబోధించి యేవో వీరాలాపముల బలుకుచున్నాడు. ఈపారుబోతు దుస్ససేనుతో నాకు బనియేల? నే నచ్చటికిబోయి నాతండ్రి ప్రతాపమును గండ్లార గాంచి యవశిష్టధర్మముల నేర్చికొందునుగాక. (అని నిష్క్రమించును.)

---

రంగము—రణభూమి.

---

[భీష్మార్జునులు ప్రవేశించెదరు.]

భీష్మ—ఫల్గున! ఫల్గున! విజయసింహము భీష్మ శరభదృష్టిపథంబునం బడినది. ఎక్కడికిబోవగలదు. నిలువుము.

అర్జు—పితామహా! దృష్టి పౌత్రులయెడ బ్రసరించినపుడు వత్సలు తొలగిపోవుదురా! ఇదే వచ్చితి నాజ్ఞ యొసగుడు.

భీష్మ—

శా. ఓయీ! యర్జున దివ్యబాణముల నెం ♦ నో కాంచినావంచు నే
నాయాపీరులు సెప్ప విన్న మొదల ♦ త్యావేశతోనుంటి నం
దేయొక్కింతయొ గోధనాపహృతికై ♦ యేతెంచి కన్నాడ నీ
వాయస్త్రంబుల పెంపు జూపుమిటభీ ♦ ష్మాస్త్రాగ్నిచే గాల్చెదన్.

అర్జు—ఔనౌను. నాయస్త్రముల కలిమిలో నే లేశమైనను చూచిన నీవే చూడవలయును గాని అన్యులు చూచుటకైన సమర్థులు కారు. మఱియు నీవిట్లు కోరుట నాపుణ్యమని తలంచుచున్నాను. ఇందువలన నాకు రెండు ఫలంబులు చేకూరగలవు. ఏమందువా?

ఉ. మామక దివ్యదత్తశర ♦ మండలి వేడిమి యెంతయున్నదో
ప్రేమమెలర్ప దాతకు ని ♦ వేదనము నొ్బసరించుటొండెను

ద్ద్రామకుతారధారనృప ♦ దాహకుడౌ భృగురాము నోర్చి యీ
భూమి సుకీర్తిగాన్న వర ♦ పూరుషు నీశరశక్తి జూచుటల్.

భీష్మ—మంచిది. నీవించుక గర్వించుచున్నావు.

శా. ఆనాడుత్తర గోధనాపహరణ ♦ వ్యాపారమం దెల్లరన్
భూనాధావళి మూర్ఛముంచితిని వ్యా ♦ మోహాస్త్రము న్వైచియెం
తో నైపుణ్యము గాగనంచు మది సం ♦ తోషంబునుఁ గర్వమున్
బూనంగా దగ దర్జునా! రణముఖం ♦ బుఁ గాంచె భీష్ముండిటన్.

4. అనుబంధము.

అర్జు—తాతా! పరశురాముని గెలిచినానని నీవే గర్వపడుచున్నావు.

5. అనుబంధము.

కాని నేను దివ్యదత్త మహాస్త్రంబుల గాంచినా నని సుంతయు
గర్వపడుటలేదు. కాని గర్వము మాత్రము కలిగియున్నాను.

భీష్మ—ఏమీ! కిరీటీ! మహాస్త్రగర్వము గాక నీకు మఱేగర్వము
కలదో చెప్పుమా!

అర్జు—ఏమందువా! ఇదే చెప్పెద వినుము. ధర్మగర్వము.

భీష్మ—ఏమీ ధర్మగర్వమా?

అర్జు—అగును.

భీష్మ—అది కలిగియున్నంత మాత్రమున నేమి ప్రయోజనము?

అరు—అదియే ప్రయోజనకారి. ఏమందువా?

సీ. వారాశిమేఖలా ♦ వలయిత ధారుణీ
చక్రమేలెడు రాజ ♦ చంద్రుడైన
భృకుటీ కుటీ విభ్ర ♦ మ కళాపహృతశత్రు
విభవ విక్రముడౌచు ♦ వెలయుగాక
బ్రహ్మాండభాండముల్ ♦ బట్టి బంతులరీతి
నాడు భూరిభుజుండె ♦ యగునుగాక

అల త్రిమూర్తుల గొల్చి ♦ యఖిలవరంబుల
నలరు శౌపాయుధుం ♦ డగునుగాక

గీ. ధర్మగుణ శూన్యుడైన యా ♦ తని ప్రభుత్వ
విక్రమములును భుజశక్తి ♦ విభవమెల్ల
క్షణములో నాశనం బగు ♦ గాదె తలప
నందుచే ధర్మగర్వంబు ♦ నందుచుంటి.

భీష్మ—(తనలో) ఈకిరీటి నేనధర్మపక్షమునుండి యుద్ధముసేయ వచ్చితి నని కాబోలును తాను ధర్మసాధన విశిష్టుడనని చెప్పకొనుచున్నాఁడు. (ప్రకాశముగ) అర్జునా! దయా ధర్మ సత్య శౌచము లనునవి మోక్షఫలదాయకములు గాని సంగ్రామ విజయమార్గంబులు కావు. నీధర్మమిందుబనికిరాదు. నీధర్మము,

సీ. అఖిల దిక్కులమంట ♦ లావరింపగజేయు
నాగ్నేయబాణంబు ♦ నార్పగలదె
భీకరంబుగ మృత్యు ♦ వే యనునట్టుల
వచ్చుశక్తిని జంపి ♦ వైవగలదె
అశీవిషంబుల ♦ నడగించు ఘోర నా
గాస్త్రంబు హతము సే ♦ యంగ గలదె
కొండలనైనను ♦ బిండిజేసెడు వజ్ర
శరసారమును మాన్ప ♦ జాలగలదె

గీ. ధర్మమెందులకయ్యె యు ♦ ద్ధంబులోన
బాణమో కుంతమో డాలొ ♦ భల్లముగునో
ప్రాణముల గాచునో క్షుత్తు ♦ బాపగలదొ
ధర్మమే కాదె మీ కిట్టి ♦ కర్మదెచ్చె.

కావున నీ ధర్మమార్గ మిందు బనికిరాదు. ఆపంధ విడిచి రణమార్గమున నడుగుపెట్టుము.

అర్జు—పితామహా! నీవంటివిజ్ఞాని అనవద్యము, అభేద్యము, అపవర్గ ప్రదంబు, ఐశ్వర్యదాయకంబు, అఖిలసౌఖ్యప్రదంబు నైన ధర్మమార్గమును గర్హింపరాదని మనవిచేయుటకు సిగ్గుపడు చున్నాను. నేను సత్యమును జెప్పుచున్నాను; కాని నిన్ను నిందించితినని తలంపకుము. నీ విట్లు పలుకవలసినదే! ఏమం దువా.

సీ. ఖలు లౌచు మా సంప ♦ దల గొన్నవారల
కొంపలో దలదాచి ♦ కొంటి వీవు
మాసాధ్వి ద్రౌపది ♦ మానభంగము జేసి
నట్టి వారల చెట్ట ♦ బట్టినావు
మము ఘోరకాంతార ♦ మహికిదోలిన కురు
కులపాంసనుల యింట ♦ గుడిచినావు
పలుకష్టములను మా ♦ ప్రాణము ల్దీయ యో
జించువాక్యము లాల ♦ కించినావు

గీ. అట్టిధర్మేతరుల దురు ♦ ద్యమము మాన్ప
లేక పై పెచ్చు వారితో ♦ నేకమగుచు
బవరమున మమ్ము నిర్జింప ♦ వచ్చినావు
ధర్మము నిరర్థకంబని ♦ తలప వొక్కొ?

భీష్మ—(తనలో) ఈ పార్థుని వాక్యములు నాహృదయమున కాళీ విషపూరితములైన భల్లములవలె నాటి మండబెట్టుచున్నవి. పాండవధార్తరాష్ట్రులకు బితామహుడనై పితరుని యభీష్ట మునుదీర్ప సర్వరాజ్యత్యాగమును జేసి బ్రహ్మర్షులు మెచ్చు నట్లు బ్రహ్మచర్యవ్రతమును నడిపి యిరువదియొక్కమారులు ధరిత్రిగలరాజుల నిర్మూలముగ జేసిన భార్గవరాము నంతవాని జయించిన బాహువిక్రమము గల్గియు నామనుమలలో గొంద

అధర్మమార్గమున సంచరింప వారింపలేని నా బ్రదు కేందుల
కు ? కాల్పనా ! హా విధాతా ! నీ నిర్ణయము దాట నలంఘ్య
ముకదా ! ఓపరమేష్ఠీ !

సీ. బ్రహ్మకునైన ధ ♦ ర్మంబుల జెప్పగా
జాలినయట్టి వి ♦ జ్ఞాని నన్ను
పలువురచే ధర్మ ♦ వర్తను డితడని
ఘనకీర్తి లక్ష్మిని ♦ గన్న నన్ను
దేవవ్రతుండను సు ♦ ధీనిధి భారత
కులపుణ్యు డనుచును ♦ గొరలునన్ను
బాహువిక్రమజిత ♦ భార్గవుండును వీర
సింహంబటంచును ♦ చెలగు నన్ను

గీ. ధర్మశూన్యుల పక్షమై ♦ ధర్మపరుల
బాండవులను ద్రుంపుటకును సిద్ధ ♦ పఱచినావు
కటకటా ! నా పురాకృత ♦ కర్మఫలమ
కాక నీ వక్రబుద్ధియా ! ♦ కమలభవుడ !

6. అనుబంధము.

(ప్రకాశముగా) అర్జునా ! నా కర్మసూత్రమును నా మెడ కుఱిబోసి బ్రహ్మ యిట్లు నన్నీడ్చుకొని వచ్చినాడు. ఏమిసేయుదును ?

అర్జు—పితామహా ! అది నిక్కువమే. ఇక వేదాంతమునకు దిగక యింకనఱకును మా వృకోదరాదులమీద గురిపించిన శతవర్ష మును నామీాద గురిపింపుము.

భీష్మ—కవ్వడీ ! కౌరవవాయుప్రేరితంబైన యాభీష్మాగ్నిని ధర్మనీ రంబులు జల్లి చల్లార్చినావుకదా ! నీ వాప్రశంసను దలపెట్టుట చే నాహృదయము కొందలపడుచున్నది. ప్రథమవిజృంభణ మ డగిపోయినది. చాపమునెత్తుట కిచ్ఛలేదు. సరియేకదా ! నీకు

దగిన ప్రత్యుత్తర మిచ్చుటకుగూడ నశక్తుడనైతిని. నీవిప్పుడు నన్ను సులభముగ జయింపగలవని తోచెడిని.

అర్జు—పితామహా! ధర్మమూర్తివైన నీపౌత్రుడను కానా! నేనంత యధర్మమునకు సిద్ధపడుదునా? అదియుంగాక కౌరవులకు బ్రాపై సర్వసేనలకు నధినాథుండవై ధార్తరాష్ట్రులకు జయమును సంఘటింపవచ్చి నీ విట్లు పలుకుట నామనంబు దెలియంగోరి యిట్లుపలికినావు. కాని నిజంబుగ నీశౌర్యాగ్ని యేల చల్లారును? పూజ్యుడవైన, నిన్ను ముందుగ బాణంబులచే నొప్పించుటకు నాకు జేయాడకున్నది. కావున నీవే ముందుగ నాపైని బాణంబుల బరగించుము.

భీష్మ—వత్సా! అర్జున! నీగుణంబునకు మెచ్చితిని కాని, నీవన్నట్లు నేను నీహృదయంబును దెలిసికొన నట్లుపలుకలేదు. మంచిది. నేనే ముందుగ శరమును బ్రయోగించెద. రథము నెక్కుము.

ఉ. నీ ధనురాగమంబున మ ♦ నీషను నీ పృథుశక్తి మెచ్చి గం
గాధరముఖ్యులౌ సురని ♦ కాయ మొసంగినయట్టి దివ్యపుం
సాధనసంతతిన్ సమర ♦ చాతురిమీఱగ జూపుమయ్య దు
ర్యోధను డాత్మమెచ్చునటు ♦ త్రుంచెద నీశరపంక్తి వ్రేల్మిడిన్.

అర్జు—తాతా! అగును. దుర్యోధనుడు మెచ్చుకొనుటకేకదా! సర్వ సేనాసామ్రాజ్యమునకు బట్టభద్రుడ వైతివి. మఱియు గంగా పుత్రుడనుకదా! గంగాధరముఖ్యు లొసంగిన దివ్యసాధనము ద్రుంపలేనా యని గర్వపడకుము. ఆ మహేశ్వరు డొసంగిన మహాపాశుపతాస్త్రము మ్రోల దివ్యులే నంత నిలువగలరు కాని నీవంటి భీష్ములు శతకోటియైన నిలువజాలరు. నిన్ను దూల్చుట కా యస్త్రమే యక్కఱలేదు.

చ. ఇదె గనుధర్మమే ధను వ ♦ హీనశరంబులుగాఁగ దూణమై
పొదలఁగ ఛత్రమై వఱల ♦ బొల్పగు మై కవచంబుగాఁగ స
మ్మదము నొసంగు సారథిగ ♦ భూరిరథంబుగ దాల్చి వచ్చితిఁ
గదనము సేయుమా వచన ♦ గర్వము నీకది యేల పూజ్యుఁడా?

భీష్మ—(తనలో) మంచియో చెడ్డయో ధర్మమో అధర్మమో కౌరవ గృహంబున జీవించుచుంటచే నే నిక్కార్యమును బూనుకొని యిప్పుడు సేనాధిపతినై సమరమునకు సిద్ధపడి వెనుదీయుట క్షత్రియకుల సంజాతుఁడనగు నా కనుచితము. నే నెట్లుతలంచి యేమిచేసినను విజయలక్ష్మి తనదృష్టి యేవైపునకు బ్రసరింపజేసినదో అచ్చట జయము కలుగకమానదు. కావున నేనీవిషయమున దాక్షిణ్యమును వదలుకొనెదను. (ప్రకాశముగ) ఫల్గునా! నీయావిధమైన ప్రశంసచేత నేనుబెదరెదననుకొంటివా? రమ్ము. శతాంగముల నధిష్ఠించి పోరుదము. (ఇద్దఱు నిష్క్రమించెదరు)

---

రంగము:—యుద్ధభూమి.

---

[భీష్ముఁడు ప్రవేశించును.]

భీష్మ—(సూచీహస్తమును సాచి తెరలోనికి దృష్టి నిగుడించుచు)

ఉ. అల్లదె! మామకాస్త్రరుచి ♦ యాగ్నికి నోరువలేక మూర్ఛచే
ద్రెళ్లిన పార్థు గైకొనుచు ♦ కృష్ణుఁడు శాంతి నొనర్పఁ దేరు దా
మెల్లగ దోలుకొంచు రణ ♦ మేదినినుండి తొలంగిపోయె హా!
చెల్ల! యివేకదా సమర ♦ సీమ జయేచ్ఛలు ధాత్రి నేరికిఁ.

కౌరవులకు బ్రీతినెఱపితినని సంతసింతునా! తండ్రిలేని బిడ్డను చిఱుతప్రాయమునుండియు బెంచి ధర్మపరుని జేసి చివరకు జేచేతల గూల్చితినని యేడువనా! ఛీ! యీపాపిష్టిరాచకొలంబున నేల జన్మించితిని.

[తెరలో] ఆ ! ఆ ! ఆగు మాగుము. తాతా ! నీకు చివర కేమువేతటస్థమగును.

భీష్మ—(నలుదిక్కులగాంచి) ఆ ! యెవ్వడురా ! నన్నిట్లు తృణీకరించి పలుకువాడు !

అభిమన్యుడు—(ప్రవేశించి) తాతా ! ఇంకెవ్వడు నీ మునిమనుమ డభిమన్యుడను నేనే.

7. అనుబంధము.

ఉ. పాండవసింహుస్త్రై తనరు ♦ పార్థుని మూర్ఛలజేసినంత బ్ర
హ్మాండము గెల్చినట్టుల మ ♦ హామద మందగరాదు నీదు పిం
డాండ మగల్చి నీదయిన ♦ యాత్మ నుపాధివిహీనజేయ నా
ఖండలపౌత్రు డీరణము ♦ ఖంబునసుం జనుదెంచె నిల్వుమీ.

భీష్మ—ఔరా ! సౌభద్ర ! వయసునకు బసివాడవైనను వాక్యములకు బెద్దవయితివే ? నీతండ్రియంతటివాడు సంగరంబున నీభీష్మభానుని చెంత నెట్టి దుర్దశను బొందినాడో కనులార చూచితివా ?

అభి—ఆ ! చూచితి. అందువలన నీ వుప్పొంగరాదు. మూర్ఛిలినంతనే అర్జును డోడెనని తలంపకు. ఓ కురుకుల పితామహా ! నీవు ముదుసలి వగుటచే మరచినావు కాబోలును.

చ. ఉరుజయశాలివయ్యు నల ♦ యుత్తరగోగ్రహణంబునాడు నీ
వొరుగవె ! మూర్ఛచేత్ర విజ ♦ యుండొకమోహనబాణమేయగా
మఱచితె ! యింతలోన నభి ♦ మన్యుడు తీవ్రశరంబునేసి వి
స్ఫురణకుదెచ్చి నీదయిన ♦ పొంగు నడంచు రణంబు సేయుమా.

భీష్మ—ఓరోరి ముగ్ధుడ ! సౌభద్ర !

ఉ. రాజుల నేర్చినట్టి భృగు ♦ రాము జయించిన విక్రమాఢ్యు న
న్నాజి జయింపలేకయె క ♦ దా ! రథకూబరమందు మూర్ఛిలెకా

నీ జనకుండు ; పాపడవు ♦ నీవు ప్రగల్భము లేల పోర కు
ఱ్ఱా ! జనుఁ బోలి కేగెదవు ♦ రాకుము వీరులతోడ బోరఁగన్.
నీ కంతయుత్సాహమే యున్న నీతోడివారలతో రణంబుసేయుము. మత్త
గజముతో మశకము పోరుటకు సిద్ధపడినట్లు నాతో నీవు డీకొన
దగదు. పొమ్ము. నీతండ్రిని మూర్ఛనుండి తొలగించుకొనుము.

అభి—ఏమీ ! నీతో నేను పోరదగనా ! ముసలీ ! అహాహా ! ఎట్టి
విచిత్రము ! అహంభావ మన నిదియే. చింతచచ్చినను పులుసు
చావలేదను లోకోక్తి నీపట్ల సార్థకమైనది.

చ. పడుచుదనాన నెవ్వనినొ ♦ భండనమందు జయించితంచు నీ
బడుగుదనాన గూడ భుజ ♦ వైభవ మున్నదనంగ జెల్లునే
పిడుగు రవంతయైన ఘన ♦ వృద్ధమహీరుహముం బగుల్పదే
చెడెదవు నాశిలీముఖ వి ♦ శేషముచే నిపు డాజి నిల్వుమా.

భీష్మ—ఓరోరి భీష్మప్రతాపానభిజ్ఞ ! అభిమన్యూ ! నీవంటి పడుచు
వారలకుండు గర్వమిదియే చివరకాదురభిమానమే చెరచును.
నేను సరిగా గనువిచ్చి చూచిన నీవంటి అభిమన్యులు వేన
వేలు సోలిపోవుదురు. నీవు దూరమాలోచించి యవల
దొలగుము. అల్లదే భీమసేనుడు అర్జునునిపై ఱెట్టింగి కోపారు
ణితనేత్రుండై నా దెసకు వచ్చుచున్నాడు. నన్ను గెలువలేక
పోయినను నాతో బోరుటకు సమర్థుడు. నీవావలకు బొమ్ము.

అభి—నే నట్లు పోవువాడనుకాను పార్థతనయుడను కానా ! నావంటి
అభిమన్యులు వేనవేలు కావలయు ననుచున్నావు కావున,

శా. తాతా ! నీముదిమేనిలో గలుగు ర ♦ క్తం బెంత సారంబొ ? నా
శాతాస్త్రంబుల ముంచి శల్యతతి పా ♦ షాణంబులన్ రాచి యే
రీతి న్వాడిమి కల్గునో యని విమ ♦ ర్శింతున్ గదా ! డింభకుం
డీతండంచు వచింపబోక నిలునీ ♦ యీ జన్యరంగంబునన్.

భీష్మ—ఓరీ ! అట్ులైన నీకోరిక దీర్చెదను రమ్ము. యుక్తాయుక్త మెఱుంగక నీబాణముల నాశోణితమున ముంచి శల్యసానపై మెఱుగు వెట్టెదవుగా ! కానీ, రమ్ము.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

---

రంగము—కురుక్షేత్రము.

---

(చెట్టుకొమ్మమీద యుయుత్సుడు ప్రవేశించును.)

యుయు—(దృష్టి ముందుకుబఱపి) చూచిన నీయుద్ధమునే చూడవలయును. భారతవీరులలో వృద్ధుడు భీష్ముడు, పిన్నవాడభిమన్యుడు; ఆహాహా ! మేఘంబులలోని విద్యుల్లతవలె మెఱయుచు నీభీష్మాదియోధులతో నీయభిమన్యుం డెంతపరాక్రమమున బోరుచున్నాడో! (ఆతురతతో) అరరే! భీష్ముడు చచ్చినాడు, చచ్చినాడు. (నిదానించి) లేదు లేదు. అభిమన్యు డేసిన యర్ధచంద్ర బాణము ఱొమ్మున నాట నాతీక్ష్ణమునకు సైపలేక యొరిగినాడు. కాని అంతలోనే తెలివితెచ్చుకొని యాకలంబమును బెరికివైచి గాయమున దూదిగ్రుచ్చి అదిగో అభిమన్యుమీద బాణవర్షమును గురియుచున్నాడు. కాని ఆసౌభద్రుడాబాణములనెల్ల మధ్యనే తుత్తునియలు జేయుచున్నాడు. ఔరా! కుఱ్ఱవాడైనను భీష్మునంతవాని నూచియూచి నిస్తేజునిగా జేయుచున్నాడే! అదిగో ! ఏమో పలుకుచున్నాడు.

[తెరలో]

ఓయీ ! బ్రహ్మచారీ ! గంగానందన !

చ. ఇదివఱదాక భీష్ము బల ♦ మెట్టిదో ! చూడదలంచి తీవ్రమా

ప్రదరము సేయకుంటి శర ♦ వర్షము మాన్పగనెంత చాపమున్

మొదటికి ద్రుంచువాడ విను ♦ మోకురువృద్ధుడ! శక్తియున్న నే
ర్పొదవగ గాచికొమ్మ సమ ♦ రోర్విని ద్రెళ్లగసేతు నీయెడన్.

యుయు—ఓహోహో! ఎంతలో నభిమన్యుడు భీష్ముని చేతి కోదండమును భగ్నముజేసినాడో! ఆశ్చర్య మాశ్చర్యము! భగ్నచాపుండైన భీష్ముం డెన్ని కార్ముకముల నందుకొనిన, వాటి నెల్ల తుత్తునియలు చేయుచున్నాడే! అదిగో క్షణమాత్రమున మఱియొక వింటిని గైకొని భీష్ముం డదరి యొక దొడ్డనారసమును బ్రయోగించినాడు.

[తెరలో] ఓరీ అభిమన్యు! నీవు పార్థుని యంతవాడ వగుదువురా!

ఉ. ఏమఱినాడ నర్భకుడ ♦ నీవని క్రీడి విధాననీవు సం
గ్రామము సేయనేర్తువు భ ♦ రంబు నినుం గెలువంగ గౌరవ
స్తోమములోని యోధులకు ♦ ధూర్జటి తుల్యుడ నాకు దక్క సు
త్రాముని పౌత్ర! నీయెడ బ ♦ రాకుగ నుండగరాదు రమ్మికన్.

యుయు—ఓహో! భీష్ముని యంతవానిచే నిట్టిమెప్పును వడసినవాడు సామాన్యుడు కాడు.

[తెరలో] తాతా! నీయంత వానికిగూడ దురభిమానము పోయినది కాదు.

యుయు—వహవ్వా! ధూర్జటితుల్యుడ నాకు దక్కని భీష్ముడనుకొని యందులకు సౌభద్రుండు బహుచక్కగ దెప్పిపొడిచినాడు. అల్లదే మరల బోరుట కారంభించినారు. అదిగో భీష్ముడు ప్రయోగించిన ఆగ్నేయబాణ మంబరతలమ్మున బెనుమంట లుప్పతిల్ల నభిమన్యునిపై నెట్లుగవియుచున్నదో! వహ్వారే! సౌభద్రుండు వారుణాస్త్రమున నావహ్నిబాణశరము నెంతలో జల్లార్చెనో పార్థసుతుడు నాకు శత్రుకోటిలోనివాడైనను వానిపరాక్రమమును జూచి స్తుతించుటకు నామనం బుత్సహించుచున్నది.

(నిర్వేదముతో) అక్కటా! గాంగేయుని వజ్రాస్త్రము హాటా త్తుగవచ్చి యభిమన్యుని దక్షిణకరంబును తాకి రుధిరధారల నొలికించుచున్నదే! పాప మిక సమరము సేయజాలడు.

(అంతలో సుమిత్రుని దఱుముచు కుడిచేయి గాయము వడ నెడమ చేత గోదండముగొని యభిమన్యుడు ప్రవేశించును.)

సుమిత్రు—మహాప్రభో! నన్ను గొట్టకుము తాళుము.

అభిమ—ఓరీ! రథము నెందులకు మఱలించితివి?

సుమిత్రు—బాబూ! మీ దక్షిణపాణి వజ్రాఘాతముచేత గాయము పడుటచేత గట్టుకట్టి చికిత్సచేయింపదలచి మఱలించితిని.

అభి—ఓరీ మూఢుడ! కుడిచేయి తునియలగుగాక, వామభుజంబు లేదా శరప్రయోగము సేయుటకు?

సుమి—స్వామీ! చాపమును బట్టుకొనవలదా?

అభి—ఓరీ! వామపాదము లేదా?

సుమి—ఇట్టినేర్పు తమకుగలదని నే నెఱుంగను. క్షమించుడు.

అభి—అన్నన్నా! ఎంతపని జేసితివోయి సుమిత్రా!

శా. పాదాకర్షిత చాపవైభవము ద ♦ ద్బాణప్రయోగక్రమా
వైదుష్యంబును గాంచి కౌరవచమూ ♦ వర్గంబు భీష్ముండు నా
హా! దుస్సాధ్యుడు క్రీడిపుత్రుడని బి ♦ త్రాదు ల్మోదంబంద
నాదౌశక్తిని జూపియుండుగద! జ ♦ న్యంబందునన్ సారధీ.

సుమి—బాబూ! అపరాధిని క్షమించుడు. అదిగో మీ చేతిగాయము నుండి రక్త మెట్లు స్రవించుచున్నదో! దానికి సుంత గట్టు కట్టనిమ్ము. (అని చేతికి గట్టుకట్టుచున్నాడు.)

అభి—ఆహా! సుమిత్రా! ఇపుడుకదా యీగాయము మండు చున్నది!

సుమి—ఔనాలాగే! లేకున్న నాశత్రుసంహార వీరావేశ సమయమున నీమంట గానవచ్చెనా!

అభి—కాని సుమిత్రా! నాగాయమువుమంటకన్న నాతండ్రిని మూర్ఛలో ముంచిన యీ మదిరాచవానిని సోలింపకుండ మధ్య నీయంతరాయము కలిగినదన్న మంట యెక్కువగా నున్నదికదా!

సుమి—ఆయుష్మంతా! అభిమానధనులైన వీరపురుషుల హృదయ మట్లుండుట సహజమే.

యుయు—(చెట్టుమీదనుండి తనలో) ఈయభిమన్యుని వీరాకారము జూచి నాప్రాణము దీయునేమోయని నాగుండెలదలుచున్నవి.

అభి—సుమిత్రా! ఇంకను గట్టు పూర్తిగ గట్టలేదా! అక్కటా! భీష్ముడు నేను పాఱిపోతినని తలంచి నవ్వుచు నీలోపున మఱియొకనితో యుద్ధము సేయ డీకొనునేమో కదా! త్వరితముగ గట్టుకట్టుము.

సుమి—వత్సా! అతడుమాత్ర మెఱుగడా చేతికి జికిత్సచేసికొనుచున్నాడని? నీ వాత్రముతో గదలుటచే గట్టు సరిగా బిగియలేదు. ఇంచుక తాళుము.

అభి—(తెరలోనికి జూచి) అన్నన్నా! శాంతనవుడు నామీదిదృష్టిని దొలగించి అదిగో! ధృష్టద్యుమ్నునిమీద జూపుచున్నాడు. తాతా! భీష్మాచార్య! అభిమన్యునితో సమరము నీ కింకను బూర్తికాలేదు సుమీ!

మ. ఇదిగో! చేతికి గట్టుకట్టుకొని నే ♦ నేతెంచుచున్నాను నీ
యెద జించన్ గమకించినట్టి శరమా ♦ యీహాస్త్రమందుండెనీ
మదినూహింపకు మోడిపోతినని భీ ♦ ష్మా! పూర్తికాలేదు నా
కదనం బింకను వేఱువీరవరు దా ♦ కన్బోకుమా యింతలోన్.

(తెరలో) అహాహా! (నవ్వును.)

అభి—ఆ! ఔరా! ఏమి యీగాంగేయుఁడు నామాటలకు నవ్వుచు న్నాఁడే! సరే. మంచిది కానిమ్ము. ఓయీ! అధర్మపక్షపాతీ! భీష్మా! ఈచిఱుతవాఁడు తాను దెబ్బదినియు నాతో నింకను యుద్ధము సేయుట పూర్తికాలేదనిపలుకుచున్నాఁడని నవ్వుచుం టివిగా! ఇదిగో! ఇప్పుడేవచ్చినవ్వునడంచెదనుండుము. సుమిత్రా! ఇంకను గట్టుకట్టనేలేదా! (తెరవంకజూచి) మామా ధృష్టద్యుమ్న! నామాట విని కొంచెము తాళుము.

చ. అనిమొన నీకు నే నని మ ♦ హాస్త్రము వెన్నున దూసిపోవ భీ
ష్ముని కొకముద్ర వేసితిని శోణితమారఁగ జేతిపుండు దూ
దిని బిగియించివచ్చెద ని ♦ దేత్వరజెందుచు నింతలోన నా
తని జెనకంగ రాదు సుమి ♦ తాళుమి! యల్లుని సొత్తునిల్పుమీ.

సుమం—ఆయుష్మంతా! ఇక రక్తము స్రవింపకుండ గట్టితిని. కానినీ తండ్రి మూర్ఛనుండి లేచి ధృష్టద్యుమ్నాదుల దలకడచి భీష్ము పై విజృంభింప బయలు వెడలినాఁడు. రమ్ము. పోవుదము.

అభి—ఓహో! ఆలాగునా! అట్లైన నేను నాతండ్రి నధిగమించ రాదు. (ముందుజూచి) సారథీ! మనవారందఱు నేకమైవచ్చు చున్నారని భీష్ముండేదో వ్యూహము బన్నుచున్నాఁడు. పరిశీ లించుమా!

సుమం—అదేవ్యూహమో నాకు దెలియదు కాని, యీ వృక్షము నెక్కి చూచిన దేటపడగలదు. (చెట్టు సమీపించును.)

యుయు—(తనలో) చచ్చితి నికేమున్నది. (ప్రకాశముగ) మహాప్రభో! రక్షింపుము! యుద్ధము చూచుటకై నేనీచెట్టు నెక్కితిని కాని మీరహస్యముల వినుటకుగాదు. (వడకును.)

సుమం—ఓరీ! నీ వెవ్వండవు?

యుయు—నేనా అండి ? బాబూ ! నేనేనండి ! యుయుత్సుడనండి.

అభి—యుయుత్సుడన నెవ్వడవురా ?

యుయు—(తనలో) ఇపుడు నాగొప్ప చెప్పిన గొంప మునుగును.
(ప్రకాశముగ) మహాప్రభూ ! వైశ్యభామినీపుత్త్రుడను.

సుమం—నీకు భయములే దుండుము.

అభి—సారథీ ! అయ్యది గరుడవ్యూహము. మనము నచ్చోటికి
బోవుదము. రమ్ము. (ఇద్దఱు నిష్క్రమించెదరు.)

---

రంగము—యుద్ధరంగము.

---

(భీష్ముడు శరతల్పగతుడై యుండును.)

భీష్మ—హా ! సర్వేశ్వర ! పుండరీకాక్ష ! నీవేదిక్కున సుప్రసన్నుడవై యుండెదవో ఆదిక్కు జయించును ! నీవు ధర్మరక్షణపరతంత్రుడవు. నీయభీష్టంబమోఘంబు. శ్రీకృష్ణ ! నీప్రాపుపాండవులకు గల్గుటచేతనే యుధిష్ఠిరుండు భీష్మాగ్ని నార్పమాకుపాయంబు ప్రసాదింపుమని వేడ శిఖండి నెదుటనుంచుకొని యర్జునుండంపగములచే గొట్టిన నే గూలుదునని చెప్పనట్లు కావించి నన్ను గూల్చినారు. దేవతలు తమ యామోదమును దెల్పిరి. మహానుభావా! శ్రీకృష్ణ! నీవికధర్మమును బ్రతిష్ఠించుము. నాకు సద్గతు లొసంగుము. నీకివే మనఃపూర్వకనమస్కారంబులు.

8. అనుబంధము.

(దుర్యోధన దుశ్శాసన ద్రోణాశ్వత్థామలు ప్రవేశించెదరు.)

దుర్యో—హా ! పితామహా ! గాంగేయ !

ఉ. భారతవీర కేసరివి ♦ భవ్యయశుండవు పుణ్యరాశివై
కౌరవవంశము న్మనుప ♦ గాదగు విక్రమశాలి వంచు వి

స్తారము నమ్మినాము గుణ ♦ ధామ ! మముఁ దరిజేర్పకుండ నీ
తీరున గూలినావె ! సుద ♦ తీపురుషత్వశిఖండిచే నిలన్.

దుశ్శాసన—హాపూజ్యుడా ! పితామహా !

ఉ. ఈవు జగంబున న్వెలయ ♦ నీయఖిలంబు సహస్రభానుతే
జోవిభవంబుచే నలరు ♦ సొంపుగనుండుగదయ్య ! యో మహా
భావుడ ! నీవు గూలగ ది ♦ వస్పతిలేని దినంబనంగ నీ
భూవలయంబు సర్వమును ♦ భూరితమిస్రము గప్పె బూజ్యుడా.

భీష్మ—ద్రోణాశ్వత్థామలారా ! మీపవిత్రములైనయంగముల నామేనిని గౌగిలించుకొనుడు ! దుర్యోధనదుశ్శాసనులారా ! మీరు నాకొఱకై విచారింపవలదు.

ద్రోణు—దేవవ్రతా ! సద్బోధవలన మమ్ములగూడ ధర్మజ్ఞుల జేసిన నీవిట్టి దుర్దశపాలగుట మా దురదృష్టమని తలంతుము.

అశ్వ—పితామహా ! నీవు కురుకులపూజ్యుడవు. దుర్యోధను డదృష్టహీనుడు.

భీష్మ—దుర్యోధనా ! నీవు సర్వలోకక్షేమకరంబును, సర్వజనసౌఖ్యప్రదంబునైన పూజ్యుల హితవుల నిరాకరించి స్వకుల సంహారంబుసేయుటకు గంకణమును గట్టికొన్నావు ; కాని సామ్రాజ్యపరిపాలనమునకు గంకణము ధరింపలేదు. దురాశాపిశాచగ్రస్తుడవైతివి. నీకనులయెదుట బంధుగణమును జంపికొని యీ రక్తపుగూడు దినదలంచుచున్నావు. తుదకు నీకదియును చేకూరదు. భగవంతుడైన శ్రీకృష్ణుండు ధర్మపక్షపాతియై పాండవుల రక్షించుచున్నాడు. నీవు వేయిమందికర్ణులను జేపట్టినను గెలువలేవు. ఎట్టి సామ్రాజ్యము నేలిన చక్రవర్తియైనను యీపాడుపొట్టనింపుటకేకాని వేఱొండులేదు. పాండవులరణ్యావాసులై ఫలపర్ణాదుల భక్షించి మనుటచే వారికి గలిగిన కొదువలేదు.

సమస్తభక్ష్యభోజ్యాదుల భక్షించిన నీకు గలిగిన యాధిక్య ములేదు. మఱియు వచింపరాని యొగ్గులను జేసి పాండవుల వంచించిన నీ పాపఫలము నిన్ను ఘోరనరకకూపంబునం బడ ద్రోయగలదు. ఇకనైన బుద్ధిదెచ్చుకొని పాండవులతో విద్వే షంబుమాని శ్రీకృష్ణచరణారవిందము లాశ్రయించి బ్రతికె దవేని నీకును నీవారలకును ఐహికాముష్మిక సుఖంబులు కల్గును. సంగరమున నాచేత దెబ్బలు తిని సహింపలేక తన ప్రతిజ్ఞను మఱచి కృష్ణుండు చక్రం బెత్తి నన్ను జంప నరు దెంచినప్పుడు పార్థునిచే వెనుకకు మరల్పబడుటచే నాకామ హాత్మునిచే జచ్చుట తటస్థమైనది కాదని చింతిల్లుచున్నాను. క్షణభంగురమైన యీపాడుశరీరమును బోషించుకొనుటకైన నీ విట్టి ఘోరకార్యమున కొడిగట్టినావు. విజ్ఞానవాక్యములలో వీస మయినను నీతలకెక్కలేదను చింతతక్క నాకు వేరొండుచింత లేదు. నేనర్జునునిచే గొట్టబడియు స్వచ్ఛందమరణముగలవా డనగుటచేత నుత్తరాయణ పుణ్యకాలము వచ్చువఱకు నా ప్రాణము లీ బొందెలో నిలువగలవు. నామాటల నిపుడైన బాటించినావన్నవార్తనాచెవుల వేసితి వేని సంతోషించెదను. తరువాత నీ యిష్టము.

దుర్యో—(తలవంచి యూరకొనును.)

ద్రోణు—మహానుభావా! దేవవ్రత!

చ. ఘనతకర్మసూత్ర మఱి ♦ గా నిజకంఠము బట్టి దుష్ప్రవ
ర్తనపథమందు నీడ్వగ బు ♦ ధప్రవరోక్తుల నాలకించు నే
యనఘ! విధాతృనిర్ణయము ♦ నావల ద్రోయగ నేరిశక్యమౌ
వినుచుట మీకు ధర్మము వి ♦ వేకము గూర్పగ మీకుసాధ్యమే.

భీష్మ—భారద్వాజా! నీవుచెప్పినమాట సత్యమే.

[ధర్మజార్జున అభిమన్యులు ప్రవేశించి నమస్కరించి కన్నుల నీరువెట్టుదురు.]

భీష్మ—యుధిష్ఠిరాదులారా! మీరు నాకొఱకై విచారింపకుడు.

చ. కురుకులవారిరాశి దరి ♦ కూలి క్రమంబున బూడజొచ్చె నె
వ్వరు నిలుపంగ శక్తులగు ♦ బ్రహ్మను కాదనువార లుందురే
యెఱిగినవారి కీ ప్రకృతి ♦ యెల్ల వినశ్వరమంచు దోపదే
సిరులకుగాదె లోభులయి ♦ జీవులు సంగరమందు జచ్చుటల్.

ధర్మరాజా! నీవు దేశము, సధర్మమునుండి రక్షించుటకు బుట్టినావు. కాని యొక్క పాండువంశమునే యుద్ధరించుటకు జన్మించలేదు ధర్మ రక్షణ పరాయణుల కెందును గష్టములే కాని సుఖంబులు కలుగవు. భౌతికమును క్షణభంగురము నైన యీశరీరమున కాహారపానీయాది సుఖంబులు సుఖంబులని తలంపరాదు. ధర్మమునకై యీ శరీరము నర్పించి జన్మరాహిత్యపదవి నందుటయే సౌఖ్యము. నీకుభగవంతుడు శ్రీకృష్ణుండు ప్రాపకుడై యున్నవాడు నీకెందునుగొఱంతలేదు. వాసు దేవా! కర్మవశంబున నే నిట్టిరణమున సేనాధిపతినై కూలితిని. నాహృ దయ మెట్టిదో సర్వేశ్వరుడవు నీవెఱుంగకపోవు. వత్సా! అభిమన్య! నన్నొక్కసారి కౌగలించుకొనుము.

అభి—(భీష్ముని కౌగలించుకొని కన్నులనీరు నించుచు) హాతాతా! నీ కెంతగతి పట్టినది.

భీష్మ—నాయనా! కన్నుల నీ రిడకుము ఇది రణధర్మము. భారత వీరులలో నీవు నాయంతవాడ వని కీర్తిగాంచెదవు. (ముద్దుబె ట్టుకొనును.)

అర్జు—మహాత్మా! మనుమని దీవించుము.

భీష్మ—వెర్రివాడా! భగవంతుని శ్రీకృష్ణుని భాగినేయుడు కదా! ఇతని నేను దీవింపవలెనా! సర్వమునకును గృష్ణుడే యున్న

వాడు. దుర్యోధనా ! నేనిక కూర్చుండజాలను. తలగడ నేర్ప అచెదవేని శయనించెదను.

దుర్యో—తమ్ముడా ! మృదూపధానంబును దెప్పింపుమా.

దుశ్శా—చిత్తము. (పోయి తలగడను దెచ్చును.)

భీష్మ—ఓయీ, పవిత్రమైన నా శరతల్పమునకు దగిన యుపధాన మిది కాదుగదా ! (శరతల్పమున వ్రాలి) అర్జునా ! నా యభిమతము నీవు దీర్పుము.

అర్జు—చిత్తము. (అని బాణములను ప్రయోగించి తలగడగ నమర్చి భీష్ముని శిరమునందు బెట్టును.)

భీష్మ—ప్రాయోపవిష్టుడనైన నాకిదియే యుచితము. ఆహా ! నా కిప్పుడు మిక్కిలి దాహమగుచున్నది.

దుర్యో—(జలకలశమును జేతి కందిచ్చును.)

భీష్మ—వత్సలారా !

గీ. అంపసెజ్జను శయనించి ♦ నట్టి నాకు
ధరణి జలమును సేవింప ♦ దగదుసూవె
వహ్నిశరమున నీధాత్రి ♦ వ్రక్కలింప
బయలు వెడలిన పాతాళ ♦ వారి దక్క.

కావున బార్థా! నా పెదవు లెండుచున్నవి. వేగ నేనుచెప్పిన పవిత్ర జలమును సమకూర్చి నావిదాహమును దీర్చుము.

అర్జు—మహాప్రసాదము. (శరమున భూమినిగొట్ట బాతాళగంగ వెడల నద్దాని గలశమునబట్టి భీష్మునినోట బోయును.)

భీష్మ—ఆహా! చాలుచాలు, సంతోషించితిని. నేను త్తిరాయణపుణ్యకాలము వచ్చువరకు నిట్లే యీశ్వరధ్యానమున దినములు గడపెదను. నాయనా ! అర్జునా ! నీవును శ్రీకృష్ణుమను తొల్లి

నరనారాయణులను మహామునులనియు ధర్మసంరక్షణార్థ మవతరించెననియు నారదునివలన వినియున్నాను. కావున మీరిరువురుగూడిన మీ కసాధ్య మేదియు లేదు. కౌరవరాజు తప్పక భీమునిచే మడియగలడు. దుర్యోధనా! నీసమక్షమునను చెప్పుచున్నాను. సత్యవాక్కులకు రహస్యములు లేవు. ఈ నరుండద్భుతవిక్రమశాలి. మఱియు భగవంతుండు రక్షకుడై యున్నవాడు. నీ విపుడైన నింద్రప్రస్థము పాండవుల కొసగి తక్కిన యర్ధరాజ్యమును పాలించుకొనుచు సుఖంబున నుండుట శ్రేయము. తరువాత నీ యిష్టము.

దుర్యో—(తలవంచి యూరకొనును.)

భీష్మ—ద్రోణాదులారా! అపుడే చీకటిపడినది. అతిశయించిన శరవేదనహారిస్మరణచే నుపసయించుకొనుచు గాలము గడిపెదను. మీ రందఱు మీశిబిరములకు జనుడు.

ద్రో—చిత్తము. [అందఱు నిష్క్రమించెదరు.]

---

రంగము:—పాండవ స్కంధావారము.

---

అర్జు—(ప్రవేశించి విచారముతో) అక్కటా! నేనెంతటి క్రూరకర్ముడను.

9. అనుబంధము.

సీ. కన్నతండ్రికి మారు ♦ గా మమ్ము బెంచిన
భీష్ముని దిగమ్రింగి ♦ వేసినాడ
కథలజెప్పెడిభంగి ♦ గదసరహస్యముల్
దెలుపు తాతను గడ ♦ తేర్చినాడ

నరనారాయణులను మహామునులనియు ధర్మసంరక్షణార్థ మవతరించెననియు నారదునివలన వినియున్నాను. కావున మీ రిరువురుగూడిన మీకసాధ్య మేదియు లేదు. కౌరవరాజు తప్పక భీమునిచే మడియగలఁడు. దుర్యోధనా! నీసమక్షమునను చెప్పుచున్నాను. సత్యవాక్కులకు రహస్యములు లేవు. ఈ నరుండద్భుతవిక్రమశాలి. మఱియు భగవంతుండు రక్షకుడై యున్నవాఁడు. నీ విప్పుడైన నింద్రప్రస్థము పాండవుల కొసఁగి తక్కిన యర్ధరాజ్యమును పాలించుకొనుచు సుఖంబున నుండుట శ్రేయము. తరువాత నీ యిష్టము.

దుర్యో—(తలవంచి యూరకొనును.)

భీష్మ—ద్రోణాదులారా! అపుడే చీకటిపడినది. అతిశయించిన శరవేదనహరిస్మరణచే నుపశయించుకొనుచు గాలము గడిపెదను. మీ రందఱు మీశిబిరములకు జనుఁడు.

ద్రో—చిత్తము. [అందఱు నిష్క్రమించెదరు.]

---

రంగము:—పాండవ స్కంధావారము.

---

అర్జు—(ప్రవేశించి విచారముతో) అక్కటా! నేనెంతటి క్రూరకర్ముఁడను.

9. అనుబంధము.

సీ. కన్నతండ్రికి మారు ♦ గా మమ్ము బెంచిన
భీష్ముని దిగమ్రింగి ♦ వేసినాఁడ
కథలఁజెప్పెడిభంగి ♦ గదనరహస్యముల్
దెలుపుతాతను గడ ♦ తేర్చినాఁడ

కౌరవుల్ మా కెగ్గు ♦ గావింప నశ్రువుల్
నించు దయాధ్యు ద్రుం ♦ గించినాడ
తగవున మాపట్ల ♦ ధర్మంబు జెప్పిన
ధీనిధి ప్రాణాల ♦ దీసినాడ
గీ. కటకటా ! సిగ్గులేక శి ♦ ఖండి నెదుట
బెట్టుకొని పుణ్యమూర్తి నా ♦ పొట్టబెట్టు
కొన్నవాడను నావంటి ♦ చెనటి ధర
బుట్టియుండెనె యెవడైన ♦ బుట్టగలడె.

హాదేవవ్రతా ! హాపితామహా ! నీమరణరహస్యము నెఱిగి నిన్నావిధం
బుగ వంచనజేసి కూల్చితిని. ఎంతదురాత్ముడను.

[కృష్ణుడు ప్రవేశించును.]

కృష్ణు—బావా ! అర్జున ! ఏమిచేయుచున్నావు ? (భుజమున జేయి
వైచును.)

అర్జు—(కన్నుదుడిచికొనును.)

కృష్ణు—అదేమోయి ! దుఃఖించుచుంటివా ! యేమి ?

అర్జు—దుఃఖముగాక మఱేమి !

కృష్ణు—సరిపోయినది ఎందులకీ యకారణదుఃఖము ?

10. అనుబంధము.

అర్జు—పితామహు నన్యాయముగ గూల్చిన మిథ్యావీరునకు దుఃఖ
ముగాక సంతోషమా !

కృష్ణు—ఓయీ వెఱ్ఱివాడ ! ఇంత అవివేక మొందైనగలదా !
సీ. దాయాదులందు నే ♦ దర్పాధ్యు తేజంబు
ప్రళయాగ్నియని లోన ♦ దలచినామొ
ఎవని సింహంబని ♦ యెంచి పాండవమత్త
దంతావళము భీతి ♦ దల్లడిలెనో

ఏవీరు రుద్రుఁడే ♦ యతని మ్రోలను నిల్వ
గలమా యటంచు లో ♦ గలగినాము
ఏపుణ్యు గని ధర్మ ♦ రూపు డజేయుఁ డౌ
బ్బంగిద్రుంతు మటంచు ♦ వగచినాము

గీ. అట్టి దివ్యప్రతాపతే ♦ జోధికుండు
కాలవశమున శరతల్ప ♦ గతిని బొదల
మోదమందుటకును మాఱు ♦ ఖేదమొంద
దగునె! పార్థా! యిదెట్టి మం ♦ దమతి నీకు.

అర్జు—బావా! ముందు ఫలము దొరుకునో లేదో కాని, యిపుడు మొదలు నటికితిని కదా! ఏల విచారింపకుందును?

సీ. ఆశచే బరుల సం ♦ హారంబు సేయుట
ధరణి జానెడుపొట్ట ♦ కొఱకు గాదె!
బాంధవాటవికి దా ♦ వశిఖ నంటించుట
కుక్షిని నిండించు ♦ కొఱకు గాదె!
దయలేక పూజ్యవృ ♦ ద్ధజనంబు కూల్చుట
లకట! పొట్టను నించు ♦ కొఱకుగాదె!
ప్రియముచే బెంచిన ♦ పెద్దవారలనైన
బొరిగొంట యీపొట్ట ♦ కొఱకుగాదె!

గీ. కటకటా! యెన్నిచేసిన ♦ కడుపునిండ
గలదె! దీనికినై వీర ♦ కర్మచేసి
మనుట యొప్పునె! కోతులు ♦ వనమునందు
బ్రతుకవే యూరు గాయల ♦ పండ్లదినుచు.

కావున నీ వీరకర్మమంత పాపపుగర్మ వేఱొండు లేదు.

కృష్ణు—ఏమీ ! ఈవీరకర్మమును నిందించుచున్నావా ! మరల నీకు మతిపోయినదా యేమి ;

సీ. ఆరెనే? త్రిపురసం ♦ హారంబునాటి పా
లాక్షు కోలల మంట ♦ లంబరమున
మాసెనే? సర్వది ♦ జ్మండలి వ్రాసిన
సర్వవీరుల జయా ♦ క్షరపుబంక్తి
ఇంకెనే? భార్గవ ♦ కృత మైన రాజర
క్తమహిత పితృతర్ప ♦ ణములరొంపి
మానెనే? దశకంఠ ♦ మర్దనరామ స
త్క్రిజగంబు ప్ర ♦ తిధ్వనింప

గీ. వీరచరితంబు లీరీతి ♦ వీనులకును
మదికి గనులకు దోపగా ♦ గదనకర్మ
పాపమనుటలు నీ కిది ♦ భాగ్య మగునె?
పార్థ! యీానంత మూానుమా ♦ స్వాంతమందు.

అర్జు—బావా ! నీవేమైన నందువుగాక, యుద్ధము మాత్రము హింసా రూపమైనది సుమా ! కులపూజ్యుడైన భీష్ముని యాచించి వంచించి చంపితిని. అది యెంత అధర్మము !

కృష్ణు—అర్జునా ! చంపితి నని యహంభావముగ జెప్పకొనుచున్నావే.

అర్జు—ఔను. నా చేనేతల జంపితిని కదా !

కృష్ణు—నీవెప్పుడును అట్టి గర్వము నందకుము. ఎంతవాడైనను అధర్మపక్షపాతియై వచ్చుటచే భీష్ముడు చచ్చినాడు, కాని నీవలన నైనది కాదు. మఱియును యాచించి చంపితి నందువా ! అది దైవప్రేరణము. వినలేదా !

ఉ. ఎత్తిన విండ్ల నెల్ల దెగ ♦ నేసిన నీపయి శక్తివైవనీ
వత్తఱి దాని ద్రుంపగ ని ♦ రాశను శ్రీపతియిష్టు పాండవా
యత్తము లేదు సార్థక మ ♦ హారవి మింతు ననంగ మింట దే
వోత్తములెల్ల భీష్మ! అది ♦ యుక్తమటంచు వచింపలేదొకో?

అర్జు—ఓహో! ఆలాగునా! నేను వినలేదు.

కృష్ణు—అంతియే కాదు. భీష్ముని యుద్దేశము సకలభూతసమ్మతమని తెలుపునట్లు అతి స్వల్పజలశీకరశిశిరం బగు మారుతంబా గాంగేయునిపై మలసెను? సురదుందుభులు మ్రోసె. కుసుమ వర్షములు కురిసెను.

అర్జు—మహానుభావుడవు. భగవంతుడవు. గనుక నీ కవి కనుపట్టినవి. కాని నా కట్టిభాగ్యము కలుగలేదు.

కృష్ణు—ఇప్పుడైన భీష్ముని గుఱించి విచారించుట మానెదవా?

అర్జు—అదియంతయు నీమహాత్మ్యమే! ఒకసారి నవ్వింతువు. మఱొక సారి యేడ్పింతువు.

కృష్ణు—సరియే కాని, సుభద్ర శిబిరమునకు బోవుదమురమ్మ.

అర్జు—నేను నదియేయాలోచించుచున్నాను. నడువుము.

[ఇద్దఱు నడువ దెరలేవగా సుభద్ర శిబిరము కనుపడును.]

సుభ—అన్నా! ఇటు గూరుచుండుము. నాథా! చిరంజీవి నభిమన్యుని జూచి వచ్చినారా? ఇటు దయసేయుడు.

కృష్ణు—(కూరుచుండును.)

అర్జు—(కూరుచుండి) చూచి రాలేదు. ఈపాటికి నిద్దుర పట్టునని చేటిక చెప్పుటచే నిటకే వచ్చితిని. కాని వైద్యు లేమిచెప్పినారో చెప్పుమా!

సుభ—రణమునకు బోరాదని చెప్పిన మానడేమో యని శయ

నుండి లేచుటకైన వలనుపడదని కట్టుదిట్టముగ జెప్పినారు. సమరవార్త యనుమాట చెవిని బెట్టరాదని నొక్కిచెప్పిరి.

కృష్ణు—అమ్మాయీ! సుభద్ర! నీముఖము విచారమును సూచించుచున్నది. కారణము కుఱ్ఱవాని గాయమేనా?

సుభ—అన్నా! అందులకు విచారమేల సంతోషమేకదా!

చ. కలనను శత్రుబాణముల ♦ గాయము గాయము గాకయున్నది
గ్వలభుల వీరసింహుల య ♦ ఖర్వజయాంకములన్ లిఖింప గో
యిల కనుగ్రుడ్ల రంగుగల ♦ యెఱ్ఱశిరా యెటువచ్చునయ్య! కో
లలములుకుల్ మునుంగగ సు ♦ లక్షణమే యది వీరపాళికిన్.

కృష్ణు—సోదరీ! నీవాక్యములు సంతోషములైనవి.

అర్జు—(తనలో) నా భార్య వీరపత్నియు వీరమాతయే కాక వీరకాంత యనిపించుకొన్నందులకు గర్వపడుచున్నాను.

కృష్ణు—అమ్మాయీ! అటులైన,

గీ. ఈ కురుక్షేత్రమున బాండ • వేయసమర
భేం రణరణ యని శత్రు ♦ వీరతతుల
గుండెలదలగ నెపుడు మ్రో ♦ గుచు మొరసెనో
అపుడె నీచింత బాసెగ ♦ దా సుభద్ర!

సుభ—అంతటితోడనే సంతోషింప నలవియగునా! యుద్ధమనునది అకాల ప్రళయముకదా! క్రియ కడెటు పరిణమించునోతెలియదు. అంతియెకాక, యెవ్వనికొఱకై నీవడలుచుందువో అట్టి భీష్ముడు కూలిం కొంతను బాపినాడు కాని, యింకెన్నో మన సంకటము లున్నవి. అవియెల్ల దీఱినగదా సంతోషించుట.

కృష్ణు—వెఱ్ఱిదానా! భయము వలదు.

ఉ. సోదరి! యుత్తమాంగము వ ♦ సుంధర గూలగ నుత్తమేను తా
నేది యొనర్చు? బార్థముఖు ♦ లెల్లరు కౌరవపుత్రకంఠవి
చ్ఛేదన మాచరించు రణ ♦ సీమ జయంబును గాంచు నిక్కమో
గాదిలి చెల్లెలా! భయవి ♦ కారము మానగదమ్మ యాత్మలోన్

సుభ—అన్నా! నీ వన్నట్లే యగుగాక కాని మొదటినుండియు,

గీ. పాండవాగ్రజునకు గర్ణ ♦ భయము, నీదు
మఱదికి భయంబు గురుడన ♦ మనసునందు
సైంధవ భయంబు కలదు నా ♦ స్వాంతమందు
ముగురు జచ్చినగాదె స ♦ మ్మోద మొదవు

అర్జు—ఏమీ! దేవీ! దుస్సలకు వైధవ్యము వచ్చునని తలంచి మన
ము విడచిన యాజయద్రథపశువును గూర్చి నీకింత జంకేల?

సుభ—నాథా! మీచే విమువబడుటచేత గలిగిన దురభిమానముచే
మిమ్ముజయించుటకు దగిన యస్త్రము నొకదానిని సంపాదిం
చినాడట కదా!

అర్జు—చెలా! నీవు కొఱవిని జూచి దయ్యమని భ్రమించుచున్నావు.
అయ్యది స్తంభనాస్త్రము కాని సంహారాస్త్రము కాదు. భ
యమంద వలదు.

కృష్ణు—అమ్మాయీ! నీకంతటితో జంకుతీరినట్లులేదు. నీయనుమానము
నేనెఱుంగుదును. నీమగనివలన సైంధవుని తలక్రిందబడకుండ
జేసెదనులే. నీ వేదియో తలపునకు దెచ్చికొనితల్లడిల్లకుము.

సుభ— అన్నా! దుస్సల యెత్తిపొడుచుటచేత నాకు మఱింత భయ
ముగ నున్నది.

కృష్ణు—ఆమె యెప్పుడు నీకంటబడినది?

సుభ—వేవిళ్ళచేత నుత్తరకు బొత్తిగా నన్నము సహింపకపోవుట
చేత నుపాయమేదైన జెప్పుమని అత్తగారియొద్ద కరవిందను

బంపితిని. అప్పుడు "నీవెవ్వతె" వని దుస్సలయడిగినదట. "నేను సుభద్రాదేవిగారి చేటిక" నని బదులు చెప్పెనట. అంతనాసింధురాజమహిషి "ఓసీ! తనభర్తనాకు బుత్రశోకముకలిగించినందుల కెంతో యుప్పొంగుచున్నది. నానాథుడును, నీకొడుకును జంపి నిన్ను నావలె సేయునని దానితో నాపలుకులుగా జెప్పుము" అని యెత్తిపొడిచినదట.

కృష్ణు—గడుసుగండ యరవింద యూరకొనునది కాదే!

సుభ—ఊరకొనలేదు. "కలిగిన పుత్రశోకముతో బాటు భర్తృశోకముగూడ లభించును సుమా నీకు" అని మగిడి వచ్చినదట.

అర్జు—దేవీ! అందులకా నీ కింతభయము? నీవు జడియకుము.

చ. దురమునసైంధవుగ్ దునిమి ♦ దుస్సల భర్తృవియోగదుఃఖసా
గరమున ముంచువాడను వి ♦ కారము బొందక నెమ్మినుండుమీ
తరుణిరో! మున్ను భీముడు గ ♦ దన్ బొలియింపగబోవ శత్రుసో
దరి దలపోసి మాన్పెనల ♦ ధర్మజు డిప్పుడు జంపకుండునే.

ఇప్పుడాధర్మజుడు వారణజేసినను నేనాసైంధవుని బరిమార్చి యరవింద పలికినట్లు దుస్సలకు వైధవ్యదుఃఖము గలిగించెదను.

కృష్ణు—అమ్మాయీ! ఇకసైంధవుని భూమిమీద లేనివానిగా దలంచి సుఖంబున నుండుము. అర్జునా! సేనాధిపతియైన భీష్ముడు కూలుటచే మరల సేనాధిపత్యము నెవని కొసంగుదురో మనము తెలిసికొనవలసియున్నది. పోవుదము. రమ్ము.

అర్జు—బావా! కర్ణద్రోణులలో నెవ్వనినో నిలుపుదురు. తెలిసికొందము. రమ్ము.

(అందరునిష్క్రమింతురు.)

ఓం

# పద్మవ్యూహనాటకము

## (అభిమన్యు.)

---

### ద్వితీయాంకము.

రంగము: కౌరవస్కంధావారము.

[శకుని దుర్యోధనులు ప్రవేశించెదరు.]

శకు—దుర్యోధనా! నన్నెక్కడి కీలాగున గొంపోవుచున్నావు?

దుర్యో—మామా! నీతో నొక రహస్యము మాట్లాడదలచి యిక్కడికే తోడితెచ్చితిని.

శకు—ఇందెవ్వరును లేరు. రహస్య మేదో చెప్పుము.

దుర్యో—చెప్పుటకేమియున్నది? సేనాధిపత్యమును గుఱించి నాకేమియు బాలుపోక నీతో నాలోచించుటకై కొనివచ్చితిని.

శా. భారద్వాజుడు పూజ్యుడున్ గురువు ది ♦ వ్య శ్రేణికిన్ దుర్జయుం
డీరాధేయుడు ప్రాణపంచకము నా ♦ కై పోర నర్పించు దో
స్సారుం డిద్దఱు దుల్యులే యయిన నీ ♦ శౌర్యాబ్ధులం దేని నే
నారాజ్యంబున నిల్ప నెవ్వనిమదిన్ ♦ మాత్సర్యము ల్పుట్టునో.

అని యాలోచించుచున్నాను.

శకు—భాగినేయా! నీవింకను పెడతోవనుబట్టియే నడచుచుంటివా?

ఉ. అంతటివాడు శాత్రవల ♦ యాంతకుడన్న సుకీర్తి గన్నయా
శంతనసూతి యర్జున ని ♦ శాతశిలీముఖపంక్తిచేత బ్రా

శాంతదశ న్ననంగ విజ ♦ యాగ్నిని నింకను సంగరక్రియా
క్రాంతసువృష్టి నార్పుటకు ♦ గా మదినెంచితె యోసుయోధనా ?

దుర్యో—మామా! నన్నెంత యవినీతునిగా దలంచితివోయి? సంగ్రామము సేయుగ నొక భీష్ముడు కూలినంతమాత్రమునం జేసి పిఱికి వడి సంధిచేసికొందు ననుకొందువా ?

శకు—ఐస్సు (చేయి క్రిందగొట్టి) ఆ పాడుసంధిమాట యెవడు తల పెట్టినాడు ? నే నన్నది యదికాదు.

దుర్యో—రణముగాక సంధియుగాక మఱేది ? బుద్ధి విశేషంబున నీవు ఘనుడవు. తృతీయమార్గ మేదో చెప్పుమా ?

శకు—తృతీయమార్గముకాదు. ప్రథమ మార్గమే!

దుర్యో—అదెట్లు ?

శకు—ప్రథమమున ద్యూతమువలన గదా పాండవరాజ్యము నొడిచికొంటిమి ?

దుర్యో—అది యీ సంగ్రామ మధ్యమున నెట్లు పొసగును ?

శకు—సంగ్రామ మగుగాక, దాని తాత మఱియొకటి యగుగాక. యుధిష్ఠిరు డొంటిపాటున లభించెనేని నీవు కోరినచో నాత డిప్పుడై నను వెనుదీయడు. ద్యూతధర్మము నెఱుగ డనుకొంటివా ?

దుర్యో—అదియే కష్టసాధ్యము.

ఉ. పెనుగద చేతబట్టుకొని ♦ భీముడు, గాండివధన్వి శ్వేతవా
హనుడును సాత్యకిప్రభృతు ♦ లందఱు జుట్టును ముట్టియుండగా
రణమున ధర్మరాజు నుక ♦ రంబుగ బాచికలాడవచ్చునే
మన కెటు పిల్వనో నతడు ♦ మచ్చరము న్విడనాడి వచ్చునే?

శకు—భాగినేయా! అందుల కొక మంచి యుపాయమున్నది. ఏమందువా ? ప్రస్తుతము సేనాధిపతిత్వ మెవ్వరికొసంగుదునా యని నీవు తొట్రుపడుచున్నావు. కావున,

ఉ. ఎవ్వఁడు ధర్మజుం డరణమం ♦ హీస్థలి బట్టుచు నీకొసంగునో
అవ్విలుకాఁడె సైన్యముల ♦ యందధిపుండయి పూజనొందు వా
డెవ్వఁడొ! తెల్పుఁడంచు వచి ♦ యింపుము దీక్షను సంశయంబునీ
వవ్వల ద్యూతమాడుటకు ♦ నై పిలువందగు బాండవాగ్రజున్.

దుర్యో—ఔనౌను. చక్కనియుపాయమును జెప్పితివి. ఇందువలన ద్రోణకర్ణులతో మనకు నిష్ఠురము రానేరదు. కాని అపుడు పిలిచిన మరల జూదమునకు వచ్చునని తోఁచదు.

శకుని—ఓయీ వెఱ్ఱివాఁడ! ద్యూతాభిలాషి యెప్పుడును యెట్టి విషమ వేళనైనను జూదమున వెనుదీయఁడు. అందు ధర్మజుఁడు పాచికల పేరు దలఁచిన జెవిగోసికొనును.

దుర్యో—అటులైన సరియే. సభాభవనమునకు బోయి సేనాధిపత్య నిర్ణయము సేయుదము రమ్ము. (ఇద్దఱు నిష్క్రమించెదరు.)

—— ——

రంగము :—సభావటకుటీరము.

—— ——

[కృపాశ్వత్థాములు దుశ్శాసనసైంధవులు ప్రవేశించెదరు]

దుశ్శా—బావా! జయద్రథ! మామయన్న యింకను రాలేదు. మామ యుగంబఁమటలేదు వా రెందరిగి యుందురో కదా!

సైంధ—అరుగో వచ్చుచున్నారు.

[శకుని దుర్యోధనులు ప్రవేశించెదరు]

దుర్యో—తమ్ముఁడా! దుశ్శాసన! రాధేయుఁడు రాలేదా!

దుశ్శా—రాలేదు.

అశ్వ—మామా! శారద్వత! ఈరాజునకు రాధేయుడనిన నెంత ప్రేమయో చూచితివా! (అని రహస్యముగ బలుకును.)

కృపా—అబ్బాయీ ! నీవావిషయమై శంకింపకుము. రాదగినవాడ
గుటచే నట్లు పలికినాడు.

[కర్ణుడు ప్రవేశించును.]

దుర్యో—(ఎదురేగి) మిత్రమా ! ఏమి యింతయాలస్యము జేసితివి.

కర్ణ—దుర్యోధనమహారాజా ! కురుకుల పూజ్యుడునుభారతసింహుడు
నైన భీష్ముని దర్శింపబోయితిని.

దుర్యో—ఆమహాత్ముని ఆజ్ఞ యేమని ?

కర్ణ—ఎరుగవా ! ఆయన హృదయము !

చ. అనవరతంబు మీగృహము ♦ నందు భుజించుట పాండుపుత్రుల
న్నను మది ప్రేమ జూచుటయు ♦ నారసియుంటివి కావె ! కాటికిం
జనుటకు సిద్ధమైనది ♦ సంధియె ! సంధియొనర్ప మీకు మే
లనుచు వచించె నీహృదయ ♦ మందెదియిష్టమొయట్లుసేయుమీ.

దుర్యో—మిత్రమా ! నాహృదయ మెఱింగియు నీ వట్లు పలికెదవా.

గీ. కురుకులము నాశనస్థితి ♦ గొఱలుగాక
యినుడు చరమాంశయందు దుద ♦ యించుగాక
నా శరీరమునందు బ్రా ♦ ణంబులుండు
దాక సంధి యనెడుమాట ♦ దలపరాదు.

కర్ణ—బళి ! బళి ! అదియే నాయుద్దేశము.

అశ్వ—[రహస్యముగ] మామా ! యీ తుంటరి వాక్యములకును
దుష్టుని సమ్మతికిని సరిపోయినది.

కృపా—ద్రోణాయనీ ! మనకెందుకు ? కురుకులాబ్ధి విజయబాడ బా
గ్నిచే క్షీణము కావలసిన విధినిర్ణయమును మనము మాన్ప
గలుగుదుమా !

అశ్వ—రారాజా ! భీష్ముని సత్యవాక్యములను నీసూతపుత్రుడు సంధి
గుణముగాబోల్చినాడన్న యభిమానము నీకు సుంతయులేదే.

నీ కులవృద్ధుని, పూజ్యుని అట్లు తృణీకరించిన నీకు సమ్మతమే కదా !

దుర్యో—ఆచార్యపుత్రా ! కర్ణుని వాక్యము యదార్థము. అట్లుకాకున్న బాండవులతో నివుడు సంధిచేసికొనుట యుత్తమమా ?

కర్ణు—అశ్వత్థామా ! ఆ సంధిగుణ మొక్క భీష్మునకే కాదు. నీకును నీతండ్రికిని గూడ గలదు.

చ. అనుదినముఁ గ్ సుభోజనము ♦ లందుచు నీవును నీదుతండ్రియున్
ఘనులు పృథాకుమారులని ♦ కర్ణకఠోరముగా నుతింత్రు భీ
ష్మునివలె మీరు గూడ గురు ♦ శూరుని పక్షము పల్కుచుండ నే
చెనటియు శత్రుగీర్తనము ♦ సేయునె రక్షకు నిందసేయునే ?

అశ్వ—ఓరీ ! సూతాపసద ! ఏమి ప్రేలితివి ?

ఉ. నీవలె నిచ్చ కాల్వలికి ♦ నీచునిపోలిక నీ కురుక్షమా
భూవిభువంశ మార్చుటకు ♦ బుద్ధిదలంపగలేదు సత్యవాక్
శ్రీ వెలయంగ బల్కుదుము ♦ చేటు నెఱింగియు గంగద్రోయగా
నేవిధి సమ్మతింతురు మ ♦ నీషిను లూరక ప్రేలబోకుమా.

## 11 అనుబంధము.

కర్ణు—ఓరీ ! యుక్తాయుక్త వివేకశూన్య బ్రాహ్మణబ్రువుడ !

సీ. ఇంద్రుండవే నీవు ♦ చంద్రుడ వంచు మి
న్నంట నుతింప బ్రా ♦ హ్మణుడ గాను
తమభోజనంబె ప్ర ♦ ధానంబుగా జేరి
కొంప దీయగ విప్ర ♦ కులుడ గాను
అటువోవమికు మే ♦ లౌనని పెనుగోత
బడద్రోయుటకును పా ♦ రుడను గాను
సర్వంసహాధీశ ♦ సత్కీర్తిమాప చం
దనశాఖనున్న ప ♦ న్నగుడ గాను

గీ. వీరపురుషుడ శౌర్య వి ♦ స్తారబలుడ
ఖడ్గమున శాత్రవుల గెల్చి ♦ కదనజయము
గాంచి రారాజుకీర్తిము ♦ క్తామణులను
దిక్కులను దోరణాల్గట్టు ♦ ధీరవరుడ.

అశ్వ—ఓరోరీ! నీచకులసంభవ! ఏమిరా! నీకింత బ్రహ్మద్వేషము!

సీ. సర్వజీవుల సృష్టి ♦ సలుపుచుండిన పితా
మహుడు పుణ్యుండు బ్రా ♦ హ్మణుడు కాడె
వేదముల్ ముఖమున ♦ వెడలించి సర్వ ధ
ర్మముల నేర్పినది బ్రాహ్మణుడు కాడె
తపముచే ధారుణీ ♦ తలము గైకొని కీర్తి
నలరు కశ్యపుడు బ్రా ♦ హ్మణుడు కాడె
నరనాథకులముచే ♦ ధరణి నేలించిన
మహితసద్యశులు బ్రా ♦ హ్మణులు కారె

గీ. సకలరాజన్యులకు ధను ♦ శ్శాస్త్రభిక్ష
నిడిన నాజనకుడు బ్రాహ్మ ♦ ణుడుగాడె
బ్రాహ్మణుడు లేని స్వాతంత్ర్య ♦ రాజ్యమేది
కూళ! యిట్లన్న నీ నాల్క ♦ గోయవలదె?

(అనికత్తిదూసి కర్ణునిమీదికి బోవును.)

కృపు—(పట్టుకొని) కుఱ్ఱా! తాళుము. శాంతింపుము.

దుర్యో—(కర్ణునిపట్టుకొని) రాధేయా! శాంతింపుము.

కర్ణు—రారాజా! ఏల నను వారించెదవు? ఈకుక్షింభరుని దుదముట్టిం
చి నీకు బట్టిన బ్రహ్మరక్షస్సును వదలించి సుఖపెట్టుదును.

కృపు—రాధేయా! ఉన్నతకులుల స్నేహవిభవము గలిగియు నీ నీచ
జాతిలక్షణము పోనిచ్చుకొన్నవాడవు కావు.

సీ. విజ్ఞానజీవన ♦ విభవం బొసగి మాన
వమహీరుహము బ్రోచు ♦ బ్రాహ్మణుండు
అవనీభరంబోర్చు ♦ నధికశక్తిని రాజ
వరులకు సమకూర్చు ♦ బ్రాహ్మణుండు
దారిద్ర్యతమసంబు ♦ ధ్వంసంబు జేసి యై
శ్వర్యం బొసంగును ♦ బ్రాహ్మణుండు
ఆధ్యాత్మికపుశక్తి ♦ నడరించి సస్యముల్
ఫలియింప జేయును ♦ బ్రాహ్మణుండు
గీ. అట్టి యుత్కృష్టమైన బ్రా ♦ హ్మణ్యంబు మీద
ద్వేష మూనుట నీకె సం ♦ ధియనదగును
మహిని నన్నము పైని బ్రా ♦ హ్మణ్యంబు మీద
రోత గలవాడు బ్రతుకునే ♦ గోతబడక.

కర్ణ—శారద్వతా! చేతితో జేయలేని మీబోటివారు లిట్లు నోటితో మీలోమీరు పొగడుకొనుట స్వాభావికమే! ఇదిగో ఇప్పుడు తగినసమయ మాసన్నమయినది. మీ బ్రాహ్మణులెల్లరు నీకురు రాజునకు విజ్ఞానజీవనమే పోసెదరో అవనీభారమును వహింప నధికశక్తినే యొసంగుదురో దారిద్ర్యమునే ధ్వంసము సేతురో ఆధ్యాత్మికశక్తిచేత విజయమునే సమకూర్తురో తెలియగలదు.

దుశ్శా—ఓయీ! వస్తువు నిర్దుష్టమైన గామ్యములు కరతలామలకము లగుటకు సందియములేదు.

దుర్యో—ఆచార్యా! ఇక మీ వాగ్వాదమును గట్టిపెట్టుడు. దుశ్శాసనా! నీవు పోయి కుంభసంభవులను దోడ్కొనిరమ్ము.

దుశ్శా—మంచిది. (నిష్క్రమించును.)

దుర్యో—రాధేయా! ఇపుడు సేనాధిపతిత్వము విషయమై ఆలోచింప వలసియున్నది.

కర్ణు—ఆలోచించుట కేమున్నది. రారాజా!

ఆ. ఆత్మశక్తిచేత ♦ నఖిలకార్యంబుల
దీర్చునట్టి ధాత్రి ♦ దేవులైన
కృపుడు ద్రోణసుతుడు ♦ విపులరాజుల కెల్ల
గురువు ద్రోణు డుండ ♦ గొదువ యేల?

అశ్వ—ఔను. ఈవిషయ సమయంబున భారద్వాజుడే ఆశత్రుసేనా సాగరమున కష్టపడవలయును గాని నీ వేమిచేయగలవు?

దుర్యో—ఆచార్యపుత్రా! నామనవివిని కర్ణునితో మంతనమాడకుము.

[ద్రోణుడు, దుశ్శాసనుడు, ప్రవేశించెదరు.]

ద్రోణు—రారాజా! ఇదేవచ్చితిని. భవితవ్యమేదో యెఱింగింపుము.

దుర్యో—ఆచార్యా! భీష్మాగ్ని చల్లారిన వెనుక సేనాసామ్రాజ్యము విషయమయి యాలోచింపవలయును గదా!

ద్రోణు—[కర్ణాశ్వత్థామలనుజూపుచు] కౌరవాగ్రజా? వీరియాకార ములు కోపపరీతములయినటు లగపడుచున్నవి. వాగ్వాదమేమ యిన జరిగి యుండెనా?

దుర్యో—చిత్తము. సహజధూర్తుల హృదయములు మీ రెరుంగనివి కావు.

ద్రోణు—ఓహో! ఆలాగునా! అటులయిన దద్విమర్శన మీ విషమ సమయమున జర్చించు టనుచితము. సేనాపతిత్వము విషయ మయి నీ యభిప్రాయమేమి?

దుర్యో—ఇదిగో! సభ్యులారా! నామాట నాలింపుడు.

గీ. మనబలంబున నెవడు ధ ♦ ర్మజుని బట్టి
ప్రాణములతోడ నాకు న ♦ ర్పణము సేతు
ననుచు శపథంబుసేయు నా ♦ తనికి నేను
సర్వసేనాధిపత్యంబు ♦ సంఘటింతు.

ద్రోణు—ఇది యుక్తము.

దుర్యో—అంగరాజా! ఏమనియెదవు?

కర్ణు—కౌరవేంద్రా! నన్నే యడిగెద వేల!

సీ. బ్రహ్మవక్త్రమునుండి ♦ ప్రభవించి నృపుల ర
క్షించెడు బ్రాహ్మ్యదే ♦ శికుడుకలుగ
అఖిలరాణ్మణులకు ♦ నవనీతలము గూర్చు
భవ్యుడు కుంభసం ♦ భవుడు కలుగ
ఆధ్యాత్మశక్తిచే ♦ నఖిలరాజులకును
విభవము ల్గూర్చుకో ♦ విదుడు కలుగ
మానవనగము వి ♦ జ్ఞాన జీవనమున
బాలించు నీపుణ్య ♦ శీలు డుండ

గీ. నీచకులుడగు కర్ణుడా ♦ నీదుసేన
కాధిపత్యము గొనుట మ ♦ హామహీశ?
యుండుగాక నాయెడ ప్రేమ ♦ మొండు నీకు
బయలు పఱుపకుమయ్య యి ♦ ప్పట్ల నీవు.

ద్రోణు—(తనలో) ఈకర్ణుని వాచాటత్వముమాయశ్వత్థామతోనైన సంవాదము వలన జనించిన దని తలంచెదను. సరే అట్లేయగు గాక. (ప్రకాశముగ) రాధేయా! ఔను. నీవన్నది సత్యమే. శిర సుండగా మోకాలికి బూజనేతురా! కావున రారాజు ప్రతి నను నేనే సెల్లించెదను. దుర్యోధనమహారాజా! పాండవాగ్రజు నావిధంబుగ నీకు బట్టి యిచ్చిన నీ వేమి నేయుదువో చెప్పుమా?

దుర్యో—ఆచార్యవర్యా! మీసందేహము నాకు దెలిసినది. అట్టివానిని బలవంతంబుగ జంపునంతటి మూర్ఖుడను గాను. ఒకవేళఅటులే చేసినచో—

చ. కవలకరంబుల న్నిశిత ♦ కాండపరంపర లేదె! క్రీడిగాం
డివశరవహ్ని లేదె కర ♦ టింబలె భీముడు లేడె మమ్ము నా
హావమున ద్రుంప ధర్మసు ♦ తు డారిన యంతనె గొడ్డువోయెనే!
యెవి యెటులైన మమ్ము వధి ♦ యింపడె! కృష్ణుడు చక్రధారచేన్.

కావున నేనట్లు సేయను.

ద్రోణు—(తనలో) ఈత డాయుధిష్ఠిరుని శకుని ప్రోత్సాహమునం జేసి మరల జూదమాడి యోడించి సర్వరాజ్యము స్థిరముగా నోడిచి కొనుటకు గాబోలు నిట్లు కోరుచున్నాడు. (ప్ర) దుర్యోధనా! అటులైన వినుము.

చ. విజయుడు భీముడు న్మఱియు ♦ విశ్రుత బాహుబలాఢ్యు లెల్లరుఁ
గజిబిజియై పెనంగినను ♦ కాలుడు రుద్రుడు వచ్చి పోరినన్
భుజముల విక్రమస్ఫురణ ♦ బొల్చి రణంబున వారి గెల్చి ధ
ర్మజుగొని తెచ్చియిచ్చెదను ♦ ప్రాణముతో వినుమయ్య నానుడుల్.

దుర్యో—మహాప్రసాదము. ఆచార్యోత్తమా! నిన్నిదే సేనాసామ్రాజ్యమునకు పట్టాభిషేకము చేసెద. రారమ్ము.

(అందఱు నిష్క్రమించెదరు.)

ఓం

# పద్మవ్యూహ నాటకము

(అభిమన్యు.)

---

## తృతీయాంకము.

రంగము:—శయనశిబిరము.

[శయ్యాగతుడై యభిమన్యుడు ప్రవేశము.]

అభి—(మెల్లగ లేచి నిట్టూరుపు విడిచి) ఇదియేమిచిత్రము చెప్పుమా! కడు మాయగ నున్నదే!

సీ. సమర మేరీతిగా ♦ జరుగుచున్నదో యంచు
జింతింప నిదుర కా ♦ సింత లేక
పరిపరివిధముల ♦ భావించు చున్నంత
గనుమూతవడి యొక్క ♦ కలను గంటి
భానుబింబము తూటు ♦ వడినట్లుగా దోచె
నందు నే జొచ్చిన ♦ యట్ల యయ్యె
నటమీద శస్త్రాస్త్ర ♦ హస్తులచే నొప్పు
స్వర్గంబు జేరిన ♦ సరణి గంటి

గీ. అట్టి దివ్యలోకంబున ♦ నచ్చరలను
గలసి కేళీవినోదంబు ♦ గా నటించి
నట్లు పొడకట్టు నిది స్వప్న ♦ మా! నిజంబ!
అబ్బురం బిట్టికల నెన్న ♦ డైన గనను.

దీనిఫలము నెవ్వరి నడుగుదును! ఎవరి నడిగిన నేమి చెప్పెదరో కదా! ఇందలి శుభాశుభములను నేను నిర్ణయింపజాలకున్నాను. ఆహా! దుర్విధీ! ఏమిసేయ దలంచితివో కదా! హా పరమేష్టి!

(12) అనుబంధము.

చ. అనవరతంబు ధర్మపథ ♦ మందు జరించెడు మాకు సంగరం
బున విజయంబు గూర్చెదవొ ♦ ముష్కరులన్ వధియించినట్లుసం
హననముసేతువో యెఱుగ ♦ మక్కటా! యీ కల చెడ్డదైన ధ
ర్మనిరత నొప్ప మాకు నిది ♦ మంచిదిగాఁ దృటిలోనమార్పుమీ.

"యతోధర్మ స్తతోజయ" మ్మను నార్యోక్తిని సార్థకము జేయుము. పరమేశ్వరా! నీవు దుష్టులను సంహరింప నవతరించి శిష్టులను సంరక్షింతువని యందురు. దానిని స్థిరపఱచుకొనుము. ఈ స్వప్నముచేత నా యంతరాత్మ యేమికారణముననో కలతపడినది. నా చింతను బాపుము. మాకు మేలును సూచింపుము. (ఆలోచించి) సంగరమున నా జనకుల కేమైన యుపాయము సంభవింప లేదు కదా! (యోజించి) అట్లు జరిగియుండిన నాకిట్టిస్వప్నము రాదు. నేనే సూర్యమండలమును భేదించుకొని వీరులున్న దివ్యలోకమును జేరినట్లు కల గనుటచే నాకే యీకీడును సూచించుచున్నది. (తలపంకించి) కానిమ్ము! నాకిబెదరేల? కానున్నది కాకమానదు. ఈశ్వరవిలాసమును మాన్ప నా వశము కాదుగదా! అయినను,

చ. సమరవిచార మొక్కయెడ ♦ సందడి సేయుచునుండ నాత్మలో
విమతుల ద్రుంపబోవుటకు ♦ వీ లొకయింతయు లేక చేతిగా
యమునకు సాక్కియుంటిని గ ♦ దా! యని నిద్దురలేని నాకు స్వ
ప్నము లిటువచ్చుచుండుటలు ♦ నైజము ధారుణి నెట్టివారికిన్.

కావున నేనిందులకై తొందరపడరాదు. నామనోగత విచారముసుంత

యుత్తర యెఱింగిన నబలయు గర్భవతియగుటచేత మఱింత బెంగగొనును కావున ధైర్యమునే యవలంబించెదను.

ఉత్తర—(ప్రవేశించి) నాథా! కూర్చునేయున్నవా రింకను నిద్దుర పట్టనే లేదా!

అభి—ప్రాణేశ్వరీ! ఇది నిద్దురపట్టుసమయమా!

సీ. మనభోజ్యమైన సా ♦ మ్రాజ్యంబు సర్వమ్ము
పరులచే హరియింప ♦ బడినయపుడు
వీరపత్నియు నయ్య ♦ క్రూరులచేత గ్రా
పదివేణిగొని యీడ్వ ♦ బడినయపుడు
అయ్యలు బంధువు ♦ లందఱు రిపులతో
రాజ్యంబునకును బో ♦ రాడునపుడు
సరివారితోడ సం ♦ గరముసేయక వుండు
మిషచేత శయ్యపై ♦ మెలగునపుడు

గీ. దుర్భరంబైన చింతచే ♦ దొలుత నాకు
నిదుర యేగతివచ్చునో ♦ నీరజాక్షి
గాయ మయ్యెనటంచు సం ♦ గ్రామమునకు
రావలదటన్న యాజ్ఞ భా ♦ రంబు గాదె.

ఉత్త—జీవితేశ్వరా! అటులైనగాయమింకను మానలేదన్నమాటయే!

అభి—మానకపోలేదు. కాని నాయందలి ప్రేమచేతను నయ్యలురావలదని యాజ్ఞాశృంఖములచే గట్టి నన్నీ శిబిరమునుంచి పోయినారు. ఇదేచూడుమా! బాణములను జక్కగ బట్టుకొనుటకు వీలుగానా వ్రేళ్లెట్లువంగుచున్నవో. (వ్రేళ్లనాడించిచూపును)

ఉత్త—(మగని వ్రేళ్లను బట్టుకొనిచూచి) అదిగో! మీ వ్రేళ్లను నేను పట్టుకొనగనే మీరు కొంచెము గనుబొమ్మల విఱుచుటచేత నొప్పియింకను తగ్గలేదని ధ్రువమగుచున్నది. కావున రేపటిదిన

మున దాళితి రేని యావల రణక్రీడ సలుపవచ్చును.

అభి—ఔను! మగనిపై మగువల కట్టి ప్రేమయుండుట సహజమగు టచే నించుక తుమ్మినను యేదో యని జడియుచుందురు కాని, ప్రియురాలా!

చ. తలపగరాని ద్యూతవిధి ♦ దంమ్రులరాజ్యము నాక్రమింప నా
ఖలులను గీటడంచినని ♦ గాక సుఖంబుగ నిద్రవచ్చు నే
కలికిరో! మేన రక్తములు ♦ కాల్వలుగట్టునుగాక, కాళ్లు సే
తులు దెగుగాక శాత్రవుల ♦ ద్రుంచుటొచచ్చుటో యేదో కావలె౯.

ఉత్త—మనోహరా! మీతండ్రిగారు నాకు దొల్లి విద్యావిషయధర్మ ములను జెప్పునా డెట్టివాడును యేకార్యమునైన ద్వరపడి చేయరాదని చెప్పియున్నారు. కావున మీరు త్వరపడి పిత రులయాజ్ఞ లేక సమరమునకుబోవరాదు. అంతియేగాక,

చ. వినుడల రాహుకేతులు ర ♦ వి౯ దుహినాంశుని బల్మి నాక్రమిం
చిన హారియించుకోగలిగె ♦ నే! పిశితాశను లాక్రమింపగా
రణమున వారిద్రుంచి నిజ ♦ రాజ్యము దివ్యులు గొన్నరీతి మీ
రును రిపులన్వధించుచు సి ♦ రుల్గొని సౌఖ్యముగాంతురెంతయు౯.

అభి—ఓనిర్మలప్రభావా! నీమృదుమధురవాక్యములు మా కాశీర్వ చనములగుగాక. మాకు మేలును సంఘటించిన నీకు నొక ముద్దు బహుమానముగ నీయవలసినదే కాని, యీవిషమ స్థితియందు నాహృదయము చెదరియుండుటచే నీయలేని నా యపచారమును మన్నింతువుగాక.

ఉత్త—నాథా! నాహృదయము చెదరినదని యనుటచే నాకు మర ల జ్ఞప్తికివచ్చినది. నిన్నటిరాత్రి నాకొక దుస్స్వప్నము వచ్చి నది. (అని కన్నుల నీరిడికొనును.)

అభి—భీరురాలా! భయపడక అదేదో చెప్పుమా?

ఉత్త—ప్రాణేశ్వరా ! ఏమని చెప్పుదును.

చ. ఇరువుర మొక్క-యున్నత గి ♦ రీంద్ర శిఖాస్థలిఁ దెల్లరాతిపై
సరసము లాడుచుండ రభ ♦ సంబున నిర్ఝరమధ్య బుట్టి దు
ర్భరమగు ధూమరాశి మిము ♦ గ్రమ్మినయట్లుగ దోఁచె నంత నే
నఱచుచు నాధ ! నాధ ! యన ♦ నాపొగనుండి సుధాంశుబింబమం
బరమున కేగి క్రమ్మఱఁ జి ♦ వాలున నాయుదరంబు జొచ్చెగా.

అదిమొదలు చింతాకులితస్వాంతనై వచ్చి మిమ్ముల గాంచగనే మీ మోమునందలి విచారమును, మీగాయమును జూచి చెప్పమరచితిని. దీనిఫలమేదో చెప్పి నాచింత మాన్పుడు.

అభి—(తలవంచి ఆలోచించును.)

ఉత్త—అదేమి నాథా ! అట్లు చింతించుచున్నారు. ఇయ్యది నిజముగ దుస్స్వప్నమేనా యేమి ?

అభి—దేవి ! మఱేమియు లేదు. నిజముగ నాయంశమే నీగర్భస్థశిశువు సుమాఅని భగవంతుడు నీకు దెలుపుటకై యట్టిస్వప్నమును గలిగించినాడు. కాని కీడేమియు లేదు. నాకు గొంచెము దాహమగుచున్నది. పానీయమును దెచ్చియిమ్మా.

ఉత్త—మంచిది. (నిష్క్రమించును.)

అభి—(తనలో) నాకెట్టి దుస్స్వప్నము వచ్చినదో దానికను గుణ్యముగ నీమెకును దుస్స్వప్నము వచ్చినది. హా సర్వేశ్వరా ! మమ్ముద్ధరించు భారము నీది. ధర్మరతులకు కీడే చేసెదవో మేలే చేసెదవో ?

ఉత్త—(ప్రవేశించి) నాథా ఇదె ద్రాక్షారసము. పిపాసను దీర్చుకొనుడు.

అభి—(స్వీకరించి త్రాగును.)

ఉత్త—నాథా ! దాహము తీరినదా ?

అభి—నా దాహము తీఱినది. నీవించుక నిద్దురబొమ్ము.

ఉత్త—ఆర్యా ! స్వప్నఫలమును గుఱించి నామనస్సందేహము తీరలేదు.

అభి—అట్లు సందియ మందకుము. నా తేజము దివ్యరసమును ద్రాగి వచ్చి చంద్రునివలె జల్లనై నీయుదరమును జొచ్చుటచే నీకు జనించెడు మగశిశువు దయారసము కలవాడై మిగుల ప్రఖ్యాతి వడయునని తెలుపుచున్నది. నీవు సంతోషింపుము.

ఉత్త—నాకీసమయమున సంతోష మెట్లుకలుగును ?

అభి—ఔను. నీకు సంతోష మెట్లొదవును ?

సీ. నెల దప్పె నాదుకో ♦ డల కని మాయమ్మ
విరుల నీవేణి గు ♦ ప్పింపలేదు
వేవిళ్లొదవె నంచు ♦ వేడుకతో నీవు
కోరినవాటి జే ♦ కూర్పలేదు
వండించి బహువిధ ♦ భక్ష్యభోజ్యంబుల
నెంతయు నూడిద ♦ లీయలేదు
సీమంత మనుచును ♦ చేడెల రావించి
చెలగి యుత్సవముల ♦ జేయలేదు

గీ. బాండవస్నుషవయ్యు నీ ♦ పట్టునందు
ముద్దుముచ్చటలను నీవు ♦ మురియలేదు
కలిగియును సిరి గోల్పోయి ♦ కటికబీద
లైన మాకోడలికి మోద ♦ మందు టెట్లు ?

ఉత్త—ప్రాణేశ్వరా ! నేనందులకై సుంతయు విచారించుట లేదు. మాయత్త సుభద్రాదేవిగారును దీనినే తలంచి విచారపడు చుందురు. ఈ విషమస్థితిలో మీకు జయము కలుగుటయే

నాకు ముద్దుముచ్చటయు గాని సూడిదలుమహోత్సవములు నాకిచ్చగించునా ?

అభి—దేవీ ! మా తల్లి అందునుగురించి నీతో యేమనినది ?

ఉత్త—ఆమె మిమ్మును గర్భమందున దాల్చినపుడు మా మామగారామెకోర్కె యేదియని యడిగి దానినెల్ల సమకూర్చి ప్రియము జేయువారట ? ఒకనాడామె పద్మవ్యూహమన నెట్లుండునో తెలుపవలెనని కోరగా ద్వారకకు దోడ్కొనిపోయి యాదవులచే బద్మవ్యూహమును బన్నించి దానిని జించుమార్గమామెకు జెప్పి యామెచే నాతమ్ము మొగ్గరమును భేదింపజేసెనట. నాకేముచ్చటయు దీఱలేని వ్యధచే బలుమాఱు నా సమక్షమున పలుకుచుండునది.

అభి—ఓహో ! అలాగునా ! నేను పద్మవ్యూహమును భేదించుమార్గమును మాతండ్రి చెప్పెనో మాయమ్మ చెప్పెనో కాని, వినినట్లుబాగుగ జ్ఞాపకమున్నది.

[తెరలో] బాబూ ! కొలకున సురటివైచు దాసినిగూడ దిగద్రొక్కి అమ్మ సుభద్రాదేవిగారిటు వచ్చుచున్నారు.

ఉత్త—(దిగ్గున లేచును.)

అభి—దేవీ ! నీవుపోయి అమ్మగారి నిటకు దోడ్కొనిరమ్ము.

సుభద్ర—(ప్రవేశించి) వత్సా ! యీవిపరీతవార్తవింటివా !

అభి—అమ్మా ! వేగజెప్పవమ్మా ! యేమది?

సుభ—నాయనా ! ఏమని చెప్పెదను.

చ. ధరణిని నాల్గుదిక్కుల బ్ర ♦ తాపముచేత జయించినట్టి సో
దరుల జెలంగు నీదు పెద ♦ తండ్రి యమాయకుడైన యాయుధి
ష్ఠిరమహరాజు ధర్మగుణ ♦ జీవను డాశ్రితవత్సలుండు సం
గరమున నొంటి బట్టుపడి ♦ కాఱియనొందెడునంట వింటివే ?

అభి—(శయ్యనుండి త్వరలో లేచి) ఆ! ఏమీ! సుమిత్రా! చాపము! చాపము! (ఆకసమువంకజూచుచు) ఓరోరి కౌరవసేనానులారా!

చ. పిడు గొడిగట్టుకొంటయును ♦ భీముని వహ్నివిలోచనంబు ము
ద్దిడుటయు గాలకూటరస ♦ మెంతయు త్రాగుటయుఁ క్షుధార్తి బె
ల్లడరు మృగేంద్రుదంష్ట్రియుఁగ ♦ మట్టిటు లూచుటగాదెయొంటిగ
న్పడిన యుధిష్ఠిరున్ జెనకి ♦ పట్టుట పార్థసుతుండు లేడెకో.

13 అనుబంధము.

ఉత్త—అక్కటా! సర్వలోకపూజ్యుఁడు శత్రువులచే జిక్కెనా! ఇంకేమిగతి దైవమా!

అభి—ప్రియురాలా! నీవువిచారింపకుము. ఆమహాత్మునకట్టి దురవస్థ రానేరదు. మాయమ్మ యేదో పొరబాటుగ వినియుండును.

ఉ. దంతిసహస్రభూరిబల ♦ ధాముఁడు నా చినపెద్దతండ్రి దు
ర్దాంతపరాక్రమంబున ♦ సురారుల గెల్చినవాఁడు తండ్రి, కా
లాంతకుఁడైన గెల్వగల ♦ యట్టికవల్ చినతండ్రు లుండగా
నెంతటివారుకౌరవు ల ♦ హీనబలుఁ బెదతండ్రి బట్టగన్.

సుభ—బిడ్డా! నీవనినమాటనిజమే! కాని నేను పొరబాటుగ వినలేదు. ఆమహాత్ముని బట్టిన మాట సత్యమేయని చారుఁడు చెప్పియున్నాఁడు.

అభి—ఏమని చెప్పెను?

సుభ—నిన్నటిదినంబున జరిగిన సమరవార్తలు నీవు వినలేదు. చెప్పెద వినుము.

శా. ఆరీతిఁ శరతల్పశాయి యయి భీ ♦ ష్మాచార్యుఁ డుండంగ దు
ర్వారున్ ధర్మజు బట్టియిచ్చుటకునై ♦ పంతంబునుంపట్ట నా
భారద్వాజున కీయగాబడియె గ ♦ ర్వస్ఫూర్తిచే మించు సే
నారాజ్యాధిపతిత్వ మాహవమునన్ ♦ వాటిల్లె నీకష్టముల్.

అట్లుసేనాపతియైనను భారద్వాజుని దృష్టిపథంబుననున్న కర్ణుడు నీ తండ్రిచేత నోటువడి పరాభవింపబడినాడు. జగద్భయంకరంబగు సుప్రతీక దంతావళంబుతో గూడ భగదత్తుండు ప్రాణముల విడచినాడు. అందువలన దురభిమానము బట్టజాలక దుర్యోధనుండు ద్రోణాచార్యుని నీయధిపతిత్వ మింతిచేటు దెచ్చెనదనియు, యుధిష్ఠిరునిబట్టి యిచ్చెదనన్న శపథమును చెల్లింపలేదనియు నిష్ఠురోక్తు లాడినందుచేతనే పద్మవ్యూహమును బన్నిరట.

అభి—(నవ్వి) అమ్మా! తద్విధానభేదనక్రమము నెఱింగిన నీవే పద్మవ్యూహమన భయపడుచుంటివా?

ఉ. ఇందుల కింతవంత జను ♦ నే జనయిత్రిరో! రాక్షసావళి౯
ద్రుందగజేసి దివ్యుల క ♦ మందముదంబును సంఘటించి పౌ
రందర సింహపీఠికను ♦ రాజిలు నాజనకుండు లేడె? యీ
పందలమందల న్దఱిమి ♦ పద్మపు మొగ్గర మాజి జించగన్.

సుభ—కుఱ్ఱా! నీజనకుడే యిచ్చోటనున్ననాకీ సంశయమేల? ఆవిజయసింహు డెందున్న దపుపంతము సాగదని యెంచి త్రిగర్తపతియైన సుశర్మను ప్రేరేపించి ప్రత్యేకముగ నాతనిచే నాహ్వానించి సరస్వతీహ్రద ప్రాంతమునకు దోడుకొనిపోయెనట.

అభి—ఓహో! ఆలాగునా! సరేకాని,

మ. హరిచక్రంబును గాలుదండమును దే ♦ వాధీశు వజ్రంబు శం
కరు శూలంబును మించి శత్రుభయదో ♦ గ్రంబౌనటుల్ దైత్యశి
ల్పిరహీన్ జేసి యొసంగినట్టి గదతో ♦ భీముండు వెల్గొంద సం
గరరంగంబున బెద్దతండ్రి జెనకం ♦ గా నర్హులే కౌరవుల్?

సుభ—వత్సా! ఆదంతిసహస్రసత్త్వుని నాహ్వానించుకొని కళింగాంబష్ఠపౌండ్రక దేశాధీశ సంయుక్తుడైన సుదక్షిణ మహీపాలుండు

మఱియొక ప్రదేశమున కెక్కడికో సమర మొనర్చుటకు గొంపోయినాడట.

అభి—ఓహో! ఇది మిక్కిలి తాంత్రికము. అటులైన అమ్మా!

చం. సరగ గురుం వధించుటకు ♦ జన్మముగాంచిన పార్షదుండు శ్రీ
హరి యనుజుండు సాత్యకియు, ♦ నగ్నియువాయువు గూడినట్లుసం
గరమున శాత్రవాటవుల ♦ గాల్చుకవల్కలుగంగ మాయుధి
ష్ఠిరు నెవడమ్మ! పట్టుటకు ♦ సిద్ధపడు న్మదిచింత మానుమా.

సుభ—నాయనా! వారందఱున్నారుకాని, ఫాలాక్షునివలె దేఱిచూడ నలవికాక భారద్వాజుండు తమ్మిమొగ్గరమునకు ముందుగ నిల్చి బాణాగ్నివర్షంబు గురిపించుచుండ నాతని శరానలము సహింపలేక మనవారలు—

సీ. కటకటా! ప్రళయ భా ♦ స్కరుడయ్యె నేడు ద్రో
ణాచార్యుడనుచు బె ♦ ల్లడలువారు
యీద్రోణశిఖినార్చ ♦ టెంతసేపా! పార్థు
డేయున్న ననుచు నూ ♦ హించువారు
తమ్మిమొగ్గరపు వా ♦ ర్తనుజెప్పి విజయు ర
ప్పించుడంచును పల ♦ వించువారు
గాయమేలేకున్న ♦ గవ్వడి సుతుడె దీ
నినిజించు రణములో ♦ ననెడువారు

గీ. యీవిధిని మనవారు ర ♦ ణేచ్ఛదక్కి
దావశిఖమధ్య గతమృగ ♦ తతులమాడ్కి
వనధిలో మున్గితలడిల్లు ♦ మనుజులట్లు
వెరగుపడి చూచుచున్నారు ♦ వీరులెల్ల.

అభి—అమ్మా! ఇదేమి వింతమాట చెప్పుచున్నావు! అజాతశత్రుడట్లు భయపడువాడు కాడే.

చ. నిజముగ గోపమే యెద జ ♦ నించినచో రణమందు నట్టి కుం
భజుల త్రినేత్రులం బ్రళయ ♦ భైరవులన్ బదివేలనైన ధ
ర్మజుడు లయాంతకాకృతి వి ♦ రాజిలి శస్త్రవమంటలొల్కి య
క్కజముగ గాల్చివైచి త్రిజ ♦ గంబులకు న్విపదంబు గొల్పడే.

సుభ—వత్సా! ఓ నామహాత్ము డట్టివాడు గనుకనే ఆవిధంబున అచ్చవడి నిలచిన యోధుల బురికొల్పుకొని యతిసాహసంబుగ నా ద్రోణుని దాకి విశిఖపరంపరలచే నాతని డీలువడంజేసెను. నిజముగ దాను శ్రమదీర్చుకొనుటకో లేక మనవారల నందు జొరనిచ్చి చిక్కుపెట్టుటకో యేమో కాని గురు డించుకసేపు విశ్రాంతిం గైకొనె. నాసమయంబున మీ పెదతండ్రిగారును తక్కిన యోధులును వ్యూహమును జించుకొని ప్రవేశించిరి.

అభి—అయ్యది గురుని కృత్రిమవ్యాపారమే.

సుభ—సందియమేమి! వారట్లుప్రవేశించగనే యాచార్యుండుక్కు మిగిలి యెదుటనున్న సైనికులకు జేయివీచి,

చ. కురుకులసేనలార! అది ♦ గో చనుదెంచెడు ధర్మసూతి ముం
దరుగకయుండ నడ్డుకొను ♦ డందరు వెన్కను నేను కోలలం
బఱపి జవంబుదూలిచి, చి ♦ వాలున బట్టియొసంగువాడ స
త్వరముగ గౌరవేంద్రునకు ♦ దప్పక నాదు ప్రతిజ్ఞ సెల్లగన్.

అభి—ఓ కపటస్వభావ బ్రాహ్మణుఁడా! అధర్మపక్షపాతీ! ఎంత పని చేసితివోయి!

చ. గురుడవు రెండుపక్షముల ♦ కుం దినుతిండియు మాకు వారికిన్
జెరిసగమే గదా! సమర ♦ సీమను ధర్మము గావకుండ ని
క్కరణి నధర్మ పక్షమును ♦ గైకొని ధర్మజు బట్టియీయ నీ
తరమె? కిరీటి సూనుని ప్ర ♦ తాపము నిన్నహించుపకుండునే?

## 14. అనుబంధము.

[తెరలో] ప్రతీహారీ! అభిమన్యుని నిలయమునకు సుభద్రాదేవి వచ్చినదా!

ఉత్తర—అదిగో! పూజ్యురాలు పాంచాలి వచ్చుచున్నట్లున్నది.

ద్రౌపతి—(ప్రవేశించి) బిడ్డా! నీ చేతిగాయము స్వస్థతపడినదా!

అభి—అమ్మా! స్వస్థతపడుటయేకాదు. భారద్వాజుని భండనమున బరిమార్చ మనుచున్నది.

ద్రౌప—చెల్లెలా! సుభద్రా! ఇదేమి అవివేకము? సమరవార్తలను చిరంజీవితో జెప్పివేసితివా?

సుభ—చెప్పక యేమిచేయుదును?

ద్రౌప—అక్కటా! ఎంత పనిచేసితివే! బాలునకు జెప్పక పద్మవ్యూహమును భేదించు రహస్యమెఱిగిన నిన్ను రథినిజేసినేను సారథినై సాత్యకి ప్రభృతులను దోడ్కొనిపోయి తమ్మిమొగ్గరమును జించు తలంపుతో రథము నాయత్తపఱచునంతలో నంతర్ధాన మందితివి.

సుభ—అక్కా! ఆపలుకులను మనము దెరల్పగలమా?

ద్రౌప—ఎంతమాట పలికితివే!

ఉ. భారతవీరులై తనరు ♦ పాండుకుమారుల చెట్టబట్టి వి
స్తారపవిత్ర వంశముల ♦ జన్మల గాంచియు ధర్మమార్గ సం
చారులమై, యధర్మగుణ ♦ సంగతి నొప్పెడు ధార్తరాష్ట్రులన్
మీఱి రణంబునన్ దునుమ ♦ మే! భయమందెదవేల చెల్లెలా?

అభి—తల్లులారా! ఔను మీరట్లుసేయగలరుకాని, యీ వీరాలాపములు నన్ను బురికొల్పుటకని తలంచెదను. కావున,

ఉ. గాయము మానిపోయెను సు ♦ ఖంబుగ వ్రేళ్లుసాగెవిూరె నా
శ్రేయముగోరి యాజ్ఞ దయ ♦ సేయుడు నేను రణంబు సేయగా

బోయి బిరానమొగ్గరము ♦ భూరిపరాక్రమ మొప్ప జించి రా
ధేయఘటోద్భవ ప్రముఖ ♦ ధీరుల బీరమడంచి వైచెదన్.

ద్రౌప—బిడ్డా! రణోత్సాహము నీచే నట్లు పలికించు చున్నది కాని నీ విప్పుడు రణమునకు బోవుట కూడదు.

అభి—అమ్మా! నీ వట్లనిన నేనేమందును?

సీ. అమ్మరో! వీరవి ♦ హారంబు సలిపి య
 ర్జునపుత్రు డనిపించు ♦ కొనగవలదె
తమ్మిమొగ్గరము వి ♦ దారించి క్రీడి లే
 డను లోటు పూర్తిసే ♦ యంగవలదె
రణమున దుష్టమా ♦ రణమును జేసి గో
 విందుల చేత మె ♦ ప్పొంద వలదె
అభిమన్యుఁ డనిన ద్రో ♦ ణాచార్యముఖులకు
 హృదయశూలంబయి ♦ యెసగ వలదె

గీ. మామయును దండ్రియును నాకు ♦ ప్రేమమీఱ
గఱపిన మహాస్త్రవిద్యకు ♦ గల ఫలంబు
గాంచుటకు నిది సమయంబు ♦ గాదె! సమర
మునకు నను బంపు మమ్మరో! ♦ మ్రొక్కువాడ.

15. అనుబంధము.

ద్రౌప—వత్సా! నీ చేతిగాయము కుదిరినతరువాత నీతండ్రు లొనర్చెదు నశ్వమేధయాగమున నీ విక్రమమునుజూపింపవచ్చును. కావున నిట్టియస్వస్థతలో నీవు విజృంభింపవలదు.

అభి—తల్లీ! నాకు దొరికిన మంచిసమయమును నీవు వ్యర్థముసేయకుము. నా మాట వినుము.

సీ. నీ విశీర్ణంపువే ♦ ణిని జూచినది మొదల్
 రంగులు కోపాగ్నిభు ♦ గ్భుగల నార్ప

సిరుల గోల్పోయిన ♦ గురుల కష్టంబుల
దలచి నే గనెదు సం ♦ తాప మార్ప
పరుల పంచను పొట్ట ♦ కై చేరి యయ్యమ్మ
నగుండె ననెను నా ♦ వంత నార్ప
కౌరవు ల్మనపట్ల ♦ గావించినట్టి దు
ష్కార్యము ల్గనిన నా ♦ చలము నార్ప
గీ. నెపుడు సమయంబు వచ్చునో ♦ కృపణరిపుల
నెపుడు చెందుదు నని తపి ♦ యించు నాకు
నిపుడు తటివచ్చె సమరమ ♦ హిఁక జయింప
దీవన లొసంగి పంపుమా ♦ పావనాత్మ !

ద్రౌప — వెఱ్ఱిబిడ్డా! నీ వంతకు దగినవాఁడవేనోయి ! కాని, నాహృదయమేమోకాని శంకించుచున్నది. అదియుంగాక,

చం. గురుఁడొక తిమ్మిమొగ్గరము ♦ గూర్చుచు ధర్మజుఁబట్టి కౌరవే
శ్వరున కొసంగువాఁడ నని ♦ పల్కినయంతనె భీతిచేత నీ
తరుణులు మేనమామయును ♦ దండ్రియు లేనితఱిఁ గుమారునొం
టరిగ నధర్మచిత్తుల న ♦ డంపగ బంపి రటంచు దిట్టరే ?

అభి — అమ్మా! అట్లెన్నటికిని నిందింపరు. మీదుమిక్కిలి సంతోషించెదరు. ఏమందువా ?

సీ. కనుపార గన్నప్రే ♦ ముడి వాసి జయలక్ష్మి
బడయుమంచును బుత్రు ♦ బంపినారు
భారతక్షితిలోన ♦ వీరమాతలటంచు
మించుకీర్తి గడించ ♦ నెంచినారు
అసహాయుఁ డని యాత్మ ♦ నరయక పుత్రు దీ
వించి పోరునకు బం ♦ పించినారు

తమపుత్రుకీర్తి ము ♦ క్ష్మామణులను దిక్కు
లను గట్టనాత్మ ద ♦ లంచినారు

గీ. భవ్యచారిత్రలైన ద్రౌ ♦ వది సుభద్ర
లనుచు మా మామయును దండ్రి ♦ హర్ష మంది
మిమ్ము బొగడుదు రమ్మ! య ♦ మేయగుణుని
ధర్మజుని విడిపింపగా ♦ దగ నటమ్మ!

సుభ—అక్కా! నీ విందువిషయమై సందేహింపవలసిన యవసరము లేదు.

చం. తనయుడు శౌర్యరాశి యయి ♦ తద్దయు వంశపుగీర్తి నిల్పుటే
వనితకు గర్భసార్థకము ♦ భారతవీరునకున్ జనించి మం
దునివలె సంగరంబనిన ♦ దూఱున మూలల గాన వీని నీ
క్షణమున బోరికంపుటయె ♦ కార్యము దీవన లిచ్చి పంపుమా.

అంతియెకాక సుభద్ర పుత్రలోభమునంజేసి తనకుమారుని, పూజ్యులైన పెదతండ్రి శత్రువారికి జిక్కియున్నయవసరమున రణమునకు బంపలేదను రవ్వ నాతలమీద బడును. కావున వెనుదీయకుము.

16. అనుబంధము.

ద్రౌప—ఓ! అవివేకురాలా! బిడ్డపై నీ కింత ప్రేముడి లేదా?

అభి—అమ్మా! ప్రేముడి యున్నదిగనుకనే నా ప్రఖ్యాతికై పాటు పడుచున్నది.

సుభ—అక్కా! అంతియేకాదు. మన యత్తగారు తనబిడ్డల కంపిన సందేశమును వినుడు.

చం. ఇడుమలబెట్టి మీ సిరుల ♦ నెల్లహరించిన ధార్తరాష్ట్రులన్
గడగి రణంబులో దునిమి ♦ కైకొనుడయ్య స్వరాజ్యమున్, భయం
పడి యటుసేయకుండిన ధృ ♦ వంబుగ నాకును దివ్యపాళికిఁ
గొడుకులుగారు ధర్మమున ♦ కు స్వేదువందగు మీదు ప్రాణముల్.

కావున నేనును ఆపూజ్యురాలైన కుంతీమహాసాధ్వికి గోడల నవిపిం
చుకొందును.

ద్రౌప—చెల్లెలా ! నీవేదో చెప్పెదవు కానినాకు ధైర్యము లేకున్నది.

మ. తలపన్ క్రూరులు కౌరవాధములు ప ♦ ద్మవ్యూహమా ! దుర్గమం
బల ద్రోణుండు పురారిసామ్యుడు సహా ♦ యం బెంచ బూజ్యంబుదు
ర్బలు డీవు త్రుడు చేతిగాయముకు ధ్రా ♦ రంభంబునన్ బోవ గో
లలనంధించునో ! లేడో ! యంచు మదివా ♦ లాయంబుశంకించెదన్.

అభి—తల్లీ ! నీ యీ సందేహమంతయు నన్ను బురికొల్పుటకే గాని
వేఱుకాదు. నా మాటవినుము.

శా. ద్రోణుండైనలయాంతకుండయిన రు ♦ ద్రుండైన దివ్యాళియా
గానీ ! చించెద దమ్మొమొగ్గరము వీ ♦ కన్ వారి దూటాడి హా
యీ నారాచము లాపృథాసుతునివా ! ♦ యీబిడ్డవా ! యంచు నా
సేనానుల్ పలవింపజేసెదను న న్ శీఘ్రంబుగా బంపుమా.

(ద్రౌపదిని బ్రతిమాలును.)

ద్రౌప—వత్సా ! అటులైన నీయుత్సాహశక్తిని నేను తగ్గింపరాదు.
అటులే పోయి మీ పెద్దయ్యను రక్షింపుము. (తనలోన్మృతి
నభినయించి) అక్కటా ! నానోట నప్రయత్నముగ "బోయి"
అని అశ్లీలము వెడలినదికదా ; ఏమిచేయుదును ?

అభి—అమ్మా ! ఇక సందేహింపకుము.

ద్రౌప—సుభద్రా ! బాబునకు రథమును సిద్ధముసేయు మని సుమి
త్రుని త్వరపెట్టునము రమ్ము.

సుభ—నాయనా ! ఇపుడే మరల వచ్చెదము.

(ద్రౌపదీ సుభద్రలు నిష్క్రమించెదరు.)

ఉత్తర—అత్తలు వెడలిపోవుటచే నాకుగొంచె మవకాశముచిక్కినది.
ప్రాణేశ్వరా ! నా దొక్క మనవి.

చ. చిరుతతనంబునుండి రణ ♦ సీమను మీాదరినుండి తూణపుం
శరముల మీాకునిచ్చుచును ♦ సాయముసేయుచుమీారుసాక్కినన్
గరిమను విల్లుగైకొని ప్ర ♦ కాండపరంపర శత్రుసేనలన్
నురుముగ జేయుకోరిక య ♦ నూనముగా గల దాత్మ దీర్పవే.

అభి—(నవ్వి) ప్రియురాలా! అటులైననీవుత్తరుని సోదరివే సుమీ!

ఉత్తర—నాథా! పరిహాసింపకుము. నా యభిమతము దీర్పుము.

17. అనుబంధము—డైలాగు.

అభి—దేవీ! మహాసంగ్రామ మన మగువలతోడి యాట లనుకొంటివా? కాదుసుమీ!

సీ. దిశలు తల్లడమంద ♦ దివురు బొబ్బలె కాని
మఱియంగ దాగుడు ♦ మూతకాదు
చెవులు చిల్లులుపడ ♦ సింజినీధ్వని కాని
తమిదీఱ వినగ గీ ♦ తములు కావు
హృదయభేదన పటు ♦ ప్రదరశతమ్ములే
కాని పూదండల ♦ కలిమి కాదు
రుధిరమేదోమాంస ♦ రూషితస్థలి కాని
సంతసింపంగ బు ♦ ష్పవని కాదు

గీ. అబల వీనేడ? ప్రళయకా ♦ లాభవీర
భయదసంగ్రామ మేడ? దు ♦ ర్భరము చూడ
జాల వీరితకోరిక లేల బాల!
మనసు మఱలింపు మింక స ♦ మరముజూడ.

ప్రియురాలా! ఏదీ? మరల నెన్నిదినములకు నీ మోమును జూచెదనో ఒక్కసారి నీముద్దు లిమ్మా. (ముద్దిడుకొనును.)

(ఇద్దరు నిష్క్రమించెదరు.)

# పద్మవ్యూహనాటకము

(అభిమన్యు)

## చతుర్థాంకము.

రంగము:—కురుక్షేత్రమహీరుహము.

సంజయుడు—(చెట్టుమీద ప్రవేశించి) ఈ వృక్షాగ్రమున నుండుట చేత నాకీయుద్ధమున నెవ రేమి చేయుచున్నదియు స్పష్టము గగానవచ్చును. (పరికించి చూచి) ఆహా! భారద్వాజుండు పద్మవ్యూహము నెంతదుష్ప్రవేశ్యముగ బన్నినాడో.

మ. సకలక్ష్మాపతులన్ దళంబులుగ ♦ దన్వంతానమున్ గేసరీ
నికరంబట్లుగ భూరిబాహాబలులన్ ♦ నీరంధ్రమైనట్టి క
ర్ణికగా గర్ణసుయోధనాది రథిక ♦ శ్రేణిన్ బ్రతిష్ఠించి తా
నకలంకోజ్జ్వలమూర్తియై నిలిచె ద్రో ♦ ణాచార్యుడాస్యంబునన్.

అదిగో! అభిమన్యుండు మెరుపుమెఱసినట్లు తన రథంబునుసుమిత్రుడు పరుగువారింప నెట్లు వచ్చుచున్నాడో! ఆహా! పద్మవ్యూహవిభేదనమున చిరపరిచితుడైనట్లు యెట్లు సందేహింపక దరియుచున్నాడో (ఆతురతతో) ఓహోహో! బలే అభిమన్యు! నీవు మాకు శత్రుకోటిలోని వాడవయ్యును బొగడదగినవాడవోయి!

గీ. ప్రళయకాలుని పోలిక ♦ బద్మముఖము
నందు నిలిచిన ద్రోణుని ♦ యంపవెల్లి

మునుచి క్షోభింప జేయు నీ ♦ భూరిశక్తి
సన్నుతింపంగ దరమె! వా ♦ గ్జానికైన.

అన్నన్నా! అభిమన్యాశుగధారాపాత వర్షంబునకు భారద్వాజమహా వృషభంబు తలవంచి యెట్లునిలచిపోయినదో! కన్నెత్తి చూచుటకును తూణీరమునుండి శరముల నందుకొనుటకును వింటదొడుగుటకును గూడ గుంభసంభవున కవకాశము లేకపోయినది. అరెరే! కనుమూసి తెఱచినంతలో సౌభద్రుండా పద్మవ్యూహమును భేదించుకొని యెల్లు ప్రవేశించినాడో! నాకిక్కడికి దూరమగుటచే నే నీచెట్టును విడిచి సమీపస్థలంబునకు బోయెదనుగాక. (నిష్క్రమించును.)

---

రంగము:—పద్మవ్యూహగర్భము.

---

[ధర్మజ సుయోధనులు ప్రవేశించెదరు.]

దుర్యో—అన్నా! యుధిష్ఠిరా!

ఉ. దిక్కుల గెల్చునట్టి రణ ♦ ధీరులు తమ్ములటంచు నెమ్మదిన్
మిక్కిలి గర్వమంది రణ ♦ మే పొసగించి సమస్త బంధులన్
గ్రక్కున మ్రింగనెంచితివి ♦ కష్టమతీ! యిట నాదుచేతికిన్
జిక్కితి వీవు పోగలవె ♦ జీవముతో నదుగైన జెప్పుమా?

ధర్మ—ఓరీ! సుయోధన! నీకు నేనుజిక్కి చచ్చెదనన్నమాట నావల నుంచుము. రణమును నేనే కల్పించితినని నన్నుదోషిని జేయుచున్నావు, ఇది నీకు తగదు.

ఉ. మా సగపాలు రాజ్యమును ♦ మాని పురంబుల నైదు కోరగా
మీసము దువ్వి సూదిమొన ♦ మేదిని నైన నొసంగనంచు ను
ల్లాసము జేసి మారనక ♦ లాపము బన్నిన దీవొ నేనొ మూ
ఢా! సరివారు లేరొ పలు ♦ గాకితనంబున బ్రేలబోకుమా?

దుర్యో—అన్నా! నిస్సందేహము యుధిష్ఠిరుడందురే! నీకీనామము స్మృతకోశాతికివలె నున్నదిసుమీ! యుద్ధమున నీచెంత స్థిరత్వ మనునది సుంతయు గానవచ్చుట లేదు.

ధర్మ—ఓరీ ఖలుడా! అలాగునా!

ఉ. మొన్నటి భీష్మయుద్ధమున ♦ బ్రోడతనంబున బార్థసూతి నీ
మున్నరికంబడంగ బడ ♦ మోదినయప్పుడు పాఱిపోవు నీ
తెన్ను నెఱుంగవే! గురుని ♦ ధీరత నిన్నటుజేసె నైన నో
చెన్నటి! దర్పయేగగనె ♦ చెచ్చెర బున్నమ రాకయుండునే?

దుర్యో—అజాతశత్రువనబఱగిన నీ నోట నిట్టి క్రోధవాక్యములు రాగూడదు. ఇవు డమవస గడచిన గదా నివు పున్నమను దర్శించుట!

ధర్మ—అమవస యే గడవకుండును. నీచేతజిక్కినంతనే చచ్చెదనను కొంటివా యేమి? నీకు జావులేకుండ గాచికొనుము!

దుర్యో—అన్నా! ఇంకను బింకముడంగలేదా! ఇకనైనను సమరేచ్ఛ నుడుగుము. అర్జునపుత్రుడిరావంతుని మరణమునకైన విచారించుము.

ధర్మ—ఓరీ! ధర్మాత్మునముకై వీరస్వర్గ మందినవారికై మేముచింతిల్లము.

దుర్యో—ఇదియా నీదయాస్వభావము!

ధర్మ—దయ వహించి నన్నివు డేమి చేయుమనెదవు?

దుర్యో—సమరమును మాని మరల నాతో జూదమాడి నీరాజ్యమును నీవు గెలిచికొనుము.

ధర్మ—ఓరి మదాంధ! పాపవ్యవసాయధౌరేయ! ఇంకను జూదము జూదమనియే వాపోవుచుంటివా?

సీ. సభకీడ్చితెచ్చి పాం ♦ చాలి కోకలవిప్ప
కార్యంబు జూదంబు ♦ కతనగాదె

సిరుల గోల్పోయి దు ♦ ర్భరవనవాసంబు
సేయుట జూదంబు ♦ చేత గాదె
అఖిలబంధువులు ఛీ ♦ యని నిను దిట్టుట
కలుషమా జూదంబు ♦ వలన గాదె
బవరంబున న్బంధు ♦ వర్గంబు మడియుట
కుటిలజూదము నా ♦ డుటలు గాదె

గీ. అట్టిపాచిక లాటపై ♦ నాస యింక
మానవో బుద్ధిలేదో య ♦ మాయకులను
మమ్ము గెల్వఁగలేక యి ♦ మ్మాడ్కి మరల
దింపదలచితె జూదమా ♦ డింప మూర్ఖ !

దుర్యో—నీకు జూదమన మిక్కిలి యభిలాషయగుటచే నట్లంటిని. ద్యూతము నింద్యమేయైనయెడల దానియందు నీ కంత యభిమత మేల ?

ధర్మ—ఓరీ ! ఏదియు బనిలేనప్పుడు ప్రొద్దుపోక ఆడియుంటిని గాక, నీవు నిర్మలహృదయముతో బిలిచితివని తలంచి యపుడాడితినిగాక, యిక నీయాటలు సాగవు.

దుర్యో—ఓయీ ! నాచేతిలో జిక్కిన నీవిపుడు నే నేయాటల నాడుమనిన నవియే యాడవలయును. ఆడక యెందుబోగలవు ?

ధర్మ—ఎందైన బోగలను. నీవు నన్నేమిచేయగలవు ?

దుర్యో—ఏమియు జేయలేనా !

ఉ. కానలలోన దుంపలను ♦ గాయల మెక్కఁగ లేరటంచు నా
మానసమందు నెంచి మతి ♦ మంతుడనై యిటులంటిగాని పో
నీ నడికానలో దిరిగి ♦ నీటికి గూటికి లేక దిక్కు నుం
తైనను లేక మాడి యను ♦ జావళితో బడిచావుడెంతయున్.

ధర్మ—ఓహో ! మాదైన్యము నకు నీకు నగవుగలిగినదా ! దురాత్మా !

దుర్యో—అదిగో ! నన్నుదూలనాడు నీ నాలుకను గోసెదను సుమీ ! రమ్మునా వెంట. వంటయింటకుందేలున కెంతటిగర్వము ! పాపము. దానిదుర్దశ దానెఱుంగకున్నది. నన్ను శరణువేడుము.

ధర్మ—ఓరీ ! నేనెందులకు భయపడువాడనుగాను. నీవేమిచేయదలచితివో అట్లుచేయుము. శరణుజొచ్చుటమాత్రము కల్ల.

ఉ. ప్రాణము లుండువంతకును ♦ భండనమందున బోరి చచ్చెదన్
గాని దురాత్మ ! బ్రోవుమని ♦ కాళ్లను బట్టనుజుమ్ము శత్రుసే
నానివహంబు గాలిచి ♦ రణంబున గ్రీడియొ భీమసేనుడో
నీనడినెత్తిగొట్టి ధర ♦ నేల్గలి గూల్పకపోరు దుర్మతీ !

దుర్యో—పాండవోత్తముండవైన నీయుత్తమాంగ ముత్తరింపబడిన తరువాత వారుమాత్రము బ్రతికెదరా ?

దుశ్శాస—(ప్రవేశించి)

ఉ. చావగనేల వ్యర్థముగ ♦ సారెలనాడగ సమ్మతింపరా, దా

కర్ణుడు—(ప్రవేశించి)

వగవేల కౌరవను ♦ ధానిధి పాదములందు మ్రొక్కరాదా!

సైంధవుడు—(ప్రవేశించి)

విధివైపరీత్యమున ♦ పాపము నందగనేల నేసుమీ!

శకుని—(ప్రవేశించి)

యీవిటు లూరకొన్న వధి ♦ యింతురు ప్రాణములేదె ధర్మజా!

ధర్మ—ఔరా ! ఏమిరా మీదురాగతము ? ఓరీ ! దురాత్ములారా !

ఉ. సారెలనాడకున్న నిను ♦ జంపెదమంచదలింపనేలరా
కౌరవులారా ! వాయుసుత ♦ గందగజేంద్రము మిమ్ముజంపు, క
ర్ణా ! రణమందు ఫల్గునుడె ♦ క్రచ్చర నిన్వధియించి సౌబలున్
క్రూరుని సైంధవు నునుము ♦ రూఢిగ నమ్ముడునెమ్మనంబునన్.

దుశ్శా—(నవ్వి)యుధిష్ఠిరా ! నీవు మిక్కిలి వాక్శూరుడవే. నీశాపము

లకు భీతిల్లు పిఱికివాడు మా సేనలో లేడు. అన్నా! చూచెద రేమి? ఈధర్మజునిబట్టి బంధించుకొనిపోయి వధ్యశిల నధిరో హింపజేయుదము రండు.

[తెరలో కలకలము]

అందఱు—(విస్మయముతో నాలకించెదరు.)

దుశ్శా—ఓహెూ! ఇదేమిచిత్రము!

ఉ. సింగపు బొబ్బరింత విని ♦ చేర్పడి భీతిలు లేళ్లరీతి నీ
సంగరమందదేమొ రథ ♦ సంబున గౌరవసేనలార్చె, దు
స్సంగతిమూకినట్లు బల ♦ శౌర్యనిధాను డెవండువచ్చి యీ
భంగదశన్ ఘటించెనొ ధ్వ ♦ వంబుగ నారసి ప్రోవగాదగున్.

కర్ణ—(తేరిపారిచూచి) అదిగో! ఆవైపున జూడుడు.

మ. ఉరుకోదండము బాహుయుగ్మమున వి ♦ ద్యుల్లీల వర్తింపగా
మెఱుగుల్గ్రక్కు శరాళిగూర్చుచును గం ♦ భీరంబుగా నార్చుచున్
వెఱగున్ గూర్చుచు విక్రమించెడు మహా ♦ వీరుం డెవండో కదా
త్వరలో రండభిమన్యుడే యతడు శ ♦ స్త్రశ్రేణి సంధింపరే.

[తెరలో]

ఓరోరి పారుబోతులారా! చిల్లరమూకలైన మీతో మాకేల? ఆదుష్ట చతుష్టయ మెందడగినదో చెప్పుడు. నే నిప్పుడే వారి మదచ్ఛ మాపెదను. ఆ! ఏమనుచున్నారు? యుధిష్ఠిరు బట్టుకొని యె చ్చటికో పోయినారు. మమ్ము రక్షింపుమనియా పల్కుచు న్నారు. సరే కానిండు.

శా. ఓరీ! కౌరవనాథ! యోరిశకునీ! ♦ యోదుస్ససేనాధమా!
ఓ రాధేయుడ! యెందుబోతి రభిమ ♦ న్యుండుండగా ధర్మరాజున్
మీరా పట్టుట? మామకాస్త్రశిఖచే ♦ మ్రింగింతు మిమ్మందఱన్
రారం డెంతయు నాదుసన్నిధికి దో ♦ ర్గర్వంబు మాయించెదన్.

దుర్యో—అదిగో! కర్ణుడననిట్లభిమన్యుడేపద్మవ్యూహమునుజించుకొని

ధర్మజునిబట్టినారను కోపంబుచేత సేనల నఱుమాడుచు మ
న్నాకై నిరీక్షించుచున్నాడు.

దుశ్శా—అటులైన చేతిగాయము మానలేదనిచెప్పిన చారుల వాక్య
ము లబద్ధంబులని తలంపవలయును.

శకుని—వీడు భీష్ముని యంతవానిని దుస్థితికి దెచ్చిన బాహువిక్ర
ముడు.

సైంధ—వ్యూహముఖంబునం గాచిన భారద్వాజుడుండ నీ బుడుతడు
తమ్మిమొగ్గరమును జొచ్చుట జూడ వీని యాయువు నాచేత
దీఱిపోవుటకని తలంచెదను.

కర్ణు—మిత్రులారా! వీడు చిఱుతవాడని యశ్రద్ధసేయరాదు. విమ
తుల నోర్చుపట్టున విష్వక్సేనుకు దీసిపోవువాడు కాడు.

దుర్యో—అయినను అశ్వత్థామముఖ్యులుకలరుకదా! మనము కొంత
సే పిచ్చటనే యుండుదము.

దుశ్శా—ఉన్నంతమాత్రమున నాత డిందు రాలేకుండునా?

ధర్మ—(తనలో) అక్కటా! నన్ను బట్టిరని సుభద్రాదులు అస్వస్థత
నున్న సౌభద్రుని పురికొల్పి మొగ్గరమును జింప బంపియు
న్నారు కాబోలును! అన్నన్నా! తెలివిమాలినపనిచేసినారే.

[తెరలో]

ఉ. ధర్మజు నేమిసేయగ నె ♦ దండలపోయుచు బట్టినారు, మీ
కర్మము కాలిపోయెగద ♦ కౌరవ పాంసనులార! కోలలన్
వర్మములన్ బగిల్చి బుధ వర్యులు మెచ్చగ మీరుసేయు దు
ష్కర్మల బాపి ధారుణి ప్ర ♦ శాంతినొనర్చెద జూడు డిత్తఱిన్.

కర్ణు—(నవ్వి) ఈ పడుచుదనపు గర్వముక్షణకాలము మాత్రమే
నిలచును.

సైంధ—(ఆతురతతో జూచి) ఓహో! ఆవైపున జూడుడు.

ఉ. మానుగ జన్యమందు నభి ♦ మన్యుని బాణపరంపరాగ్నిచే
బీనుగు పెంటలౌచు మన ♦ వీరులు ధారుణిగూలుచుండె; నా
పైని మఱేమి సేయనగు ♦ బల్మి గిరీటిసుతు న్వధించి యా
ధీరులగావకున్న మన ♦ ధీరత శౌర్యము లేల గాల్పనా?

దుర్యో—రాధేయా! ఔనౌను. మనము వేగముగబోవకున్న గార్యము లేదు. రండు. పోవుదము.

(దుర్యోధన దుశ్శాసన శకుని సైంధవ కర్ణులు నిష్క్రమించెదరు)

ధర్మ—ఇక్కడికి వీరి లింగదేహమునకు వేడిమికలిగినది కాని యీదుష్టులు మాచిరంజీవి నేమిసేయుదురోయని భయమగుచున్నది. కావున నేనుపోయి వాని కించుక బాసటనై నిలచెదనుగాక.
(నిష్క్రమించును.)

---

అదే రంగము.

---

[సంజయ వైశంపాయనులు ప్రవేశించెదరు.]

సంజ—వైశంపాయనా! చిరుతవాఁడైనను అభిమన్యుడు పద్మవ్యూహమును జించి కౌరవసేన నెట్లు నురుమాడుచున్నాడో!

వైశం—సంజయా! ఆదిక్కు జూడుమా!

ఉ. గుండెల బాదుకొంచు దమ ♦ కుర్ఘటియిల్లిన చేటుజూచి యు
ద్దండత నాసుభద్రసుతు ♦ డాకగ గర్ణసుయోధనాదు లా
దండకు బోవుచుండె నిక ♦ దప్పదు క్రీడిసుతుర్గె దెఱల్చబి
ల్లండని జాలిచూచిన జ ♦ లంబున గౌరవసేన గాల్పడే.

సంజ—ఔను. నీ వన్నమాట సత్యమే! చూడు మా యభిమన్యుడెట్లున్నాడో!

సీ. సమరసంరంభ సం ♦ జనితసముత్సాహ
కళలఁ మోమున నాట్య ♦ ములను సల్ప
తనకీర్తిమణుల ది ♦ క్తటముల వెదజల్లు
గతి ధ్వజాంశుకము చ ♦ క్కఁగ జలింప
ఉరుములగతి దన ♦ యరదంపురవళి శా
త్రవమదేభములకు ♦ జెవుడుపరుప
సంతతోచ్ఛ్వలితకాం ♦ చనచాపరాజంబు
మెరుముల గతి మిరు ♦ మిట్లుగొలుప
గీ. క్రోధరస మత్తులందగ్ని ♦ గురియుచుండ
భయదహుంకార మశనుల ♦ పగిది దనర
నపరలయకాలురీతి పె ♦ ల్లడరి రిపుల
దునిమి తూటాడు నభిమన్యు ♦ గనుమహీతుడ !

వైశం.— సంజయా ! మనకు గేవల శత్రుపక్షములో వాని నంతగా స్తుతింప నీమన సెట్లొప్పెనోయి ?

సం.— మనలో మనము సంభాషించునప్పుడైన నిజము జెప్పకొనవలదా ?

వైశం.— ఔను. సత్యవాక్కులకు స్వపక్ష పరపక్షతారతమ్యము లుండవు. (చూచి) అహాహా ! ఈ మహాసంగ్రామము భీష్మ యుద్ధమును మించిపోయినదే ! అటుచూడుమా !

ఉ. తేరులు పేరుమాసె రణ ♦ ధీరులు పీనుగుపెంట లయ్యె నం
భోరుహమిత్రమండలము ♦ పూర్తిగ ధూళిని గప్పె జీకటుల్
మీరె భటాళి శీర్షములు ♦ మేదిని తాళఫలంబు లట్లుగా
దోరలుగట్టె రాలెశర ♦ ధుల్ కడు ఘూర్ణిలె గ్రీడిపుత్రు చేన్.

సంజ.— వైశంపాయనా ! అదిగో, ద్రోణాచార్యుండు వెనుకకు మరలి

తమసేనలకు గలిగిన చేటుపాటునకు దలంచి చేయివిచి యే మోయనుచున్నాడు వినుమా !

[తెరలో ద్రోణుడు]

ఉ. కౌరవసేనలార ! కను ♦ గాయను జూచిన నింతభీతిచే
బారెదరేల? సిగ్గొకల ♦ వంబును లేదొకో ? తుచ్ఛమైన శా
రీరసుఖంబు శాశ్వతమె ? ♦ పృథ్విని బుట్టుట చావుకేగదా !
వీరవిహారమున్ సలిపి ♦ విశ్రుత కీర్తుల నిల్పగాదగున్.

వైశం—అదిగో ! ద్రోణుని వాక్యములచే కౌరవసేనలు మరల నభిమన్యు నెదుర్కొనినవి.

సంజ—సేనలైకావు. ఒక దెసనుండి కర్ణ జయద్రథ శకుని దుర్యోధన దుశ్శాసనులను, వెనుకనుండి భారద్వాజుడను గూడ జుట్టుముట్టుచున్నారు. అభిమన్యు డేదో యనుచున్నాడు.

[తెరలో] ఓ దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణ దుష్టచతుష్టయమా!

ఉ. కూరకొ! గుళ్ళకో! రుచుల ♦ కోయని ధర్మజు బట్టినారు మీ
కౌరవవర్గకంఠముల ♦ గాల్చెడు హాలహాలంబె కాని, మీ
కారయ భోజ్యవస్తువగు ♦ నా? గుణధాముడు ధర్మరాజు? మీ
క్రూరగళంబులందు దిగ ♦ కుండగ బట్టగ నేను లేనొకో.

వైశం—నీ వంతవాడవే యగుదువు కాని, వీరలముందు నీయాటలు పనికిరావు.

సంజ—అదిగో! ఆలకించుమా! కుంభసంభవుడేమో యనుచున్నాడు.

[తెరలో]

ఉ. యోధవరేణ్యులార! యిది ♦ గో చను దెంచితి నేనుగూడ దు
ర్యోధన! నీవు బాలుడని ♦ యూరక చూడగరాదువీని, గా
రీధవుడైన నొంటరిగ ♦ ద్రిప్పగ జాలడు, మీరలెల్లరా
యోధనమందు నొక్కమొగి ♦ నుగ్రతగప్పుడు బాణబంక్తులన్.

వైశం—ఇక సౌభద్రునకు చావు తప్పదు.

సంజ—ఏమో—ఎవరు చెప్పగలరు? ఇంతకుమున్నే కదా ద్రోణుని శరవర్ష ధారలలో ముంచి ముంచి తెరలించి నిలువరించి మ్రాను వడజేసి వ్యూహమును జించి బలంబుల జెండాడినాడు!

వైశం—ఔరా! ఆశ్చర్య మాశ్చర్యము! ద్రోణుని యాతచే దన చుట్టును మూగిన మహారథికుల కందఱి కన్నిరూపులై తీసిపోవక వాడికోలలచే నెట్లు ప్రత్యుత్తరమిచ్చుచున్నాడో సౌభద్రుడు!

సంజ—అదిగో! ఏమో పలుకుచున్నాడు వినుము.

[తెరలో] ఓరోరి? క్రూరులారా!

ఉ. కట్టినవాడ వీరమయ ♦ కంకణమున్ గుడిచేతి వుండనన్
గట్టితి ధర్మరక్షణపు ♦ గంకణ మీ కరమందు మిమ్ములన్
మట్టిగసేయ నబ్బురమె! ♦ మామకధర్మమె కాచు నన్ను మీ
చెట్టలు నేటితో సరి న ♦ శింతురు సంగరమందు నిల్వడీ.

వైశం—సంశయమా! మాటలకంటె ముందుగ బోటులచే గౌరవయోధుల నెల్లు పారదోలుచున్నాడో.

సంజ—అది సరియే కాని మనవారు ప్రయోగించిన బాణములన్నియు సౌభద్రుని దఱియకుండగనే మధ్యనే మాయమగుచున్నవి సుమా.

వైశం—అందుచేతనే జయంతకుమారుని వలె జెక్కు చెమర్పక యున్నవాడు.

సంజ—అదిగో! అదిగో! మన దుశ్శాసన యువరాజువని పిక్కబలము జూపించుటలోనికి వచ్చినది.

వైశం—ఓరి సిగ్గుమాలినవాడా! రాచకులమునకెల్ల మచ్చదెచ్చితివి కదా!

సంజ—అదిగో! అభిమన్యుం డరదమును దోలించుకొని దుశ్శాసను వెంట యజ్ఞమృగంబు వెన్నంటిన పినాకపాణివలె దఱుముకొని యిల్లేవచ్చుచున్నాడు. మన మిటనుండ రాదవల కేగుదమురమ్మా.

(నిష్క్రమించెదరు.)

అదే రంగము.

దుశ్శాసనుడు—(పరుగున బ్రవేశించి నేల గూలబడి) అమ్మయ్యా! ఇకనైన బ్రతుకనిచ్చునో లేదో అభిమన్యుడు?

అభిమన్యుడు—(త్వరలో బ్రవేశించి ఱొమ్ముపై గూరుచుండి) ఓరీ ద్రోహి! దుశ్శాసనా!

18. అనుబంధము.

చ. కురుకుల పుష్పకాననము ♦ గూల్పగ బుట్టిన పాపి వీవు మా
దరయక యాజ్ఞసేని కచ ♦ మంటి వివస్త్రను జేయనెంచు ము
ష్కరుడవు నీదు నాలుకను ♦ గ్రన్నన గోసెద నిన్ను బ్రోవగా
హరిహరు లడ్డమైన నిక ♦ నాగను నీ బ్రతు కింక సెల్లెరా!

[అని మొలలోని సురియదీసి నాలుక గోయనెంచును.]

దుశ్శా—హా పుణ్యాత్ముడా! నన్ను జంపకుము! శరణన్న వానిని రక్షింతునన్న బిరుదుగలవాని పుత్రుడవు. నీవును అట్టివాడవే.

అభి—ఓరీ! భూమికి భారభూతులైన మీబోటి దుష్టులరక్షింపరాదు. రక్షించిన పుణ్యమునకు మారుగ బాపమే సంభవించును. నీ నాల్కగోయక మానను. (ప్రయత్నించును.)

[తెరలో]

వత్సా! నీ చినపెదతండ్రి భీమసేనుని ప్రతిజ్ఞకును భంగముగ వీనిని జంపరాదు. తొలంగుము.

అభి—(తెరవైపుచూచి) ఆ! యెవరు నన్నిట్లాజ్ఞాపించువారు! (యోజించి) ఓహో! తెలిసినది. లోకపూజ్యుడు నా పెదతండ్రి

యుధిష్ఠిరమహారాజుగారు. మహాత్మా ! మీయాజ్ఞచేత నీ దుశ్శా
సనపశువు బ్రతికిపోయినది.

దుశ్శా—(తనలో) ధర్మజు డిప్పుడు నా ప్రాణసంరక్షకు డైనాడు.
(ప్రకాశముగ) వత్సా ! అభిమన్యు నీవు చిన్నవాడ వగుట
చేత నన్ను జంపక విడిచిన నీపెదతండ్రికి వందనములని చెప్పుము.

అభి—నీవందనము లామహానుభావు డందుకొనుట కర్హము లైన
వి కావు. కాని ఓరీ పశువా ! మా యయ్య వృకోదరుండు పట్టిన
ప్రతిజ్ఞ నీవిషయము వక్షస్థలమున జించి రక్తమును సర్వదా
గ్రోలుదుననికదా ! కావున నీవక్షంబును రక్షించి మహాసాధ్వి
యైన ద్రౌపది కచభారము నాకర్షించిన నీ పాపపుహస్తముల
గోయుట కభ్యంతర మేమియున్నది ?

దుశ్శా—అయ్యా ! అట్లు కాదు. హస్తము లుండినగాని సంగ్రామము
నకు సిద్ధపడను కదా ! సంగ్రామమున గాక యూరక మొద్దు
వలెపడియుండిన నామీదికి మీభీము డెట్లువచ్చును ? ప్రతి
జ్ఞను నెఱవేర్చుకొను టెట్లు ?

అభి—ఔనౌను. చక్కని యుక్తిచేత బ్రాణముల దక్కించుకొంటివి.
పో పొమ్ము. ఇదిమొదలు నాబోంట్లతో సమరమునకు సిద్ధ
పడకుము. (విడచిపెట్టును.)

దుశ్శా—(మేను దులుపుకొని లేచి తనలో) పులినోటిమాంస శకలము
వలె నిప్పటికి ప్రాణములతో బయలుపడినాను. (వెఱపుతో
నిష్క్రమించును.)

సుమిత్రుడు—(త్వరగ ప్రవేశించి అభిమన్యుచేతిని బట్టుకొని) యువ
రాజా ! నీచేతిపుండు రేగి రక్తమెట్లుస్రవించి కట్టినకట్టు నాని
నదో, తిరిగి సుంతమందురాచి క్రొత్తగుడ్డగట్టెద నుండుము.
(కట్టు సర్దును)

(తెరలో) ఓరీ అభిమన్యు !

చ. అరదమునందె యుండి నిశి • తాస్త్రములన్ బఱగించుచున్న మా
దిరి మదికిన్ స్ఫురింపగ న • దేపనిగా నటువేయుచుంటి. న
ద్దిర! కడు మోసగించితివి • తే రిక నెక్కుము పాదిచారిపై
శిర మిడరాదు నీదుభుజ • సారము నార్చెద నీక్షణంబునన్.

అభి—ఓహో భారద్వాజ ! నీకు మతిపోయినదా ! అట్లు పోరబకు
టకు? సరే పెద్దవాడవుకదా, ఇదిగో వచ్చెద. సుంతతాళుము.

ఉ. గాయము రేగి శోణితము • గారుట గట్టినకట్టు నాని నే
నాయది సాకుజేసికొని • యల్లన బూటకు జుమ్మి యో యుపా
ధ్యాయుఁడ ! దూది గట్టితిరి • తంబుగవచ్చెద దాళుమయ్య ! వా
లాయము నీదుశిష్యుల బ • లంబును నీప్పృథుశక్తి జూచెదన్.

సుమి—బాబూ ! కొంచెమునేవు కదలకుండినగాని కట్టుకట్టుటమెట్లు ?

అభి—(విసుగుతో) అబ్బా! ఈ పాడుపు డంతరాయముగల్గించుచు
శత్రువుల ప్రాణములను కొంతసేవువఱకునిలుపుచున్నదికదా !

సుమి—అయ్యా ! రథ మెక్కినగానినీకట్టునకు వీలు లేదు.

అభి—అటులైన రమ్ము. (నడచెదరు.)

[తెరలో]

శా. ఓరీబాలుడ! యెందుబోయెదవురా • యుద్రేకముద్దక్కి నీ
బీరంబుల్ సడలించి శోకపుమహా • బ్ధిన్ముంతు నీతంత్రములన్
రారా ! చిల్లరమోక పోరడచినం • తన్ జన్యవీరుండవే?
పాఱంజూచిన తిమ్మ నే విడువ నీ • ప్రాణంబులన్ దీసెదన్.

అభి—ఓరోరి కౌరవకులకళంకా ! నీతమ్మునివలె దుచ్ఛములైన ప్రాణ
ముల కాశించి పాఱిపోయి క్షత్రియధర్మమును మంటపాలు
సేయలేదు. త్వరలో గాయమునకు కట్టుకట్టించుకొని రథము
నెక్కెద నంతవఱకు సైరింపుము. కాదేని రమ్ము.

[దుర్యోధనుడు ప్రవేశించును.]

దుర్యో—ఓరీ యౌవన గర్వాంధా! అభిమన్యు! ఏమంటివి? కాదేని రమ్మని కదా వచించితివి. నీవల నడుగువెట్టరాదు. కట్టులు మందులు పనికిరావు. ఇదే వచ్చితిని, పోరుము.

అభి—ఓరీ! నీ ధర్మము తగులబడినట్లే యున్నది. నేను వెనుదీయుదు ననుకొంటివా?

మ. ఇపుడేకాదె! భవత్సహోదరుడు సి ♦ గ్గింతైన లేకుండ నా
కృపచే ప్రాణమువేడి కైకొనుచు బో ♦ యె న్వానికిన్ భ్రాతవై
త్రప యొక్కింతయులేదె! రాజకులధ ♦ ర్మంబింతయు న్గానవో
కపటస్వాంతుడ నిన్ను నిక సం ♦ గ్రామంబున న్నిల్వమీ.

దుర్యో—ఓహో! నేను కపటస్వాంతుడను నీవుధర్మస్వాంతుడవునా! ఔరా! ఏమిరా నీ మదాపలాపములు. వయసునకు జిఱుత వయ్యును మాటలలో మహాశూరుడవే.

అభి—ఒక్క మాటలలోనే కాదు. పోటులలో గూడ శూరుడనే.

సీ. చూపింతు రమ్ము నా ♦ శూరత నీవు చే
సిన దుష్కృతము తలం ♦ పునకు రాగ
ఆడింతు రార దో ♦ ర్లాట రణంబున
జూదంబు నిందృష్యమం ♦ చును దెలియగ
యేడ్పింతు నిలువు మ ♦ హీనశస్త్రమ్ముల
గనుదోయి యందుగం ♦ కణము లొలుక
నడలింతు రార నీ ♦ సంధుల సాధ్వికి
వగగూర్చినట్టి పా ♦ పంబు బండ

గీ. సంశయము సుంత లేదు దు ♦ శ్చరితు లాత్మ
బొంగుచును జేయు దుష్కర్మ ♦ ములకు ఫలము

ననుభవింతువు పదిరెట్టు ♦ లధికముగను
పాప మూరక చనునె ద్వి ♦ పాదపశువ !

[తెరలో]

ఓ కౌరవచమూనాయకులారా ! రారాజభిమన్యుచేత జిక్కినాడు. వా డతనిని జంపకమానడు. వేవేగబోయి కురుపతిని రక్షించుడు. రక్షించుడు.

అభి—ఓహో ! ధనురాచార్యుని వాక్యములలో స్వామి విశ్వాసరస మెట్లు వెల్లిబాఱుచున్నదో ! (ప్రకాశముగ) దుర్యోధనా ! పాపము మీఁగురువు నిన్ను దూరమునుండియే మాటలచేతగాచుచున్నాడు, గాని నీరక్షకులు నిన్ను జేరుకొనునంతలో,

గీ. ఏ కుతంత్రములచేత సు ♦ శ్లోక ధర్మ
రాజు సరికట్ట నెంచి తా ♦ రజ్జువులనె
నీవు బంధింపబడుదువు ♦ నిక్కముగను
స్వకృత తంతుల జచ్చులూ ♦ తంబు కరణి.

ఇదిగో ! నీకు గాలము మూడినది. (శరము సంధించును.)

(తెరలో) వత్సా ! వీని యూరు భగ్నముసేయు పావని ప్రతిన బట్టినవాఁడు. కావున వీని ద్రుంపవలదు. శరమును నుపసంహారింపుము.

అభి—అక్కటా ! అన్నియు నంతరాయములే కదా ! నాతండ్రులే అందఱి నందఱు పంచుకొనిరి. నాకొఱ కెవ్వని మిగిలించిరో తెలియదు.

(తెరలో)

ఓరీ ! నిలువుము, నిలువుము.

అభి—అదిగో ! కర్ణుడు కాబోలును వచ్చుచున్నాడు.

కర్ణు—(ప్రవేశించి) ఓరీ ! అభిమన్యు !

ఉ. యౌవన గర్వముం గలిగి ♦ యంతర మింతయు గానకుండ నీ
భూవిభుమీఁదనే శరము ♦ బూనిక నేయదలంచినావె ! హా !

గ్రావముతోడ డీకొను వృ ♦ కంబు విధంబగుగాదె ! నీశరం
బా ! వధియింప రాజును వి ♦ వస్వత తుల్యుడు కర్ణు డుండగా ?

అభి—ఓహో ! కౌరవనౌకాకర్ణధారుడగు కర్ణాంగరాజ్యాధికారుడు దయచేసినాడా ! మంచిది. ఓయీ !

చం. కురుపతి నీ యభీష్టముల ♦ గూర్చెదనంట సతంబు నీవు భూ
వరునెడ గల్గు ప్రేమమున ♦ బ్రాణములైన నను నిత్తువంట ని
త్తఱి కురువంశపాంసను వ ♦ ధంబునకై సమకూర్చినట్టి నా
శరమున జచ్చి నీ ప్రియము ♦ సల్పుము జూచెద సూతపుత్రుడా !

(ఎక్కిడినశరమును వదలదలంచును)

[తెరలో]

వత్సా ! తాళుము తాళుము.

గీ. పరిభవం బందినట్టి ద్రో ♦ వదిని గాంచి
నవ్వినందుల కితని ర ♦ ణంబులోన
ద్రుంప బ్రతినను బట్టె నర్జునుడు, వీని
బొఱిగొనగరాదు ఖండనం ♦ బునను గుఱ్ఱ !

అభి—(విసుగుతో) కటకటా ! ఎత్తినశరమునకెల్ల నేదో విఘ్నము కలుగుచునే యున్నదికదా !

కర్ణు—ఆహాహా ! (నవ్వి) ముక్కుపచ్చలారని కుఱ్ఱడవు ! నీవు శరమెత్తుటయు నేను జచ్చుటయునా !

అభి—కర్ణా ! మా యుధిష్ఠిరమహారాజు నానతిచే బ్రతికిపోతివి ! లేకున్న జచ్చెదవో వ్రచ్చెదవో తెలియకుండునా ? సరియేకాని,

మ. అనిలో గ్రీడిని చంపువాడ నని బ్ర ♦ హ్మాండంబు భేదిల్లుమా
డ్కిం డచ్చిలను కొట్టినాడవట నీ ♦ కీర్తిప్రతాపంబులం
దున రవ్వంతయు జూపు నాయెదుట ♦ నీ దోశ్శక్తి వర్ణింతు నీ
రణభారం బది యెంతమోసెదవో ! క ♦ ర్ణా ! తూచెద న్నేనిటన్.

ఈ భారతరణంబునకు మూలంబవు నీవు. అట్టివాని దోశ్శక్తిని పరీక్షించుకొనుటకు నా సమయమర్హమైనది. నీవు నాచే జిక్కిననుు నిన్ను జంపక విడచెదనులే.

దుర్యో—(తెరవైపు జూచి చప్పటులుగొట్టి) మేలు బృహద్బలా! చక్కని పనిచేసితివి. రవంతలో బాండవాగ్రజుని మూర్ఛలో ముంచివేసితివి.

అభి—(ఆతురముజూచి) ఔరా! బృహద్బలా! నీ కండకావరము.

శా. ఆ మద్రేశ్వరుతోడ బోరుతఱి సై ♦ న్యశ్రేణిలో డాగి ఛీ!
ఛీ! మత్తేభము చాటునుండి వడి మూ ♦ ర్ఛిల్లన్ శరంబేసినా
వే! మాయయ్య యురంబుపై నిదిగొ పృ ♦ థ్వీస్థాలు మీకోలచే
నీ మాత్సర్యము రాజుక్రౌర్యమును రా ♦ ణించున్ జగంబందునన్.

(అని బాణమును విడచును.)

దుర్యో—(చూచి) అక్కటా! బృహద్బలుని భూమిపాలు చేసినాడే! ఓరిమూర్ఖా! బాలుడవని నిన్ను సహింపరాదు. నీవీశరముతో జావగలవు కాచికొనుము.

(బాణమును సంధించును.)

(తెరలో)

హా! కౌరవేశ్వరా! కర్ణా! రక్షించుము. రక్షించుము. రాక్షసు డెవ్వడో వచ్చి మా ప్రాణముల దీయుచున్నాడు.

దుర్యో—మిత్రమా! రమ్ము. త్వరితముగ బోయి రక్షించుదము.

(కర్ణునితో నిష్క్రమించును.)

అభి—ఆతడు మాయన్న ఘటోత్కచుడు కావచ్చును. వీరీసాకుచేత బ్రాణంబుల దక్కించుకొని పోయినారు. (ముందుచూచి) ఓహోహో! మాయన్నఘటోత్కచుని విక్రమాగ్ని కురువనము నెట్లుకాల్చుచున్నదో! (స్మృతి నభినయించి) అన్నా! ఘటో

త్కాచా ! ఈ మూకల నేను బరిమార్చెదను, కాని నీవు మూర్ఛిల్లిన పితామహుని శిబిరమునకు జేర్చుము. సుమిత్రా ! మన మరదము నెక్కి రిపుసేనల జెండాడుదము రమ్ము.

(అని నిష్క్రమింతురు.)

[సంజయ వైశంపాయనులు ప్రవేశింతురు.]

సంజ—ఓయీ ! హైడింబుడు మూర్ఛిల్లిన ధర్మజు డెంతలో నంబర వీధిని గొంపోయినాడో.

వైశం—అది యొకలెక్కయా ! ఆ సౌభద్రుం డకాల ప్రళయభైరవు మాడ్కి కన్నుల నింగలమ్ములు గురియు గాయములకు లెక్క సేయక వీరవిహారుడై కౌరవారణ్యము నెట్లు దహించుచున్నా డో ! అబ్బబ్బా ! చూచుటకైన దుస్సహుడుగా నున్నవాడు కదా.

సంజ—అదిగో ! అదిగో ! కర్ణ దుర్యోధన దుశ్శాసన సైంధవ ప్రభృతులు తమలో నేదో రహస్యమును జెప్పుకొనుచున్నారు.

వైశం—నీవన్నమాటయే నిజము.

సంజ—రహస్యమున కేమియున్నది ? ఎదుటబడి పోరలేక చాటున నుండి సౌభద్రుని వంచింప దలంచినట్లు తలంచెదను.

[తెరలో]

ఓరోరీ ! కౌరవమూకలారా ! మిమ్ముల నే విడిచినను నా బాణములు మాత్రము విడువవు. పాఱిపోకుడు. ఛీ ! ఛీ ! మీరు రాచపుట్టువు పుట్టలేదా ?

సంజ—ఓ ! కౌరవసైన్య మెంతలోబలుచబడినదో ! అదిగో ! క్రమముగ బవ్వజాఱినట్లు కర్ణ సుయోధనాది చతుష్టయము వెనుకకు దగ్గుచున్నది. అదిగో ! సైంధవుని మాటవినుమా ! “బావా ! దుర్యోధనా ! వీనికి గవచధారణ మనువిద్య కలదు. కావున

నొక్కసారిగ స్యందనతురంగ సూత కోదండముల దునిమి చీకాకుపరచిన గాని చావడని పలుకుచున్నాడు.

వైశం—అదిగో! అప్పుడే అంద రన్నిపనులకై కాబోలు సేనలచాటు నకు బోవుచున్నారు.

సంజ—హా! హా! అన్యాయ మన్యాయము.

గీ. అంగపతి చాపరాజంబు ♦ నశ్వములను
మద్రపతి, సూతు, గృపుడును, ♦ మనన్నపుండు
స్యందనము నొక్కసారిగ ♦ జక్కడంచె,
గటకటా! రణధర్మంబు ♦ గడకు ద్రోసి.

వైశం—ఛీ! ఛీ! మనవారు చేసిన యమంగళకార్యమునకు మనకు కూడ సిగ్గగుచున్నది.

సంజ—ఓహో! వైశంపాయనా! ఆవిధంబుగవిఫలోపకరణమనోరథుం డైన అభిమన్యు డెంతలో గృపాణముదాల్చి గిరగిర ద్రిప్పుచు మింటి కెగిరి మెట్లువ ర్తిల్లుచున్నాడో చూడుమా!

సీ. క్రోధాగ్నిచే గనుల్ ♦ శోకనదంబులై
రౌద్రరసంబు వ ♦ క్త్రమున వెలుగ
అస్త్రనిర్భిన్నము ♦ లౌ గాయములనుండి
రుధిరంపుధార లే ♦ రులుగ బాఱ
చేతికృపాణ రు ♦ చిచ్ఛటల్ మింట శం
పాలతసొంపున ♦ గ్రాలుచుండ
హుంకారములచేత ♦ నుర్వీధరవుగుహల్
మాటికి భయదమై ♦ మారుమ్రోయ

గీ. చండగతి వైనతేయుని ♦ చందమునను
చగల దిరిగెను పార్థసం ♦ జాతు గాంచి

ఎవరిపై బడి చంపునో ♦ యేమొ యనుచు
నడలుచు న్గౌరవులు పర్వ ♦ లిడుచునుండె.

వైశం—అరరే! ఆ కృపాణముగూడ రాధేయునిచే దునుమబడినది. మన మగపంద లిదే సమయమని యానిరాయుధునిపై నానిరాలంబ సంచారిపై తీవ్రపు బాణముల బ్రయోగించుచున్నారు.

సంజ—ఛీ! ఛీ! సిగ్గు. సిగ్గు. ఆ పాపాత్ములనిక జూడకుము.

వైశం—చూడకున్న చెవిటివానికి వినిపించు టెట్లు?

సంజ—ఓహో! అదిగో! అభిమన్యుండు ధరణికిదిగి తనచేతికేదియు దొరకకుండుటచే రథచక్రము నొకదానిని గైకొని మరలమింటికెగసి తిరుగుచు గుభాలుల గర్ణుని జావమోది దుర్యోధనుని నడ్డివిఱుగగొట్టి దుశ్శాసనుని బాహువందు లెడలించి మరల మింటికెగసి, సైంధవునికొఱకు గాబోలు వెదకుచున్నాడు.

వైశం—అదిగో! తనతండ్రి పాటునకు గినిసి దుశ్శాసన పుత్రుడైన లక్ష్మణు డొక చక్రమును గైకొని సౌభద్రునితో బోరుచున్నాడు.

సంజ—బలే. బలే. వీరిద్దరు సమానులైన భారతసింహు లనదగును.

వైశ—అదిగో! లక్ష్మణుడు సౌభద్రునిచే దెబ్బతిని శిరముపగిలి తల క్రిందులుగ నిలకు గూలుచున్నాడు.

సంజ—కట్టా! దౌశ్శాసనితోబాటు సౌభద్రుని చక్రముగూడ విరిగిపోవుటచే నిరాయుధుడై మరల నొక యోధునిచేతనున్న గద లాగికొని మింటికెగసి గిర్రున ద్రిప్పుచున్నవానిపై మనవార లెట్టు లంపవానల గురియుచున్నారో!

వైశం—అదిగో, మనవారికోరిక నెరవేరినది. మింటదిరుగలేక అతిశయించినగాయపువేదనచే నాయాసపడుచుదనచేజాలిన కౌరవ

శవములపై దిగి తూలిపడుచు నీలాగున వచ్చుచున్నాడు.

సంజ—మన మీపాపపుకృత్యము నికజూడజాలము. రమ్ము. పోవుదము. (ఇద్దరు నిష్క్రమించెదరు.)

---

రంగము— శవమయ రణస్థలము.

---

అభి—(రక్తసిక్తాంగుడై యాయాసమున దూలిపడుచు ప్రవేశించి) హా! పాపపుగౌరవ పశువులారా! హా సమర ధర్మానభిజ్ఞులార! (ఆయాసముతో)

సీ. జలబుద్బుదమురీతి ♦ క్షణభంగురంబైన
దేహంబునకు గడ్డి ♦ తినగనేల
ఎప్పుడో గాలిగా ♦ నెగరిపోయెడు ప్రాణ
ముల కిట్లధర్మంబు సలుపనేల
హేయమైనట్టి య ♦ సూయను మది బూని
కలుషంబులకు నొడి ♦ గట్టనేల
అత్యాశచే బొట్ట ♦ కై ఘోరకృత్యముల్
చేసి సద్గతులను ♦ జెఱచనేల
గీ. కౌరవారణ్య నిశిత కు ♦ ఠారులార!
పాపులార! సుయోధన ♦ ప్రముఖులార!
జన్యధర్మానభిజ్ఞమూ ♦ ర్ధన్యులార!
ధరణి బుట్టిన కలుషావ ♦ తారులార!

ఏమి! నాపలుకు లాలకించియు నింకను దల లెత్తుచున్నారా! ఛీ! ఛీ! మీకు సిగ్గేలలేదో తెలియదు. తల్లీ భారతమాత! నా దొక్క మనవి యాలకింపుము.

ఉ. కందువుగాక పుత్త్రకుల ♦ గర్భమునందున గీర్తిగాంచ నీ
వందల కౌరవాధముల ♦ వంటిదురాత్ముల దల్లికుక్షి జి

చ్చెం దగిలించు మూర్ఖులను ♦ శుంఠల నెప్పుడు గాంచకమ్మ ! ని
న్నుందరు వీరమాత యను ♦ నట్టుల వీరశతంబు గాంచుమీ.

అదిగో ! నా చేతిగద జూచి యింకనుఅడలి పరుగులిడుచున్నారు. అయి
నను ఆ దురాత్ముల జూచినకొలదినాకుగోప మెక్కువయై వారిమీాది
కిలంఘింప దలంపుకలదు. కాని కాళ్ళు వశముతప్పినవి. సంతత మెడ
తెగక గాయములనుండి రక్తము కారుచుండుటచేత చేతిలోని గద
జారిపోవుచున్నది. ఏమిసేయుదును. కన్నులుపచ్చబడినవి. జగమంత
యు గుమ్మరిసారెపోల్కి దిరుగుచున్నట్టులున్నది. అక్కటా ! దాహ
ముచే నానాలుక యెగలాగుచున్నది. ఆయాస మెక్కువ యగుచు
న్నది. నోట—మాటరా—కున్నది. ఆ, యెవరుచెప్పుమా ! నన్నుర
మ్మనుచున్నారు. అదిగో మింట, విమాన మేదో కానవచ్చుచున్నది.
స్త్రీలెవ్వరు చెప్పుమా—దివ్యాంగనలుకాబోలును. ఓ—అంతరిక్ష
సంచారులారా ! నాశ్రవణవ్యాపారమును తగ్గిపోయినది. మీారేదోపలు
కుచున్నారు. ఏమీా? వేగముగరమ్మని సంజ్ఞసేయుచున్నారు ! రాక
నా కిందేమియున్నది? ఎవ్వరున్నారు? నేనీ వైహికసంపర్కమును
వదలుకొన్నాను. ఒక్కసారి, భగవంతుని స్మరింపవలదా ! ఓపురాణపు
రుషా ఆదినారాయణా ! స్వామీా! నీకనేకవందనములు. నాపాపముల
భస్మముసేయుము. నేనికౌరవబలముల దునిమితినని గర్వపడుటలేదు.
తండ్రీ! జగన్నాథా! నీవేయాదుష్టుల గీటడంచుచున్నావు. చూచితిని.
ఆహా ! ఆహా ! ధన్యుడను ధన్యుడను స్వామీా ! అంతలోనే మా మా
తులుడ వైతివా? నీమాయ తెలియ నేనెంతవాడను. నామామ నిప్పు
డు భగవంతుడని తెలిసికొంటిని. హేనారాయణ ! నారాయణ—
(అనిపోలును.)

సైంధ—[హఠాత్తుగబ్రవేశించి] చచ్చితివిరా, (కత్తిచేబొడుచును.)

(తెర పడును.)

ఓం.

# పద్మవ్యూహ నాటకము

## (అభిమన్యు)

---

### పంచమాంకము.

---

రంగము:—మార్గము.

అర్జునుడు—(ప్రవేశించి పోవుచుండును.)

కృష్ణుడు—(పరుగునవచ్చి పార్థుని చేయి పట్టుకొని) పార్థా! అదేమి? రథమునుండి దిగి యీలాగున బోయెద వెక్కడికి?

అర్జు—ఏమో! ఎక్కడికో పోవుచున్నాను.

కృష్ణ—(తనలో) అభిమన్యుని మరణము జరుగుటచే నీతని మనసు కలతవడినది. అట్లు మేము లేనితరిని కౌరవుల యధర్మవృత్తిచే వాడు చావకున్న గంసుని నేను చంపినానన్న కోపమున నాతనికొడుకైన అహింబలోచను డభిమన్యుడై పుట్టినన్ను బోరి గొనునని భయముచే వీని నీకరణిని జంపించితిని. (ప్రకాశముగ) అర్జునా! ఇదేమి నీకు బిచ్చియెత్తినదా యేమి? రథము కంటె ముందు బోవలయుననియే దిగినావా?

అర్జు—(విచారముతో) బావా! నాయంతరాత్మ యేమోఅస్తమించినది. కడుపులో జేయివెట్టి కలచినట్లున్నది. మాటిమాటికిదుఃఖము పొంగి పొరలి వచ్చుచున్నది. కారణమేమో కానరాదు.

నా పుత్రు డభిమన్యుని శాత్రవులు పొట్టను బెట్టుకొనినా రేమో యని భయమగుచున్నది.

కృష్ణు — వెఱ్ఱివాడా ! ఇదేటిమాట.

గీ. సర్వజగముల శాసించు ♦ శక్తిగలుగు
నాకు మేనల్లుడును ఫాల ♦ నయను గెల్చి
నట్టి నీకు సుపుత్రకు ♦ డైనవాని
కేల మరణంబు కల్గు నీ ♦ కేల వంత ?

అర్జు — అయ్యో ! బావా ! అట్లనరాదు.

గీ. కలగె హృదయంబు క్షోభింప ♦ గడగె మనసు
దుశ్శకునములె మనకు ♦ దోచుచుండె
దిక్కు లావిరి గ్రమ్మిన ♦ తీరు దోచె
తప్పక కుమారునకు నేదొ ♦ ముప్పు వచ్చె.

కృష్ణు — ఫల్గుణా ! అట్లెన్నటికిని జరుగదు.

అర్జు — మనమా త్రిగర్తల దునుమాడుచో గౌరవసేనలలోని సింహనాదములు పెల్లుగ సెలంగి నప్పటినుండియు నాకీసందేహము కలిగినది. అది నిశ్చయమై యుండవచ్చును. హా కుమారా ! హా ! అసహాయశూరా ! (క్రిందకూలబడును.)

కృష్ణు — అయ్యయో ! ఇదేమి వెఱ్ఱి ! అతిప్రేమ ఆపదను శంకించు, నంతియే కాని వేఱొండు లేదు. రమ్ము.

(చేయిపట్టుకొని తీసికొని పోవును.)

రంగము:—రాణివాస శిబిరము.

---

[ద్రౌపదీ సుభద్రా ఉత్తరలును, ధర్మజ, భీమ, ఘటోత్కచులును, కృష్ణార్జునులును, విచారముతో బ్రవేశించి యుందురు.]

ఘటో—తరువాత నేమి చెప్పుదును !

సీ. నిట్టూర్పులం దగ్ని బుట్టించుచును గదఁ
గరమున గొని మింట ♦ దిరుగువాని
అమృతార్థియై దేవ ♦ తావళితో బోరు
వినతాసుతుని పోల్కి ♦ వెలయువాని
ప్రళయరుద్రుని పోల్కి ♦ రౌద్రంబు గురియుచు
గురుకులులకు భీతి ♦ గొలుపువాని
అరివినాశంబె మ ♦ ఖ్యమటంచు నెమ్మని
గాయాల రక్తంబు ♦ గార్చువాని

గీ. నకట ! దయలేక రిపులు శ ♦ స్త్రాస్త్ర వృష్టి
గురిసి యొకమాఱు యభిమన్యు ♦ గువలయమున
గూల్చియును చేతిలో గద ♦ గొఱలు కతన
దరికి రాలేక ముదముచే ♦ నఱచి రపుడు.

అందఱు—హా! విక్రమైకశాలీ ! (దుఃఖము నభినయించెదరు.)

కృష్ణు—బావా ! యుధిష్ఠిరా ! వీరస్వర్గమును చూరగొనినవానికై విచారింపవలదు. కడచినదానికి జేయునది లేదు.

ధర్మ—వాసుదేవా !

చ. చిరుతతనంబునుండి కడు ♦ చెట్టలు చేసినవారితోడ సం
బరమున జూదమాడి సిరి ♦ బాసి కులాంగన నోడి చెప్పగా
భరమగు నాపదన్ గుడిపి ♦ బాధల నొంచిన దుష్టచిత్తు నా
కొఱ కతడేగి ప్రాణముల ♦ గోల్పడెనంచు విచారమందెదన్.

కృష్ణు—బావా! కారణార్థ మట్లుండ మన మేమి సేయగలము ?

ఘటో—పూజ్యులారా ? ఆయర్భకునివరాక్రమమేమనికొనియాడుదును

సీ. తన రౌద్రవిస్ఫుర ♦ దహనసామ్యాకృతి
శాత్రవులకు మృత్యు ♦ సరణి దోప
తనపాణి నలరు గ ♦ దాదండ మరులకు
సంభ్రాంతికాలపా ♦ శంబుగాగ
తనదైన సింహనా ♦ దంబు శత్రులగుండె
బెకలించు గొడ్డలి ♦ పెట్టు గాగ
తనమేని శోణిత ♦ ధారలు పరుల ప్రా
ణుల దీయు నగ్నికి ♦ లలుగ దనర
గీ. సర్వవిధముల ధార్తరా ♦ ష్ట్రప్రజలకు
భీతిగొలుపుచు మితిమించు ♦ వేదనలకు
సైప జాలక శవముల ♦ శయ్యమీద
నొరగి హరిని స్మరించుచు ♦ నూరకుండె.

సుభ—హా! నా గర్భశుక్తిముక్తాఫలమా! అభిమన్యుకుమారా!

19. అనుబంధము.

చ. మరువగజాల సుమ్మిశ సుకు ♦ మార! త్వదీయ పరాక్రమాంకవా
గ్నరణిని నీ సురూప గుణ ♦ సంపద కన్నుల గట్టినట్లుగా
బరగెగదయ్య ని న్విడచి ♦ ప్రాణముతో మనజాలుదాననే
యరులు లయింప నెట్లుహృద ♦ యంబునసైచితో యెంతయేడ్చితో

హా! పాండవకులాంకారు డభిమన్యుడని ధౌమ్యాదులు చెప్పుచుండ విని యెంతసంతోషించితినిరా! కుట్టా! నీకీ చిఱుత ప్రాయముననె నూఱేళ్లు నిండెనా ? కుమారా!

ఉత్త—హా! ప్రాణేశ్వరా! సౌభద్రా!

20. అనుబంధము.

సీ. ఒకముద్దొసంగుమా ♦ యువిదరో ! యని నన్ను
గొసరి కైకొన్న నీ ♦ గుణంగణం
గర్భిణిసతులకు ♦ గావించు సూడిద
లీలేదనెను నీదు ♦ జాలితనము
చెలియ నీగర్భస్థ ♦ శిశువు చంద్రునురీతి
జల్లనివాడన్న ♦ జాణతనము
చెకుకలచే మది ♦ చెదర ధైర్యము జెప్పి
ముదము గొల్పిన నీదు ♦ ప్రౌఢతనము

గీ. మరవజాలను నా కేది ♦ తెరువు జూపి
నావొ నీ ముఖసందర్శ ♦ నంబు నాకు
దొరకునే ! సౌఖ్య మిక నాకు ♦ దూరమయ్యె
నాకు నీ దేహ మేల ప్రా ♦ ణంబు లేల ?

కృష్ణు—బిడ్డా ! ఉత్తరా ! విచారింపకుము. వాని తేజము శమీలత యందు దహనునివలెనే నీకుక్షి యం దున్నది. అందువలన నీవు కృతార్థురాలవు కాగలవు.

అర్జు—బావా ! అటువంటి కుమారరత్నమును గోల్పోయిన మాకింక నూఱట కలుగునా ? ఇకేటి జీవితములు ! ఇకేటిరాజ్యము !! ఇకేటి రణము !!!

చ. కులమున రూపునన్ సుగుణ ♦ కోటుల గాండివియందు శస్త్ర వి
ద్యలను సుధాంశుడు న్మరుడు ♦ ధాతయు దేవగురుండు శౌరియై
యలరెను నా కుమారుని మ ♦ హామహిమాన్వితు నోర్వలేని శ
త్రులమొగమందుబెట్టి యెటు ♦ దుఃఖశిఖన్ దపియించుచుండెదన్

అన్నన్నా ! ఈ మొండిప్రాణంబు లీమేనునుండి లేచిపోవక యింతకాల ముండుట యీ దుఃఖవార్తాశ్రవణమునకే కాబోలును.

భీముఁడు—(బిరాన ప్రవేశించి) తమ్ముఁడా! విచారింపకుము. సంశప్తకులచే నీ వెట్లు లాహవమునకాహ్వానింపబడితివో యట్లే నన్నుగూడ వేరొకనిచే నాహ్వానింపజేసి స్థలాంతరమునకు గొంపోయి యుంటచే నిట్లయినది.

శా. నే నే యుండిన బిడ్డ నీగతి ననిన్ ♦ నిర్జింతురే మద్గదా
నూనాఘాతపరంపరన్ రిపులో ♦ న్మూలంబు గావించి సే
నానీకంబుల రూపుమాపి నిజరా ♦ జ్యశ్రీని నీ ధర్మజ
త్మానాథాగ్రణి జేర్పకుందునె; వి ♦ శ్వంబెల్ల మోదింపఁగన్.

కృష్ణు—ఆ వీరశిఖామణి కాయువు క్షీణమైనది. కనుకనే అన్ని చిక్కులు నప్పుడే సంభవించినవి. కాని ఘటోత్కచా? వాని యవసాన సమయమున నీవు చెంతనుంటివా?

ఘటో—మామా! ఆవిధంబుగ సొమ్మసిల్లిన కుమారునిపై సైంధవుఁ డొక్కపెట్టున నుతికి ఖడ్గముచే బొడిచి కసితీర్చుకొని నేను సమీపించునంతలో బారిపోయెను. తరువాత నేను తమ్ముని బరీక్షింప గొనయూపిరితో "సైంధవుఁడు" అనిచెప్పి (యేడ్చును)

అర్జు—(రౌద్రముతో లేచి) ఓరీ సైంధవహతక! ఎంతదురాగతము జేసితివిరా దురాత్మా! వాసుదేవా! ఇదే నా ప్రతిజ్ఞ వినుము.

మ. అతివీరుండయి శత్రులన్ దునిమి దు ♦ ష్టాత్మల్ వ్యధన్ బెట్టుదు
స్థితిజీవంబుల బాయనుండు తతి నా ♦ చిన్నారిపుత్రు న్మదో
ద్ధతి నెవ్వండు వధించె నెల్లి రవి య ♦ స్తంబందకుండంగ వా
నితలన్ ద్రుంచెద జేయకున్నయెడ నగ్నిన్జొత్తు జాపంబుతో.

కృష్ణు—ఆహా! అర్జునా ఎంత దుస్సాధ్యమైన ప్రతిజ్ఞను బట్టితివోయి! క్రియ కగ్నిని జొత్తు నన్నమాట యెందులకోయి!

అర్జు—బావా! నేనన్నమాట చెల్లితీరవలయు.

భీము—తమ్ముఁడా! సందేహింపకుము. నీకు నేను కుడిభుజమై యుపకరించెదను. మన బావయు నీశపథోక్తిని జెల్లించితీరును.

కృష్ణు—అటులైన నర్జునా! నీవీరాత్రి పాశుపతాస్త్రమహామంత్రమును జపించి సుప్రసన్నమును జేసికొనుము. రమ్ము.

[అందరు నిష్క్రమించెదరు.]

ఓం.

# పద్మవ్యూహ నాటకము

## (అభిమన్యు)

## షష్ఠాంకము.

రంగము:—నిర్జన ప్రదేశము.

సైంధవు—(విచారముతో ప్రవేశించి) హా పరమేశ్వరా! నన్ను అర్జున క్రోధాగ్నికి మిడుతను జేసెదవా? రేపటితో నా కాయువు తీరునా!

చ. అకట! కిరీటి రేపె రవి ♦ యస్తమ యందకయుండ నాదు మ
స్తకమును ద్రుంచువాడనని ♦ శౌర్యముతో శపథంబుబట్టెన
న్నిక గరుణించువా రెవరొ ♦ యీశుని సత్కృపగల్గువాని నో
డకను జయించువాడు కల ♦ డా శరణాగతు నన్ను నేలునా?

లేదు లేదు, నన్ను రక్షించువాడు లేడు. ముల్లోకంబులవారును పార్థునకు హితులే!

సీ. అగ్నిలో జొచ్చెద ♦ నన్న నాతని ఖాండ
వంబేర్చి సంతుష్టి ♦ పఱచినాడు
పాతాళమున జొచ్చి ♦ పడియుందునన్న శే
షున గల్లు డయ్యె న ♦ ర్జునుడుతలప
సురల వేడుదు నన్న ♦ సురనాథు డతనికి
దండ్రియౌట మఱింత ♦ వేండ్రపడును

యీ రసాతలవాసు ♦ లేలుదు రన్నచో
నెల్లరాజుల బార్థు ♦ డే జయించె
గీ. మూడులోకములందు నా ♦ క్రీడి గెల్చి
నన్నురక్షించునట్టి వు ♦ న్యాస్వయావు
డోకమునుం గానరాదు నా ♦ కుర్విలోన
బ్రతుకుమార్గంబు లేదు ప్రా ♦ రబ్ధ మకట.
ఆమదోద్ధతిచేత నప్పు డట్లు త్వరపడి పాడుపని జేసితిని. కోనయూ
పిరితో నున్న వాని నెట్టి శత్రువైనను జంపునా!
సీ. ప్రతిఘటించుచును నీ ♦ వా? నేన? యని పిల్చి
నపుడైన జంపితి ♦ నా కడిమిని
అన్యులతో బోరు ♦ నపుడు చాటుననుండి
యైన సాక్కించితి ♦ నా శరముల
రార సైంధవ రమ్ము ♦ రణమున కన్నవు
డైన నెదుర్కొంటి ♦ నా బలిమిని
యిది యది కాక నే ♦ నే పిల్చి ప్రత్యక్ష
ముగ గోరికొంటి ♦ నా తెగువచేత
గీ. అతడు రమ్మన పూలల ♦ యందు డాగి
చావునకు సిద్ధపడి శవ ♦ శయ్యమీద
సోలినప్పుడు దరిజేరి ♦ సురియచేత
బొడిచి చంపితి నెంతపా ♦ పుడనో నేను.
దుర్యో—(ప్రవేశించి) బావా! ఇదేమి యిట్లు వడకుచున్నావు. ఇదం
తయు భయమేనా?
సైంధ—నీ కేమి చెప్పెదను. నాయవస్థయే నీకు గలిగినయెడ బెల్ల
మువంటి ప్రాణమునకై యెంత పరితపించెదవో! నాసంతాప
ము నీ కెట్లు తెలియును!

దుర్యో—ఓయీ ! నీ వట్లనకుము. నీచావు నాకు దుఃఖకరముగాక.
సంతోషమనుకుంటివా ?

సైంధ—నేను చచ్చిన నాపెండ్లాము ముండమోయును గాని నీవు
ముండమోయవు కదా !

దుర్యో—అర్జునుడు ప్రతిజ్ఞను బట్టినంతనే చచ్చిపోతివా ! అప్పుడే
పెండ్లము ముండమోయునని యేడ్చెదవేల ?

సైంధ—నన్నెందుల కోదార్చెదవు ?

సీ. ఇటులే భయంబున ♦ నేడ్చుచు గండోయి
తెరచి యున్నప్పుడే ♦ తెల్లవారు
తెల్లవారగనె కుం ♦ తీసుతమధ్యము
డుగ్రుడై రణములో ను ♦ రుకు గడిమి
యురికినదాది యెం ♦ దుండె సైంధవుడని
వేయికన్నులతోడ ♦ వెతకు నన్ను
వెతకి నేనందు గ ♦ న్పింప దీవ్యాస్త్రంబు
గుఱిచేసి కంఠంబు ♦ సరిగ నరకు

గీ. తప్పదిది దుస్సలకు వై ♦ ధవ్యమొదవు
నీదు పరిహాసవాక్యంబు ♦ నిశ్చయంబు
కలగి నాయంతరాత్మ కి ♦ క్కరణి దోచె
విధికృతంబు నెవండు త ♦ ప్పింపగలడు.

దుర్యో—నీ కెంత పిచ్చియెత్తినదోయి !

శా. బావా ! యెందులకిట్లు తల్లడిలనా ♦ పార్థుండు గీర్థుండుగా
నీ విశ్వేశ్వరుడైన గాని యలవా ♦ ణీ వల్లభుండైన నీ
పూవుం దెంపగ లేరు కర్ణ కృతవ ♦ ర్మల్ ద్రోణుడు న్నేను ని
న్నే వేరీతుల గాచుచుండెదము ర♦ మ్మో ! భీతిని న్మానుమీ.

సైంధ—ఔనౌను బాగుగ గాచెదరు. మీ ప్రాణంబులనేమీరు కాపా

డుకొనలేనివారు నాప్రాణముల రక్షించెదమన్న నెట్లు విశ్వ
సించెదను.

దుర్యో—ఏమీ! నిన్ను మేము రక్షింపనే లేమా!

సైంధ—ఇంకను సందియమా!

మ. పసివాఁ డొక్కఁడు తమ్మిమొగ్గరము శుం ♦ భచ్ఛక్తిచే జొచ్చి మీ
పస దూలింపగ బ్రాణముల్ పిడికిటన్ ♦ భద్రంబుగా బట్టి హ
స్తిసమూహంబున డాగివట్టి సమర ♦ స్థేముల్ కదా మీరు నా
యసులన్ బ్రోచుతురా! మేతుర్ వెరుగ ♦ నాశ్చర్యమయ్యెంగదా!

దుర్యో—(నవ్వి) చాలుజాలు. నీ యుపాలంభన లిక గట్టిపెట్టుము.
ఇట్లేమచ్చుచుండిన మాత్రమున చంపదలచిన పార్థుండు నిన్ను
బాలించునా? రమ్ము. నిన్నొక మహావ్యూహమధ్యమునందమ
ర్చి నీచెంత కర్జునుఁడు రాకుండ జేసెదము.

సైంధ—ఇంకను వ్యూహ మనుచున్నారా మీరు! అన్నిటి నర్జును
డెరుగనివాఁడుకాఁడు. మఱియు నాతఁడు నాసమీపమునకు
రానక్కఱలేదు. మీ రాపిచ్చి భ్రాంతిని మానుఁడు.

దుర్యో—అందుల కేమందువు?

సైంధ—నే నేమనిన సాగును, ఎట్లు చావకుందును?

ఉ. ఆమడదూరమందయిన ♦ నాహవరంగమునందు నాదు చే
యోముఖమో కనంబడిన ♦ నుగ్రత నాతల ద్రెంచు నిశ్చయం
బేమఱరాదు నానొసట ♦ నేమి లిఖించెనో ధాత దుస్సలా
రామ మొగంబునన్ బసపు ♦ వ్రాయునో! బూడిద వ్రాయనుండెనో?

దుర్యో—ఛీ! ఛీ! నీనోట వెడలు మాట లన్నియు నమంగళమునే
సూచన జేయుచున్నవి. ఇంతకు నీ నిమిత్తము మేము పడవల
సిన కష్టముల నెల్ల బడెదము. తరువాత నీ ప్రారబ్ధము.

సైంధ—నా ప్రారబ్ధముకనుకనే మీవంటి యధర్మవర్తనులతో జేరి ఘోరకృత్యమును జేసి ప్రాణముమీదికి దెచ్చుకొన్నాను. కాటికి గాళ్ళుసాచినవాని ఖండించిన దురాత్ము డెవ్వడైన నుండెనా ?

దుర్యో—చాలింక నీభయమే నీప్రాణము దీయును. రమ్ము నిన్నే పెట్టెయందో యూపిరి వెడలకుండ బంధించెదము.

(ఇద్దరు నిష్క్రమించెదరు)

---

రంగము—వ్యూహముఖము.

---

[కృష్ణార్జునులు ప్రవేశించెదరు]

అర్జు—బావా! అల్లదే చూడుమా!

శా. చక్రవ్యూహము బన్నె దిట్టముగ నా♦ చార్యుండు యోధాళిని
ర్వక్రప్రౌఢిమ గర్ణికారముల శౌర్యస్ఫూర్తి దీపించె భూ
చక్రంబాక్కట గంప మొందగ నము♦త్సాహంబుతో నార్చునీ
వక్రస్వాంతుల సంతతో శితశర♦ వ్రాతంబుచే గూల్చెదన్.

కృష్ణ—అర్జునా! ఈవ్యూహ మాచార్యుడు పన్నినదే కాని, ముఖమున భారద్వాజుండు గానరాడు! చూడలేదా?

అర్జు—(తేరిజూచి) అగును! కుంభజునకు మారుగ గర్ణు డుండుటకు గారణమేమో కదా!

కృష్ణ—కారణమున కేమున్నది? పద్మవ్యూహమున నభిమన్యునకు ద్రోవయిచ్చినా డను అనుమానము కౌరవులకు గలిగియుండి యేదో యుక్తిని బన్ని భారద్వాజు ననుమతిని గొని సేనాముఖమున నీతని నుంచినారు!

అర్జు—ఇందువలన నామనశ్శంకయు గురుని యపనిందయు గూడ దీరిపోయినవి! ఇక సందియము లేక వ్యూహముఖమును జించి లోన బ్రవేశించెదను, కాని,

మ. దివి నక్షత్రములట్లు వ్యూహమున సాం ♦ ద్రీభూతమై సర్వయో
ధవరశ్రేణి కనంబడెన్ గనుల క ♦ ద్దంబందు గన్నట్లు, సైం
ధవదుష్టుం డొకడే కనంబడఁడు పా ♦ తాళంబునన్ దాచిరో
బవరం బాతనిమూలమౌనుగద బా ♦ వా ! కార్య మింకేదియో ?

కృష్ణు—ఓయీ ! పెండ్లికొడుకులేని పెండ్లి యుండునా ? అత డెవ్వ
రిచాటుననో పడియుండక చంపుమని నీ యెదుటకు వచ్చు
ననుకొంటివా ?

భీముడు—(ప్రవేశించి) బావా ! వాసుదేవ ! సైంధవు డెందున్నాడో
కనుగొంటిరా ?

అర్జు—అన్నయ్యా ! లేదు. నీ వెఱుంగుదువా ?

భీము—ఆ, ఎఱుంగుదు. చెప్పెద వినుడు.

ఉ. వ్యూహమునందు నుంచ కెదొ ♦ పుష్పకమున్ సమకూర్చి తెచ్చి న
న్నాహముజేసి సైంధవ చె ♦ నంటెని నందు బ్రతిష్ఠజేసి నీ
కాహవమందు గన్పడక ♦ యంబరమందున ద్రిప్పుచున్న వా
రీహరి సత్కృపన్ దునుమ ♦ వే సుతఘాతకు నుత్తమాంగమున్.

అర్జు—ఓహో ! ఆలాగునా ! అట్లయినను నాకు గన్పడుటలేదు.

కృష్ణు—విజయా ! వ్యూహమును జించి సేనామధ్యమున జొరబడిన
గదానీకు గన్పడుట !

అర్జు—అట్లైన సరియే. రథమును బోవనిమ్ము.

భీము—తమ్ముడా ! ఇదిగో ! దానికి నేనొక యుపాయమును జెప్పెదను.

ఉ. ముందుగ నేను జెన్గదను ♦ బూని చమూతతి చెత్తరేగగా
ద్రుందగ జేసి స్యందన మ ♦ మానుమరీతిని బోవునట్లుగా
నందొనరించువాడ రథ ♦ నంబున సింధునృపాలు కంధరం
బుం దెగనేసి నీశపథ ♦ ముం గొనసాగగజేయు మర్జునా !

కృష్ణు—ఓ నది బాగున్నది. ముందు ముఖమున గాచినకర్ణుని జీర్ణా
వయవునిగా జేసి ప్రవేశింపుము.

భీము—అట్లుచేసి యేనుగమందలనుగూడ బాఱద్రోలుదును.

(నిష్క్రమించును)

అర్జు—బావా! అదిగో చూచితివా!

మ. మనభీముండు వచించినట్లు పెలుచన్ ♦ మత్తేభయూథంబు నం
దున సింహంబటు జొచ్చి పెన్గదను రా ♦ ద్రోల్లాసియై త్రిప్పుచున్
మును కర్ణున్ బడమోది చక్రపు మొగం ♦ బున్ జించి సేనానులన్
దునుముం జొచ్చుచు ద్రోవజేసె రథముల్ ♦ దోలంగ దేమాధవా.

కృష్ణు—బండదెబ్బలకు బ్రజ్ఞావంతు లాగలేరు సుమా! కర్ణుడాగదా
ఘాతముచే నిజముగా జీర్ణశల్యుడేయైనాడు. రమ్ముపోవుదము.

(ఇద్దఱు నిష్క్రమింతురు)

[సంజయవైశంపాయనులు ప్రవేశించెదరు]

సంజ—ఓయీ! ప్రథమ కబళముననే మక్షికాపాత మనునటులు
వృకోదరుడే రాధేయుని కీళ్లుసడలించి వివశుజేసెను. నే డర్జు
నుని ప్రతిజ్ఞ నెఱవేఱునని తలంచెదను.

వైశం—ఇంకను సందియమా! పాండవులు దైవబలము కలవారు.

సంజ—అదిగో! కర్ణుడు మెల్లగలేచి కవ్వడిని పోకుము పోకు మని
యదలించుచు నడ్డువచ్చుచున్నాడు.

వైశం—అందుల కర్జు నూరకొనునా! ఏదో పలుకుచున్నాడు
వినుమా!

[తెరలో]

ఓరోరి సూతకులసంభవా! కర్ణా!

శా. మాచిన్నన్న గదాహతి న్బడుట న ♦ న్మద్వాక్య భంగంబుగా
దోచెన్ బ్రాణము చేరెనే! యిపుడు సం ♦ తోషించితిన్ రమ్మనీ

వాచాలత్వము శౌర్యముఁ శరములన్ ♦ భగ్నంబుగానేతురా
నీచా! మేమును మేము పోరుసలుపఁ ♦ నీవేకదా మూలమా ?

సంజ — అదిగో! పలుకులతోడనే ములుకులుకూడ బోవుచున్నవి.

వైశం — కర్ణుడు సామాన్యుడా! అన్నిటిని మధ్యనే తుత్తుమురు జేసినాడు.

సంజ — (భయముతో) వైశంపాయనా! ఇదేమి? యకాల ప్రళయము సంభవించినది! ఆకసమంతయు నగ్నికీలచే వ్యాప్తమైనదే!

వైశం — సంజయా! యుద్ధమునే జూచియుండనట్లుమాటలాడెదవేమి? అర్జునప్రయుక్తమైన ఆగ్నేయబాణప్రభావమది! అదిగోవారుణాస్త్రంబునరాధేయు డెంతలో జల్లార్చినాడో!

సంజ — అదిగో! మరల నాగాస్త్రము కాకోలును విషానలజ్వాలలచే రోజుచు మహోరగంబు కర్ణునిమీదికి బోవుచున్నది.

వైశం — అల్లదే! గారుడాస్త్రముచే నాగాస్త్రము వ్యర్థమైనది. అదుగో కృతకృపవర్మ దుశ్శాసనద్రోణాశ్వత్థామలు పార్థు నొక్కసారి బొదలి శరవర్షంబు గురియుచున్నారు చూడుమా!

సంజ — ఈవంక నర్జునునకు దృష్టద్యుమ్న సాత్యకి ధర్మజ నకుల సహదేవులును సహాయము సేయవచ్చుచున్నారు.

వైశం — అది సహజమేకాని వృకోదరుని విక్రమమును జూడుము. నాకు నవ్వువచ్చుచున్నది.

చ. పదహతులన్ వసుంధర గు ♦ భాలున గ్రిందికి గ్రుంగ బిట్టుగా
గద వడి ద్రిప్పుచుఁ దెలిపి ♦ గా నొనరించుచు నూర్ధ్వమొల్ల దన్
గదిపినవా డెవండో ? వెలి ♦ గా జనువా డెవడో యెఱుంగక
న్మదమున మాళివంచుకొని ♦ మార్గముజేసెను భీము జూడుమా.

సంజ — ఔనౌను, గంగవెఱ్ఱి యెత్తినవానివలె గంతులు వేయుచు

దెరువును తెలిపి చేయుటయే ముఖ్యముగా సంచరించు చున్నారు.

సైశం—అదిగో, పైబడిన మూకలనెల్ల చెదాచెదలగ గొట్టి సైంధవు డెందున్నాడో చూచుటకై కృష్ణార్జును లీమార్గమునకు వచ్చు చున్నారు. మనముపోవుదము రమ్ము.

(ఇద్దఱు నిష్క్రమించెదరు.)

[కృష్ణార్జునులు ప్రవేశించెదరు.]

అర్జు—బావా ! ప్రొద్దుజూచిన నాలుగుగడియల కంటెమించియున్నట్టు లగపడదు. సైంధవుండెందుండెనో కానరాదు. నాశపథ మెట్లు నెఱవేఱునో తెలియకున్నది. ఇందుల కేమిచెప్పెదవు ?

కృష్ణు—చెప్పుట కేమియున్నది. అలసియున్న గుఱ్ఱములకు సుంత విశ్రాంతి గలుగుటకై యిట్లు తోలి తెచ్చితిని. అలిక తేరిన పిమ్మట,

సీ. కమలాకరము మత్త ♦ గజము జొచ్చినరీతి
విమతాబ్ధి గలగుండు ♦ పెట్టవలయు
కలచి యోధులను చీ ♦ కాకుగా జెండాడి
పరువిడునట్లు ♦ సల్పంగవలయు
నవుడు సైంధవుడుండు ♦ నట్టి విమానంబు
గడగి సత్వర మరి ♦ కట్టవలయు
అరికట్టి యాతని ♦ శిరమును దెగనేసి
లీల బ్రతిజ్ఞ జె ♦ ల్లింపవలయు
గీ. గాని పాశుపతాస్త్ర వి ♦ జ్ఞాన మాత్మ
యందు మఱవకు మద్దాని ♦ యవసరంబు
కలుగనున్నది రణమును ♦ సలుపునప్పు
డైన స్మరియించుచుండుమా ♦ హారుని మదిని.

అర్జు—అటులే చేసెదను.

[తెరలో]

ఓరోరి! ధర్మజ భీమార్జున నకుల సహదేవ దృష్టద్యుమ్న సాత్యకి ప్రభృతులారా!

చ. చెదరగ గొట్టినాడ కురు ♦ సేనల యోధులనంచు గర్వముం
మది గనరాదు, మిమ్ములను ♦ మ్రగ్గగజేసెద నీక్షణంబునం
కదనమునందు సైంధవుని ♦ గానకయున్నపుడే! కిరీటినీ
మదమడగించివైచెద సు ♦ మా! భవదీయ ప్రతిజ్ఞ రూపఱం.

అర్జు—ఎవ్వడు చెప్పుమా! యీ ప్రతాప వాక్యముల బల్కునది?

కృష్ణు—ఇంకెవ్వరు. దుర్యోధనుడు ఆచార్యుని వేడికొని క్రొత్తకవచమును సంపాదించిన మనోగర్వమిది.

అర్జు—అదేదో చూతము. రథమును సాగనిమ్ము.

కృష్ణు—సాగనిచ్చెదను కాని యీవచ్చెడు వారి నందఱిని చెదరిపోవునట్లు గొట్టి యెవ్వరికిని తెలియకుండ మేఘాస్త్రమును సూర్యమండలమును కప్పునట్లు ప్రయోగింపుము. అపుడు సూర్యాస్తమానమైనదని సంతసించి కౌరవబలంబులు హర్షధ్వనియొనర్తురదివిని సైంధవుడు బ్రతికితిని గదా యని తల యెత్తగలడు. ఆసమయంబున నీ ప్రతిజ్ఞను జెల్లించుకొనుము.

దుర్యో—(ప్రవేశించి) వాసుదేవా! నే డర్జునకింత మందబుద్ధి ఘటించితివేమి!

కృష్ణు—కురురాజా! నీవు క్రొత్తగా గవచ మెరువు దెచ్చికొనినందుల కెంతధైర్యము వచ్చినదో యని యాలోచించుచున్నాడు.

దుర్యో—(నివ్వెరపడి) అందువలన ధైర్య మెట్లు హెచ్చగును?

కృష్ణు—ఏలకాకుండును? ఇంతకు ముందు కవ్వడిచే గ్రొవ్వడగింపబడి పరుగిడిన నీకిప్పుడింత క్రొత్తశౌర్యము వచ్చినదా లేదా? కాని

నీవంటి రాజొక బ్రాహ్మణుని యాచించుట చాల యాశ్చర్య
ముగ నున్నది.

దుర్యో—అట్లయిన నాకీకవచమేల ? అటులే తీసివైచెద. నీ పార్థు
నిబలమును నాబలమును జూడవచ్చును. రథమును దోలుకొని
రమ్ము. (నిష్క్రమించును.)

అర్జు—బావా చక్కనిపనిచేసి వంచించితివి. రమ్ముపోవుదము.

(అందరునిష్క్రమించెదరు.)

ధర్మజుడు—(ప్రవేశించి) అన్నన్నా ! యిప్పుడేమిగతి !

ఉ. చూడగ ప్రొద్దు లేదు రణ ♦ శూరుల నందఱ నొత్తిగించి మా
క్రీడి బిరాన సైంధవుని ♦ గీటడగించి ప్రతిజ్ఞ దీర్చి మా
కోడలికిన్ సుభద్రకును ♦ గొంచెము దుఃఖము మాన్చుగాక కీ
ళ్ళాడక యుండె నేమిగతి ♦ హా ! భవితవ్య మదెట్టులున్నదో.

అదిగో ! పులి ప్రవేశించిన మేకలమంద యెట్లు చెదరిపోవునో పార్థుడు
సేనామధ్యమున బ్రవేశింపగానే కౌరవబలము లట్లు బరువిడుచున్నా
రు. అక్కటా ! యికేమిగతి. భాస్కరుడుకూడ బ్రతిపక్షులపక్షమై అ
ప్పుడే చరమాద్రి గుహాలో బ్రవేశించినట్లున్నదే ! అయ్యయో ! నీ
రెండ మహీరుహాగ్రములనైన గానవచ్చుటలేదు. ఇకేమున్నది ? కొంప
మునింగినది. ఓమహేశ్వరా ! ఓశ్రీకృష్ణా !

ఉ. సింధునృపాలు డిప్పటికి ♦ జిక్కనయట్టుల దోచలేదు గ
ర్వాంధులు సూర్యుడస్తమయ ♦ మందినయట్టుల బొంగుచుండెనో
యంధవైరి ! దేవ ! జల ♦ జాక్షుడ ! కృష్ణ ! బిరాన పద్మినీ
బంధుడు గ్రుంకకుండ దయ ♦ వారగ సింధునృపాలు జూపరే.

(సత్వరముగా) అదిగో ! భానుడస్తమించినాడని పెల్లుగ బొంగు కౌర
వుల యార్భాటమును గాంచి బ్రతికినానన్న యానందముతో నత్తఱి
చూచిన సైంధవుని తల నర్జునుండు దెగవేసినాడు.

[తెరలో]

అర్జునా ! అర్జునా !! తలమాత్రము క్రింద బడకుండమింటనేయాడించు చుండుము.

ధర్మ—కృష్ణుడిట్లు కవ్వడి నాజ్ఞాపించుచున్నాడు. కాని రవి యస్త మించినాడని యెల్లరును, మావానిమీద దోషము నారోపించెదరేమో యని భయమగుచున్నది.

[తెరలో]

అర్జునా ! నీవు తప్పుజేసితివి. రవి యింతకుమున్నె యస్తమించినాడు. చేసినపని కూడిరాదు. కాని నీవుమాత్రము చాపంబుతో నగ్నిప్రవేశము కావలయును.

ధర్మ—అన్నన్నా ! ద్రోణాదు లెట్లాదేశించుచున్నారో, అక్కటా పక్షపాత మన నిదియే కదా !

చ. పలువురుకూడి యొంటి బసి ♦ బాలు నధర్మముచేత గూల్చ గ
న్నులగనుచుండియు న్గురుడు ♦ నుం గృపముఖ్యుల్ కౌరవేంద్రులో
బలుకగ లే దధర్మ మని ♦ పాండుసుతుల్ రిపులౌటచే గదా
గలగల మం చధర్మమని ♦ గ్రక్కున మూగిరి ధర్మనిర్ణయుల్.

(ఆశ్చర్యముతో) ఓహో ! యిదేమి విచిత్రము ! మరల సూర్యకాంతులు ప్రకాశించుచున్నవే. రవి యింకను గ్రుంకలేదన్నమాటయే. అమ్మయ్యా ! నా ప్రాణము లిప్పటికి బొందిలో చేరినవి. ఈధర్మనిర్ణయుల నోళ్లడంగినవి. అదిగో సైంధవుని తల మింట బంతివలె శరములచే గొట్టి యాడించుచు నర్జునకృష్ణు లీవంకకే వచ్చుచున్నారు.

[కృష్ణార్జునులు ప్రవేశించెదరు.]

అర్జు—(శరముల మింటికి విడచుచు) బావా ! వాసుదేవా ! వీని శిరంబును గందుకకేళీవిధానంబున మింట నిట్లెంతసేపని యాడింపవలయును ?

కృష్ణ—అర్జునా ! వీనిశిరం బెవనిచేతినుండి భూమిమీఁద బడునో వానితల సహస్రశకలంబులగును. కావున నీశిరమును బృహత్క్షేత్రంబున దపంబు సేయుచున్న వీని తండ్రి హస్తాంజలియందు బడునట్లు కొట్టవలయును. అయ్యదిపాశుపతాస్త్రమహిమను నగాని కానేరదు. కావున నామహాస్త్రమును సమంత్రకంబుగ స్మరించి ప్రయోగింపుము.

అర్జు—అటులైన సరియే. (పాశుపతమును విడచును.)

ధర్మ—ఓహో ! ఈ మహాస్త్ర మెన్ని బాణములై దానిని మోసికొనిపోయినదో ! బావా ! వాసుదేవా ! నీకరుణచేతగదా నాతమ్ముడు దుర్భరప్రతిజ్ఞను బట్టి నెఱవేర్చికొన్నవాడు.

అర్జు—సత్యము. సత్యము. మహాత్మా ! వాసుదేవా !

సీ. పాంచాలి సభలోన ♦ బరిభవింపక యుండ
చీర లొసంగి ర ♦ క్షించినావు
అజ్ఞాతవిధిలోన ♦ నన్యుల కంటను
బడకుండ గరుణ గా ♦ పాడినావు
మెట్టెటో భీష్ముని ♦ నీల్గించి విపదాబ్ధి
మించిన ప్రేమ దా ♦ టించినావు
నా ప్రతిజ్ఞను నేఁడు ♦ నయముగా నెఱవేర్చి
నేఁరుచే బ్రాణముల్ ♦ నిలిపినావు

గీ. నీ కరుణ లేని కార్యంబు ♦ మాకు గలదె !
పాండవుల కిలువేల్పువై ♦ పఱగినట్టి
దేవదేవుఁడు శ్రీహరి ♦ నీవె కావె !
ధర్మరక్షణచరణ ! యదు ♦ తారపురుష !

కృష్ణ—పార్థా ! నేఁడు నీవు చూపిన వీర విహార విక్రమము సర్వమభిమన్యుని కొఱకై యేర్పడినది. సైంధవుని చంపుటచే నిక

నాతని యాత్మ శాంతి జెంది వీరస్వర్గము నలంకరింపగలదు. మఱియు నేను మీాకేమి కావలయును ?

అర్జు—మహాత్మా ! నీకరుణ యున్నమాకన్య మక్కఱలేదు. అయినను మీా యభిమత మెట్టులున్నదో అట్లు ప్రసాదింపుము.

కృష్ణు—అట్లయిన నిట్లగుగాక.

ఉ. సారముచేత శౌర్యముద ♦ శక్తిని మించి సమస్తశత్రు సం
హారము జేసినట్టి యభి ♦ మన్యుని వంటి పరాక్రమైక వి
స్తారుల గీర్తికాములను ♦ ధర్మరతిన్ జెలువారువారి నీ
భారతమాత పుత్రశత ♦ వర్గముల న్గని క్రాలు గావుతన్.

ఇది శ్రీకాశ్యపసగోత్ర చక్రావధాని వంశపయఃపారావార
రాకాసుధాకర నారసింహార్యపుత్ర సరసమాంబాగర్భ
శుక్తిముక్తాఫల వేంకటసుబ్బారాయగురుకరుణా
లబ్ధసాహిత్య విబుధవిధేయ మాణిక్యశర్మ
ప్రణీతంబైన అభిమన్యునాటకము
సర్వము షష్ఠాంకము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

# ఈ నాటకమున వచ్చు పాటలు.

——:o:——

## 1 అనుబంధము.

బేహాగ్ రాగము—రూపకము.

ఓమానహీనా! దుశ్శాసన!! నేను చిఱుతనని। కరుణింపనేలా

సాకి—ఓరీ! నాతో బోరగ లేక మదిని। బెదరీ

నాకు నీవు తగవని సాకుజేసి పారగనేలా।

యీసమయమున దు। శ్శాసన తనమును।

మాన్పెద సంగ్రామంబున రారా॥ ఓమాన॥

——

## 2. అనుబంధము.

బేహాగ్ రాగము—రూపకము.

ఓచిఱుతవాడా। యింత। గరువమేలా। నీకు శ్రేయమురా

అని। సేయవురా।

సాకి—ఓరీ। వంశవర్ధనుడవని। హితవుల జెప్పగ వినరాదా

నావాక్యంబులు నీగుదికి చేదమ్యెనా।

యీరణమున నీదగు। గరువమడంచెద। రారా।

అభిమన్యకుమారా।

——

## 3. అనుబంధము.

కళ్యాణి—ఆటతాళము.

ఛీ, ఛీ, యింతసిగ్గులేదా। చెరచినావు రాజవంశమెల్లను॥ ఛీ ఛీ

పరిగనాతో। బోరలేక యీగతి। సాకుజేసికొని సాటితివోరా॥ ఛీ ఛీ

పలుకులందుగల పౌరుషమింతయు। బాణములను లేదు నీకు

సుంతయు । వట్టిగొడ్డునకు మెండారుపులను । చెట్టమాట
నీయెడ నిక్కంబగు॥ ఛీ ఛీ॥

2 మంచిమాటలను సన్నావల దా। టించి యువలనీ ప్రాణంబుల ర।
క్షించుకోదలచి యీయాక్రియ నని లం । ఘించినావు వంచనమతి
మంతుడ॥ ఛీ ఛీ॥

---

## 4. అనుబంధము.

### పూరికళ్యాణి—రూపకము.

1 విజయా నీబాణసమితి । వెలికి దీయుమా । యిదితరి॥ విజ ॥
అజరుద్రాదులకునైన । అలవికాదు నాతోబోర॥విజ॥

2 ఆనాడెటులైన నిప్పుడాజి నిల్వుమా । ధీరత ।
సేనాపతినై నిలచితి జింతు నీదు గాత్రమెల్ల ॥ విజ॥

3 కాండపరంపర గలదని గర్వపడకుమా నీమది ।
చెండెద నీ శీర్షమిపుడు ॥ భండనమున సురలుదెగడ॥ విజ॥

---

## 5. అనుబంధము.

### హంసధ్వని—ఆదితాళము.

చాలుచాలు శాంతనవా । నీ శౌర్యవిక్రమము నాడే తెలసెను
పరశురాము పోరగెలిచినానని । గరువమందరాదు శంకరుని
కృప గలిగి దివ్యశరముల గైకొంటిని । నిలువలేవు కలన
నాదెమ్మోలను॥ చాలుచాలు॥

2 అదియుగాక ధర్మబాహ్య చిత్తుల । నాశ్రయించి సిగ్గులేక
దండుల । అధిపతిత్వమునుగాంచి నిల్వనీ । అతిశయంబు
సర్వమ్మ వమ్మగద॥ చాలుచాలు॥

---

## 6. అనుబంధము.

బేహాగ్ — ఆదితాళము.

హాపాపుడనై తినా । హా మాలదైవమా॥ హాపా॥
ఆ పరశురాముని । యేపడగించి కీర్తి । గాంచి నే నీయెడ ।
వంచకులజేరితి॥ హాపాపుడ॥

2 కులమున బూజ్యుడ । ఖలులనుజేరి ధర్మ । పరులను బాధింప
బాల్పడితి నయ్యయ్యో॥ హాపాపు॥

3 వినరు చెప్పినమాట । వీరలు వారలు । కడకు నాకే యీఘోర
కర్మ మెడకుదగిలె॥ హాపా॥

---

## 7. అనుబంధము.

జంగ్లా రాగము — ఆదితాళము.

నిలువుమా । నిలువుమా । నరుడుపోలెనని । పరుగిడదగదిక॥
నిలువుమా॥

నీమునిమనుమడ । నీకు గీటడపి । నెమ్మిస్వర్గసౌఖ్యమిచ్చెదను తాతా

2 భారతవీరుల సింహంబేనని । మీఱి గర్వమందుచున్న నీభుజ ।
సార ముడిపి యభిమన్యుడు రణమున । చండశాసనుండనియశ
మందెద తాతా॥ ని॥

3 నా ప్రపౌత్రుడెంతవాడో రణమున । నాకుమించెనని నీవుముదం
బును । గాంచిహర్షవిభ్రమంబులు । మించి నిన్ను స్వర్గంబున
జేర్చుగదా । నిలువుమా॥ నిలువుమా॥

---

## 8. అనుబంధము.

శంకరాభరణము — రూపక తాళము.

1 సర్వేశ గౌరీశ । శంకరా । మహాదేవ ! । యికనైననసద్గతుల
నీయవా । దేవా॥ సర్వేశ॥

2 ఆదిమధ్యాంతశూన్య । అప్రమేయ స్వప్రకా ॥శ॥
ఆశ్రితజనావనా మ । హాత్మ ! పాహిపాహిమాం ।
3 బ్రహ్మచర్యవ్రతమువాడ । పాపభీరుడను జేడా
బ్రహ్మలోక పదమొసంగి । భక్తుడనన్ను బ్రోవరాదా॥

---

## 9. అనుబంధము.

భైరవి

అకటా ! యీకలుషం బెటు । లారునో నేనేమిసేయుదు ।
సకలేశ్వర ! నాపాపము । సమయింపు । కరుణింపుము అకటా
1 పితరుని మించిన పూజ్యుని । భీష్ముని నన్యాయముగను ।
క్షితిగూలిచి యిహపరముల । జెరుచుకొంటి ఖలుడనగుచు॥
2 నన్నుబోలు పాపి వసుధ । నున్నవాడె యెవ్వడైన ।
చెన్నటినై కులపూజ్యుని । మన్ను జేసినాడనయ్యో ॥అకటా॥

---

## 10. అనుబంధము.

అభేరిరాగము—ఆదితాళము.

పార్థా యిటువినుమా యీ । వగలేలా । పొగులా॥పార్థా॥
ధరజనియించుట చచ్చుటకేగద విజయా । జ్ఞానదృష్టిగాంచుము
పార్థా ॥యిటు॥
2 రణధర్మము । బాంధవ్యము । గనజేయునే తలపా।
అరియై నిన్నెదిరింపగ । నతనిన్ మది మెచ్చుమవే।
బారిగొని వీరస్వర్గమును గొనవా ।
సంతసింపుమాత్మను ॥పార్థా॥
3 మతిలేదా । సంతోషము । గతినొందగ లేవా।
క్షితిశత్రుల బరిమార్పక । సిరులేగతి జెందెదవో
అతిధైర్యముగని శపథముతీర్పగరాదా ! ఆత్మచింత మానుము॥

## 11. అనుబంధము.

### భైరవి—త్రిపుటతాళము.

అశ్వ—తెలిసెరా! నీచా రాధేయా! నీ బుద్ధి॥ తెలిసెరా॥
కర్ణు—ఏలరా, ప్రేలగా ఓరీవిప్రూడ॥ ఏలరా॥
అశ్వ—పూతవంశజు, పుణ్యమూర్తిని, ఘాతకుడవై, కారులఱచెద
వేర॥ తెలిసెరా॥
కర్ణు—బూటకంబులనాడి రాజుల పొంతజేరి క్రొంపాదీయను నీవ
లెను॥ ఏల॥
అశ్వ—నోరుమూయు వదేరా కర్ణా! కౌరవేంద్రునిజూచి సైచితి
పోర॥ తెలిసె॥
కర్ణు—బ్రాహ్మణాధము డన్ననాకు! భయముకల్గునే ఛీ ఛీ పోరా
యువలాకు॥ ఏలరా॥

---

## 12. అనుబంధము.

### మలయమారుతము—రూపకము.

తెలియశక్యమా సిమాయ॥ తెలియ॥
దేవదేవ శ్రీనివాస॥ తెలియ॥
ఒకపరి మోదము నింతువు! ఒకపరి భేదము గూర్తువు॥
విజ్ఞానజనంబులైన! విధినిర్ణయ మెరుగలేరు॥ తెలియ॥
2 యీకల ఫలమేమోకద! యేమిసేయునుంటివో! నన్ను!
శ్రీకల్యాణీవర! చేర్పుము దరి కరుణింపుము॥ తెలియ॥
3 ఆదిదేవ సకలవంద్య! అఖిలాంతర్యామి! స్వామి!
ఆదరింపు మలయమారుత! మట్టినాపై వీచునటుల॥ తెలియ॥

## 13. అనుబంధము.

మధ్యమావతిరాగము—ఏకతాళము.

ఆహాహా, ఆకౌరవమద, మడచెద బొడిచెద । ఆహాహా ॥

ధర్మసుతుని, దరసిబట్టి । నెంతవారు కురుపశువులు ।

వినిసయి । చెదనే కు । జనులారా । విజయసూతిమిమ్ములా ।

అని మొనదునిమెడు । నతనినివిడచెడు । అధికతమించెదు ॥

---

## 14. అనుబంధము.

వాచస్పతిరాగము—రూపకము.

ఉభయగురుడవైన నీకిది । యుచితధర్మమే । కుంభభవుడ !

పాండవ కౌరవులందున । బక్షపాతమేలనీకు॥ నుభ॥

1 బట్టెద ధర్మజునునిలో । నట్టికౌరవులకిచ్చెద ।

నంచుశపథ మూన నీకు । నర్వ ధర్మమా విప్రుడ॥ఉభ॥

2 కూలికి విసమునుదిన నీ । కేల కౌరవులుచేసిన।

మేలు ధర్మసూతిసేయ । లేదె । యింతయన్యాయము॥ఉభ॥

---

## 15. అనుబంధము.

ముఖారిరాగము—ఏకతాళము, డైలాగు.

అభి—అమ్మా నామనవినివిను । మమ్మా । ఆ అనికిబంపుమమ్మా !

పెదతండ్రిమనుతునమ్మా । జయ । మిమ్మా

తనయు లిలనుబుట్టియు దన । తండ్రినేల జనగదగదె

తగుదురిపుల । నోర్వగలను । త్వరగబనుపు । మమ్మాయిపుడుఅ॥

ద్రౌపది—గాయమమ్యోగాదె నన్ను । గన్నతండ్రి పోవతగదు ॥

త్రిపురహరుని గెలువజాలు । ధీరుడు భారద్వాజుడు ।

పాపరతులు కౌరవులి । ప్పట్ల నటకు బోవదగదు ॥

తలపవలదు పుంషుమాను । దాక సంగరంబుమాట॥
అన్నా వినుమన్నా సివరుగుట దగదన్నా ?

---

### 16. అనుబంధము.

కాంభోజి—రూపకము.

సుభ—వెర పేలనమ్మ రణముసేయ । వీనిబంపుమా నెమ్మది॥ వెర పేల
విజయుని పుత్రుండగుటను । పెదతండ్రిని బ్రోవలేడె ।
కుజ్జాతనము నెంచవలదు । గురు ననిలోనోర్చును॥ వెర॥
ద్రౌప—కురువహ్నిలోన వ్రేల్చెదవే । కొడుకునక్కటా చెల్లెల ॥కు॥
గురుడన సామాన్యుడె యా । హరునిమించువాడు పోర
చిరుతను వారిధిద్రోతువె ! కరుణ మదినిబూనక ॥కు॥
అభి—దయయుంచియాజ్ఞనీయుడమ్మ । దండ్రి దెచ్చెదా । వేగమె॥ద॥
గోటను భారద్వాజుని । మీాటగలను సందియ మను
మాట దలపరాదు । విజయ । ముంది వేగవచ్చెద ॥ దయ॥

---

### 17. అనుబంధము.

కాంభోజి—త్రిపుట.

ఉత్తర—నన్నుగూడ గొంపొమ్మా ! నాధా రణముజూతు॥
దయయుంచి॥ నన్ను॥
మీారలయ సురటెనివిసరెద । మీాటిబాణముల నందిచ్చెద
ధీరతచే నవసరమైనను । పోరుగూడజేసెద
విలుగైకొనుచు॥ నన్ను॥
అభి—బాలా । యేలా యీాలాకోరా । భండనంబు జూడాలేవా
అడియూస॥ బాలాయేలా॥

రణభేరులు గెలిచిన సింహపు । రవములు గుండెలబగిలించును
తప్పిజారెనేని శరంబులు । తనువుదూరి రక్తము ద్రాగును
వేగ॥ బాలా॥

ఉత్త—నాధా కృపచే జెల్లింపవె । నాదుముద్దు శరణని వేడెద
మీరు కాక నాదగుకోరిక । దీర్చు వారెవ్వరు కల రిక
దయను॥ నన్ను॥

అభి—చెలియా బోటులతో ! యాటలా । ప్రళయకాల మనదగు
రణమున । వలదు గర్భవతులు ధరిత్రిని । భయదకృత్యముల
గనదగ దెపుడైన॥ బాలా॥

---

18. అనుబంధము.

కమాచి—ఏక.

పారెదురా ! నను మీరెదురా ! నిను । ఘోరఖరాశికి
మార్గణజేసెద॥ పారెదురా॥
పణతులభంగము । పరచినని న్నిట । ద్రుంచెద మదమడ ।
గించెదజూడుము॥ పారెదురా॥
గురుడో నిన్నేలగ ! గౌరవరేడో । ననుజుట్టుగాక బట్టుగాక
విడువను॥ పారెదురా॥

---

19. అనుబంధము.

సింధుకమాచి—ఆది.

హాసుకుమార । అభిమన్యవీరా॥ హా॥
వైరులదునుమాడి । వీరసింహుండవని।
కోరితిమీరుచు । జేరితె స్వర్గము హా॥

2 నాగర్భరత్నమా । నాకన్నకడుపా । యేగతి జీవింతు ।
మీయెడ నిన్నుబాసీ॥ హా॥

3 అక్కటా యీజగము । అంధకారంబయ్యె । దిక్కిఁకమాకేది
దివ్యగుణాధార ॥హా॥

---

## 20. అనుబంధము.

భాగేశ్వరీ—జంపెతాళము.

1 నాప్రాణనాథయిఁక । నాకుదర్శనమీవా ।
పాపమా । కోపమా । నాప్రాణ॥
వీరాగ్రగణ్య నావిధివ్రాత యిదియేన ॥నాప్రాణ॥

2 ఒంటిగా గౌరవుల । మంటిపాలుగజేసి । తుంటరులధర్మ
మ్మున । దొడరి నినునొంపగా । జంటలేకొక్కఁడవెశక్తిఁదూలఁగ
నుండ । సైంధవుఁడుమ్రింగెనే॥ నాప్రాణ॥

సమాప్తము.

# భట్టివిక్రమార్కునికథలు

చదువదగినవి ఆనందించదగినవి ఆలకించదగినవి ఆచరించదగిన వియు నగుభట్టివిక్రమార్కునికథలు పరమాద్భుత నిలయములున్ను, సాహసౌదార్యసద్గుణోపేతములున్ను అగువిక్రమార్కుని చక్కనికథలు. చక్కనిరసముతో చక్కనిమాటలతో అద్భుతము గొల్పు ఆశ్చర్యకర వృత్తాంతములతో నిండిన ఈపుస్తకమును యెవ్వరుచదువకుండానుండ గలరు. 250 పేజీలు 52 పెద్దకథలుగల ఈగ్రంథము వెల రు 1-4-0

# అదృష్టదీపిక

సోదరా! నీయదృష్టమును నొక్కసారి చూచుకొనుము.

"అదనునకు అందని అప్పుల" వలె నీయదృష్టమును ఎవరెన్ని విధములఁ జెప్పినను, తప్పోఒప్పోకాకపోదు. మొగమాటమునకుకల తెరంగంతయు దెలుపక నిన్ను చీకాకుపరచు నవసరము లేకుండ దురదృష్టగ్రహశాంతికొరకు నీ "అదృష్టదీపిక" కరదీపికగా నుండగలదను నమ్మకముతోఁ బెక్కుసంగతులుజేర్చి, ముహూర్తభాగము, జాతకభాగము, సాముద్రికభాగము, వాస్తుప్రకరణము, ప్రశ్నభాగము, గౌళీశాస్త్రము, అను ఏడుభాగములు గలిపి ఒకేపుస్తకముగా బయిండు చేసియున్నాము.

సర్వజనులకు నుపకరించునదిగనుక వెల 0-10-0

# హాస్యపుపాటలు

ఇందుకోడిపాట, లంజపాట, బుంగపాట, దంపులపాట, దాసరిపాట మొదలయినవి 32 పాటలుగలవు. వింత వింత కథలు శ్లోకములు మొదలయినవి కలవు. అంతయు హాస్యమే.

వెల 0-6-0

పైపుస్తకములు వలయువారు:—

కొండపల్లివీరవెంకయ్య
శ్రీసత్యనారాయణ బుక్కు డిపో,
రాజమండ్రి.

# చికిత్సారత్నము

గ్రంథకర్త బాలకవిసింహ వెంకటరాఘవసూరి.

ఇది పురాతన గ్రంథము, అన్నియు శ్లోకంబులు దొరకగా వాటికి యెత్తునకెత్తగు పద్యంబులువ్రాయించి దానికి విపులమగుతాత్పర్యంబు వ్రాయించి అచ్చువేయించితిమి. అమూల్యములగు చికిత్సలు, రోగ నిరూపణములు, దానికి శాంతులు, సుఖరోగచికిత్సలు శుభ్రముగా నశించుట కనువగుప్రక్రియలు చిన్నచిన్నవిగా వస్తువులు చేర్చివ్రాయ బడినది. వేలకువేలు వైద్యగ్రంథములు వెలువడు నీరోజులలో దీనిప్రా శస్త్యమిట్లుండుననిన నమ్మెదరా ? ఒక్కప్రతి తెప్పించుకొనుడు. చక్క నిగ్లేజు పేపరు 140 పేజీలు. వెల రు 1—0—0

# వైద్యరహస్యచింతామణి

గ్రంథకర్త త్రిపురారి మార్కండేయులుగారు.

ఆంధ్రదేశములోగల యుఖండ వైద్యవిద్యావంతులలో పై గ్రంథకర్తగారితండ్రి ప్రఖ్యాత ధన్వంత్రి. అనుభవముచే పరీక్షచేసి ఫలితములు వ్రాయబడినవి. పరీక్షా విధానములు, స్తంభనసూత్రము లు, నాడీవిధానము, అఖండమగుయోగములు చేసికొనుట కనువగు చిట్కాలు, బజారులలో దొరకునవియే వ్రాసి వారుచేసి వానిఫలితము జూపించినవారు దీనిని మీవద్దనుంచుకొనిన కడుపునొప్పికి కంగారు గానక్కరలేదు. చెవిలోపోటు మొదలు చెప్పరాని జబ్బువరకు మీయంతట మీరు చేసుకొనుట కనువగు పద్ధతినే వ్రాయబడినది. పరిభాష మతిసులభము. ఈపుస్తకము మీవద్ద నుంచుట డాక్టరు ఉపేక్షాభావములకు విసుగుకొనరు. మొదటి భాగము 1—0—0

రెండవ భాగము 1—0—0

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీసత్యనారాయణ బుక్కుడిపో, రాజమండ్రి.

పాండురంగమహాత్మ్యం తె. కా. 1 8
జయమునీభారతము పి.పి.వీ 1 8
పారిజాతాపహరణము టి. 0 12
శృంగారశాకుంతలము పి.పి. వీ 0 12
మొల్లరామాయణం టి మొ 0 12
హరిశ్చంద్రోపాఖ్యానం శం. కవి 0 12
బిల్హణీయం 0 8
రాజశేఖరవిలాసం కూ. టి. 0 12
రసికజనమనోభిరామం,, 0 12
శృంగారపద్యములు సెలక్షన్సు 0 8
వేమనపద్యములు సెలక్షన్సు 0 12
బమ్మెరపోతనరత్నములు డిటో 0 12
శ్రీరామకర్ణామృతం టీకా 0 12
శ్రీకృష్ణకర్ణామృతం టీకా 0 12
శివానందలహరి టీకా 0 8
శ్రీకాళహస్తీశ్వరశతకం టీ॥ 0 6
సుమతీశతకం టీకా 0 3
శ్రీకృష్ణశతకం టీకా 0 3
కుమారశతకం టీకా 0 3
బాలరామాయణం టీకా 0 3
గజేంద్రమోక్షం టీకా 0 8
రుక్మిణీకళ్యాణం టీకా 0 8
శతకరత్నములు 1వభాగం 0 10
శతకరత్నములు 2భాగం 0 10
శతకరత్నములు 3భాగం 0 10
శతకరత్నములు 4 భాగం 0 10

—♦ వైద్యగ్రంధములు ♦—

చికిత్సారత్నము శ్లోక పద్యతాత్పర్యం 140 పే గ్లేజుపేపరు 1 0
వైద్యరహస్యచింతామణి 1వ భాగం 0 12
డిటో 2 భాగం 0 12
మర్బత్తుపాకావళి (మూలికలతో 50 మర్బత్తులు తయారుచేసుకొనువిధము) 0 6
సహదేవపశువైద్యశాస్త్రం 0 6
అశ్వలక్షణసారం (యిందు సుళ్లువన్నెపరీక్ష మొదలగునవి) 0 12

గొప్ప జ్యోతిషగ్రంధములు.

జాతకమార్తాండం 1భాగం 1 8
డిటో 2వ భాగం 1 8
డిటో 3వ భాగం 2 0
జ్యోతిషరహస్యం 1భాగం 1 8
డిటో 2భాగం 1 8
జాతకరత్నం 1వ భాగం 1 0
డిటో 2వభాగం 2 0
ఆంధ్రజాతకతత్వంసూత్రములు 1వభాగం 1 8